
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
4-9-70

సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో




మీ కోసము... అపూర్వమైన సౌందర్యము, రోజంతా
తాజాదనము... రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో.
సింథాల్ లో ప్రపంచములో కెల్లా ఎంతో బాగుగా పనిచేసే
క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫీన్) ఉంది.

జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా
తాజాగా ఉంచగలదు.



సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Interpub/GS/20 Tel



సెప్టెంబర్
విడుదల!
ప్రొడ్యూసర్స్ కంబైన్
ఇద్దరు
అమ్మాయిలు
(ఈస్ట్‌మన్ కలర్ - జెమిని
నవయుగ
స్క్రీన్ ప్లే & డైరెక్షన్ : పుట్టన్న మాటలు : డి. వి. నరసరాజు సంగీతం : కే. వి. మహాదేవన్

ఉత్తరాలు

పాఠకులకీ, రచయిత (త్రు) లకీ మా వినాయక చవితి శుభాకాంక్షలు. —సం.

సీరియల్

మీరు 15—1—1968 నుంచి 26.6.70 దాకా ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన 21 నవలలో రచయిత్రులవి 19 రచయితలవి 2 మాత్రం! ఇది మీ స్త్రీ పక్షపాతాన్ని తెలియజేస్తుంది. కాదంటారా? రచయితల నవలలకు మీరు ఇంత "చిన్న చూపు" ఎందుకు చూస్తున్నారో నాకు తెలియటంలేదు. స్త్రీలు బాగా వ్రాయలేదని నేను అనటం లేదు. కాని మగవారు కూడా స్త్రీలకు ఏమీ తీసిపోరు. మీరు ప్రచురణకు ఎన్నుకొనేటప్పుడు స్త్రీ పురుషుల రచనలకు సమానమైన ప్రాముఖ్యం ఇస్తే బాగుంటుంది.

ధనంజయ పాత్రో, [బరంపురం]

* * *

ఈవారం "ఆరాధన" సీరియల్ క్రొత్త మెరుగుల్ని దిద్దుకుంది. వచ్చే సంచికలో ఏమి జరుగుతుందో నన్న ఆతృత కలిగేటట్టు చేసింది. మిగిలిన "ఆచరణలో అభ్యుదయం" అంతంత మాత్రంగా వుంది. ఇక కథల విషయం తీసుకుంటే "మట్టి" అనే కథ హృదయాల్ని కదిల్చివేస్తుంది. "లక్షాధికారి" పర్వాలేదు. కాని "బ్లా—851" బాగులేదు. ఇది పిల్లల కథే అయినా సత్యానికి కొంచెం కూడ దగ్గరగా లేదు. కార్టూన్ను కొంత వరకు తగ్గిస్తే చాల సంతోషం.

జి. ప్రభాకర పట్నాయక్, [బరంపురం]

స్వాతంత్ర్య దినోత్సవ సంచిక

మన పత్రికను సర్వాంగ సుందరంగా వెలువరించినందుకు అభినందనలు. ఈ స్వాతంత్రియ సంచిక నన్ను సంతృప్తి పరచింది. గిడిసెట్టివారి ముఖచిత్రం చక్కగా వుంది. ప్రఖ్యాత కార్టూనిస్టు కార్టూనులేకాక కథలు కూడా రాస్తాడని మీ పత్రిక చెప్పింది. కథలు కూడా ముందు ముందు గమ్మత్తుగా గీసేయగలడని కోరి, రాసేయగలడని అనిపిస్తూంది. ఆయనకు నా ధన్యవాదములు తెలుపండి.

కోటపాటి వెంకటేశ్వర్లు, [జావూడి]

* * *

ఈవారం పత్రిక "స్వాతంత్ర్య దినోత్సవసంచిక" అనుకొన్నంత బాగా లేదు. ఈ పత్రికలో ఆకర్షణ ఒక్క పులిచెర్ల సాంబశివరావుగారి "మట్టి" కథ మాత్రమే! ఈ కథ చాలా సహజంగా ఉంది. కథలోని పాత్రలన్నీ సహజంగా, సజీవంగా ఉన్నట్లున్నాయి. "బ్లా—851" కథ చాల చెత్తగా ఉంది. "ఆరాధన" "పద్మవ్యూహం" సీరియల్ మామూలు పంథాలో చక్కగా నడుస్తున్నాయి.

ఖం. ఆర్. చలపతిరావు, బి. రవీంద్రనాద్, [illegible]

పిచ్చా-పాటీ

'పిచ్చాపాటి' శీర్షికక్రింద, హీరోయిన్ల ప్రాశస్త్యం గురించి వ్రాస్తూ—ఇప్పటివారికంటె వెనుకటి తారలకి మంచి గుర్తింపు వుండేదన్నారు. దాదాపు అప్పటి ముఖ్య తారలందరినీ పేర్కొనడం జరిగింది ఒక్క కృష్ణ కుమారిని తప్ప!! ఈ విషయం మాకెంతో బాధ కలిగించింది. సుమారు పందొమ్మిదేళ్లుగా తెలుగు చిత్రాల్లో నటించిన ఆమె పాత తార కాదు! వర్తమాన నటీ అవలే కాదు!! మరెవరు?

హీరోలే నియంతలైన మన తెలుగు చిత్ర పరిశ్రమ ఉన్నట్టుండి హఠాత్తుగా ఎవరినైనా మరిచిపోవచ్చుగానీ, నచ్చినవారిని ప్రేక్షకులెప్పటికీ మరచిపోలేరు!! కృష్ణకుమారి నటనలోని లాలిత్యం, మృదువైన ఉచ్చారణ, వదనంలోని అమాయకత్వం అంటే మాకెంతో యిష్టం!! మూర్తీభవించిన సౌమ్యతలా తెరమీద కనబడితే ఆ చిత్రం మరోమారు చూడాలనిపించేది! అంతకిమించి నటనాశక్తి కలవారు ఎందరో వుండవచ్చు. ఇలాటి వ్యక్తిత్వం కలవారే చాలా అరుదుగా తెరమీద కనిపిస్తారు.

అలాంటి తార ఉనికిని విస్మరించిన తెలుగు చిత్ర పరిశ్రమమీద—మాకెంతో కోపంగా వుంది!! [అందువల్ల వారికి వచ్చిన నష్టమేం లేదు అనుకోండి! అది వేరు సంగతి] తెలుగు సినిమా అంటే ఆమె స్ఫురణకు వచ్చే మేము ఇప్పుడు తెలుగు సినిమాలు చూడ్డం మానేశాం!! కాలక్షేపానికే అయితే హిందీవీ, యింగ్లీషువీ బోలెడు [అదృష్టం! సిటీలో వున్నాం!!] కృష్ణకుమారి మళ్లీ నటించే సూచనా లేదు! మాకు తెలుగు సినిమాచూసే ప్రాప్తమూ లేదు. మాతో ఏకీభవించే పాటకులెంకెవరైనావుంటే ఎంతో ఆనందిస్తాం!

మీరైనా ఈ అభిప్రాయాన్ని సినిమావారి దృష్టికి తెస్తారా? [మీకూ ఆవిడంటే కోపమే? హతోస్మి!] లేదు! లేదు! మీ కలాటి పక్షపాతాలుండవని—తెలంగాణా గొడవలో బుజువయింది!!

హరికృష్ణ, సంధ్య, ఇంకా వనజ, సుధాకర్, మురళి, లీల బృందం [హైదరాబాద్]

ముఖచిత్రం

14—8—70 వార పత్రికమీద ముఖ చిత్రం చాల అసందర్భముగ నున్నది. కాంగ్రెస్ చీలిపోవటం వలన భరతమాత విలపిస్తున్నట్లు వేసారు. అసలు ఇందులో అర్థముందా? కాంగ్రెస్‌తోనే దేశం అని, కాంగ్రెస్ లేకపోతే దేశం లేదని అనుకునేవారు అవివేకులు. దేశాన్ని ఈ దుస్థితికి తెచ్చిన కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలి త్వరలోనే పతనం కాబోతుందంటే అదంతా భరతమాత చలవలనేగాని, మరొకటి గాదు.

ఏ. ఏ. ప్రభాకర కాశీపతి [మద్రాస్]

* * *

స్వాతంత్ర్య దినోత్సవ సంచిక అట్టమీది బొమ్మ, ప్రస్తుత భారత దేశపు పరిస్థితుల కనుగుణంగా ఎంతో అర్థవంతంగా చిత్రించారు.

'లక్షాధికారి' కథ ఎంతో బాగుంది. ఇది కల్పన అయిఉండదు, ఎక్కడో నిజంగా జరిగే ఉంటుందని పిస్తున్నది.

'పులిచెర్ల' గారి కార్టూనులు బాగున్నాయి.

[illegible] [illegible]


మధు పిక్చర్స్ సమర్పించు
ఇంటి గౌరవం
నిర్మాత: పి. మల్లిఖార్జునరావు
దర్శకత్వం:
అవ్వా హవ్వా
సిరిసిరిమువ్వ
మువ్వా మువ్వా
గువ్వలాంటి
పిల్లదిరాద
లవ్వా లవ్వా
నవయుగ

ఉత్తరాలు

నాటకం

7—8—70 వారపత్రికలో "పద్మవ్యూహం" నాటకం ప్రారంభించి, నాలాంటి నాటకాల రాయుళ్ల చిరకాల వాంఛ తీర్చారు. ఇక కథల గూర్చి ఒక్కమాట. కథలన్నీ ఇంచు మించు ఒకే ధోరణిలో నడుస్తున్నాయి. ఇంగ్లీషు పదాలు ఎక్కువగా దొర్లిపోతున్నాయి. ఇదే పత్రికలో నడిమింటి లలితగారి "పేరులో నేమున్నది" చివరింటివరకూ చదువుతే ఈ భావం తప్పక స్ఫురిస్తుంది. డి. కామేశ్వరి, ముళ్లపూడి రచనల ప్రభావం ఎక్కువగా కనపడుతోంది. అదే కథలో 'హిందీ హీరోయిన్' అనగా హిందీ సినిమాతార అని ఆవిడ అభిప్రాయం కాబోలు 'టాలంటెడ్' అనగా అసాధారణ అన్న అర్థం ఇంకా నేను నేర్చుకోవాలి.

గరిమెళ్ళ మోతీలాల్, [క్రొత్తఢిల్లీ]

న్యూఢిల్లీ లేఖ

శ్రీ జగ్జీవన్‌రామ్‌గారు కమ్యూనిస్టు యుక్తులను [సైన్యంలోకి ప్రభుత్వ యంత్రాంగములోకి ప్రవేశించి చీలికలు తేవటం] అక్షరాలాపాటిస్తున్నారు. 'భారత సైన్యంలో కుల తత్వాలున్నవ'ని ప్రకటించుటయే యిందుకు నిదర్శనము. సాంఘికముగా, ఆర్థికముగా వెనుకబడిన వారందరికి కొన్ని మినహాయింపులు, ప్రత్యేక సౌకర్యములుండుట వాంఛనీయమే, కాని, సైన్యంలోను, ఆయుధ ఉత్పత్తి కర్మాగారములలోను మాత్రము ఖచ్చితముగా శక్తిసామర్థ్యాలననుసరించే సిబ్బందిని ఎన్నుకొనాలి. [దేశ క్షేమము నిజముగా కోరుకుంటే.]

మాధవ్ [మద్రాసు—4]

గమనిక

31—7—70 ఆంధ్ర సచిత్ర వార పత్రికలో 'వాన చినుకులు' అనే పుస్తకం సమీక్షపడింది. కాని పొరపాటున పుస్తకానికి సంబంధించిన వివరాలు కొన్ని పడలేదు. జరిగిన పొరపాటుకి చింతిస్తూ ఈ కింద కొన్ని వివరాలు ఇస్తున్నాము—

'వాన చినుకులు'
రచన : శ్రీమతి కామేశ్వరి,
ప్రచురణ కర్తలు: స్పందన సాహితి,
హైదరాబాద్,
వెల : రూ. 2—00 లు.

* * *

పోయినవారం సంచిక 54వ పేజీ సరదా చిత్రం క్రింద: 'ఏ' నుంచి 'బి' కి ఏది దగ్గర? అని వుండాలి.

* * *

ఆగస్టు 21 వ తేదీ గల సంచిక ముగ్గురు మూర్ఖులు శీర్షికలో 10వ పేజీలో 'భారతదేశపు ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ పాకిస్తాన్ ఆర్థికమంత్రి అయిన గులాం మహమ్మద్ న్యూఢిల్లీలో సమావేశమై ...' అని వుండాలి. పొరపాటుకు చింతిస్తున్నాము. —ఎడిటర్

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 4—9—'70
(శ్రీసాధారణనామ సం॥ భాద్రపద మా॥ శుద్ధ తదియ)

సంపుటము : 64 సంచిక : 1

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : శ్రీ వెంకటరావు



నువ్వంటే ఇష్టం, కాని అలా మొరగటం ఇష్టం లేదు
యంగ్ టర్క్సు
ప్రతిచర్య
భూ స్వాధీనం
ప్రజలు
మేకతోలు కప్పుకున్న తోడేలు
ప్రత్యేక పతాకం కోసం తమిళనాడు గొడవ
విడిపోయే తత్వం
పెళ్లి కాకుండా మనం కలిసి వుందాము!
ఇందిరా కాంగ్రెసు
కేరళ ముస్లింలీగ

భారత్‌కి అమెరికా సహాయం అవసరం లేదా?

లండన్ ఎకనమిస్టు భారతదేశం విలేఖరి ఆ పత్రికలో ఇటీవల ఇట్లా వ్రాశాడు:

'భారతదేశం ఇప్పుడు హనోయ్‌కి రాయబారిని పేర్లామనుకుంటున్నది. అమెరికా ఏమను కుంటుందో అని ఒక సంకోచం. భారత దేశానికి ఇప్పుడు అమెరికా సహాయం పూర్వం అంత ముఖ్యం కాదు. కాని రాజకీయంగా ప్రతిక్రియా కలాపం ఏదన్నా ప్రారంభం కావచ్చు. దాన్ని విస్మరించేందుకు వీలు లేదు. పాకిస్తాన్‌కు ఆయుధాలు ఇవ్వడం, కాశ్మీర్ వ్యవహారంలో తిరిగి ఆసక్తి చూపడం— వంటివి జరగవచ్చు.'

ఇక్కడ కొన్ని విషయాలు చెప్పాలి. కాశ్మీర్ వ్యవహారానికి సంబంధించినంతవరకు అమెరికా, బ్రిటన్‌లు తమ పద్ధతిని పదేపదే స్పష్టం చేసి ఉన్నాయి. ఆ విషయం ఏమిటో దానిని భారత పాకిస్తాన్‌లు ముఖాముఖిని మాట్లాడుకొని పరిష్కారం చేసుకో వచ్చును అన్నాయి. ఇక రష్యా వున్నదంటే, తాష్కెంట్ ఒప్పందం తర్వాత, కాశ్మీర్ వ్యవహారం ఆ దేశానికి పెంపుడు సమస్య అయిపోయింది. కూడాం ఇందిరాగాంధి చెబుతున్న దాన్ని బట్టి రష్యా భారతదేశం దిక్కు చూస్తోంది. అందువల్ల భారతదేశంమీద, ఈ విషయంలో రష్యా ఏదో అక్కరలేని వత్తిడి చేస్తుందని అనుమానించ వలసిన పనే లేదు.

పాకిస్తాన్ - రష్యా

పాకిస్తాన్‌కి ఆయుధాలు సప్లయి చేస్తున్నది ఒక్క అమెరికా మాత్రమే కాదు. రష్యా చేస్తోంది; చైనా చేస్తోంది. అప్పట అమెరికా పలుకుబడిని కోసేద్దా మని ఈ రెండు దేశాలు పాకిస్తాన్‌కు ఆ సహాయం చేస్తున్నాయి. భారత దేశానికి, పాకిస్తాన్‌కు గూడా 1965 సంఘర్షణ అనంతరం అమెరికా ఆయుధాలు ఇవ్వడం ఆపేసింది. పాకిస్తాన్‌తో రక్షణ ఒప్పందంలో ఇమిడి వుండి కూడా అమెరికా ఆ పని చేసింది. ఆ పాకిస్తాన్‌కు అమెరికా మాటిగానో, లేక డొంక తిరుగుడుగానో ఆయుధాలు ఇస్తుం దన్న సమస్య అప్పుడు గూడా తలఎత్తుతూనే వుంది. అయితే ఇక్కడ ఒక్క ప్రశ్న అడగవచ్చు. ఏ దేశాని కైనా ఎవరైనా ఆయుధాలు సప్లయి చేస్తూ వుంటే, ఆ సహాయం వద్దనే 'వీటో' అధికార్లు భారతదేశం సంపాయించుకున్నదా! ముఖ్యంగా పాకిస్తాన్ విషయంలో భారతదేశం ఎట్లా స్వతంత్ర దేశమో, అమెరికా గూడా అట్లాగే స్వతంత్రదేశం. తన స్నేహితులను ఎంచుకునే హక్కు అందరికీ వున్నట్లే ఆ దేశానికి వుంది. ఈ విషయం భారత్‌కు నచ్చవచ్చు, నచ్చక పోవచ్చు. పాకిస్తాన్ పట్ల అమెరికా రక్షణ ఒప్పందం తాలూకు బాధ్యతలను, కర్తవ్యాలను ఇంకా నిర్వహించవలసే వుంది.

శ్రీ నెహ్రూగారు గనుక కుతుబ్‌మీనార్ ఎక్కి కూర్చోకుండా, అమెరికా— పాకిస్తాన్ సంధి వ్యవహారంలో దౌత్య వర్గాల ద్వారా పని చేసి ఉన్నట్లయితే, అసలు మొత్తం పరిస్థితే ఇంకోలా రూపొంది వుండేది. కాని శ్రీ నెహ్రూ అట్లా చెయ్యలేదు. అమెరికాను ఇరుకున పెట్టారు. ఒక దేశానికి సహాయం చెయ్యాలని అమెరికా అనుకుంటే, అప్పుడు ఆ అమెరికా మిత్రులు అమెరికాను చూచి శ్రీ నెహ్రూ అనుమతి పొందే మాట్లాడుతున్నావా? అని అడగగలంత స్థితిని తెచ్చి పెట్టారు. అమెరికా ఆ రోజుల్లో శ్రీ నెహ్రూకు ఏమి చెప్పింది. పాకిస్తాన్‌కు ఒక్క ఆయుధం ఇస్తే, మీరు రెండు ఆయుధాలు తీసుకోండి—అంది. శ్రీ నెహ్రూ వద్దన్నారు. ఇప్పుడు భారతదేశంయొక్క గొప్ప మిత్ర దేశం—అనగా రష్యా—పాకిస్తాన్‌కు ఆయుధాలు ఇస్తోంది. ఆ సంగతి భారత దేశానికి తెలుసు. ఆ ఆయుధాలు పరిమిత ప్రయోగించం అని హామీ ఇస్తే సంతృప్తి పడేస్తోంది. అమెరికా కూడా అటువంటి హామీనే ఇచ్చింది—నిష్ఫలమైన హామీలు.

భారత్ - అమెరికా

పోతే అమెరికా సహాయం విషయం వుంది. ఇప్పుడు ఆ అమెరికా సహాయం భారతదేశానికి పూర్వం అంత ముఖ్యం కాదంటున్నారు. నిజం కావచ్చు. ఎంతవరకు? పి. ఎల్. 480 క్రింద సహాయం వరకు. దేశంలో పైరు పచ్చ విప్లవం సంభవించి ఆ సహాయం అంతగా అక్కర లేకపోతున్నది. ఆ విప్లవం రావడానికి గూడా అమెరికా 'బుద్ధి మాంద్యమే' కారణం. ఇంకో కారణం— ఈ పి. ఎల్. 480 సరుకులకు డాలర్లు చెల్లించవలసిన అవసరం ఏర్పడటం. 1970 లో పి. ఎల్. 480 క్రింద దిగుమతులకు 100 కి 80 శాతం డాలర్లలో చెల్లించాలి. ఆ మరు సంవత్సరం నాటికి నూరుపాళ్ళు డాలర్లలోనే చెల్లింపు. ఈ విషయాలను ఇట్లా వుంచినా, పి. ఎల్. 480 నిధులు కేంద్రం బడ్జెట్టుకు అండగా వుండవు.

అయితే ఇక్కడ ఒక విచిత్ర విశేషాన్ని ఇప్పుడు మనం చూస్తున్నాము. మనకేమో అమెరికా సహాయం ఒక వంక ముఖ్యం కానిది అయిపోతుంది. ఇంకోవంక ఆర్థికశాఖ కార్యదర్శి డా. ఐ. జి. పటేల్ ప్రపంచ బ్యాంకును అమెరికా విదేశాంగశాఖను ఎక్కువ సహాయం విదిలించవలసిందని, తేలిక షరతులు పెట్టవలసిందని అభ్యర్థన చేస్తూ వున్నారు. భారతదేశానికి సహాయం అవసరమే లేని పక్షంలో, ఆ అమెరికా సహాయాన్ని పుచ్చుకునే దేశాలు అక్కడ చాలా వున్నాయి. అదీగాక, అమెరికాకు వున్న ఆర్థిక ఇబ్బందులు అమెరికాకు వున్నాయి.

భారతదేశానికి సహాయం చెయ్యడం విషయంలో అమెరికా వైఖరిలో ఒక మార్పు అంటూ వచ్చిందని చెప్పవచ్చు. అమెరికా సహాయం ఆపళం ఊడిపడు తుంది— అని అనుకోవద్దని అమెరికా చెప్పేసింది. సహాయం కావాలంటే, అడగాలి., ఇప్పుడు డా. ఐ. జి. పటేల్ అభ్యర్థనల సంగతి అర్థం చేసుకోవచ్చు.

అమెరికా ధోరణి

అమెరికాలో అదో గోల. చరిత్ర రీత్యా అది కన్పిస్తూనే వుంటుంది. కమ్యూనిజాన్ని పోషించడానికి ఆ అమెరికా కోట్లకు కోట్లు డాలర్లు వ్యయ పెడుతుంది., ఆ తర్వాత ఆ కమ్యూనిజాన్ని నిరోధించడానికి మరో కొన్ని కోట్ల డాలర్లు ఖర్చు చేస్తుంది. చైనా, ఈజిప్టు, క్యూబా— ఇవి అన్నీ అందుకు ఉదాహరణలు. ఇప్పుడు భారతదేశం విషయంలో గూడా అదే పనిని చేస్తున్నది.

భారతదేశంలో అమెరికా పోసినంత డబ్బు ప్రపంచంలో మరి యే ఇతర దేశమూ పొయ్యలేదు. ఇప్పుడు భారతదేశం ఎగుమతులను ఎక్కువ చేసేందుకు పరిశీలనలు చేయించడంలో నిమగ్నం అయివుంది. అమెరికా శాంతి దళాలు భారతదేశంలో గ్రామాలలో పని చేస్తూ రైతులకు నైపుణ్యాలు నేర్పుతున్నాయి. రష్యాలాగా, బ్రిటన్‌లాగా, జర్మనీలాగా, అమెరికా ఇక్కడ 'మాన్యుమెంట్లు' ఏవీ కట్టుకోలేదు. అయినా, అమెరికా అంతగా ఈ దేశంలో అప్రతిష్ఠపాలు చేయబడుతున్న దేశం మరి ఒకటి లేదు. అమెరికాకు చిరాకు ఎత్తించే పనులు చెయ్యడం కోసం

ప్రభుత్వం ఇక్కడ ఏదో ఒకదారిని అన్వేషిస్తూనే వుంటుంది.

*　　　*　　　*

భూమి ఆక్రమణ ఉద్యమం చప్పబడి పోయింది. రాష్ట్రాలు గట్టి చర్యలు తీసుకున్నాయి. మదాం ఇందిరాగాంధి అనుయాయులు ద్విధామనస్కులై వున్నారు. ఎక్కువమంది ఆందోళకులను డి.ఎం.కె. అరెస్టు చేసింది. శ్రీ చరన్‌సింగ్ మదామ్ గాంధి పెద్ద మద్దతుదారుడు శ్రీ డాంగేను అరెస్టు చేశారు. ఒక ఆరు నెలల క్రిందట శ్రీ డాంగే సుప్రీంకోర్టు మీద కారాలు మిరియాలు నూరారు. ఇప్పుడు ఆ సుప్రీంకోర్టు సహాయం కోరారు. పార్లమెంటులో ఉద్రేకాలు హెచ్చాయి. శ్రీ చరన్‌సింగ్‌ను విమర్శించడంలో ప్రధానమంత్రి పార్టీ పెద్దనోరు చేసుకుంది. ఆ చర్చలో దేశీయాంగ మంత్రి, సభానాయకురాలు అయిన మదామ్ గాంధి పాల్గొనకపోవడం ఆశ్చర్యంగానే కన్పిస్తుంది. యు. పి. లో శ్రీ చరన్‌సింగ్ ఆమె పార్టీతో ఇంకా మిశ్రమప్రభుత్వంలోనే వున్నారు. పైగా మదామ్ గాంధిగారు ఈభూమి ఆక్రమణ ఉద్యమాన్ని రాజ్యాంగ విరుద్ధమని ఖండించివున్నారు. రక్షణమంత్రి, మరియు కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ జగ్జీవనరావ్ నీళ్ళు నమిలేశారు. శ్రీ చవాన్ గట్టిగా ఖండించారు. అయితే కేంద్ర దేశీయాంగమంత్రి, తమ మిత్రుడు, మద్దతుదారు అయిన శ్రీ డాంగే 'ఆ ప్రజాస్వామిక, అరాజ్యాంగిక' కార్యకలాపాలను ఖండించడానికి ఒక్క మాటను గూడా వినియోగం చెయ్యలేదు.

ఏనుగుపళ్లు

ఏనుగులకు రెండు రకాల పళ్లు వుంటాయట. ఒక రకం పళ్లు చూపించడానికి, రెండరకం పళ్లు నమలడానికి., భూమి ఆక్రమణ ఉద్యమాన్ని శ్రీమతి గాంధి ఖండించడం ఆ ఏనుగు పళ్లలో చూపుడు పళ్లను పోలివుంది. ఆమె శ్రీ డాంగేకు ముందుగానే చెప్పి వుండవలసింది., మీ పార్టీగనుక— ఆమెయే స్వయంగా ప్రజాస్వామ్య విరుద్ధము, రాజ్యాంగ విరుద్ధము అని అన్న—ఆ ఉద్యమంలో గనుక నిమగ్నం అయితే, అప్పుడు మీ దారి మీది, మా దారి మాది అని చెప్పి వుండవలసింది.

బెర్ట్రాండ్ రస్సెల్ ఎప్పుడో చెప్పాడు—ప్రజాస్వామ్యం యొక్క పునాది పోలీసు రాజ్యంలో వున్నదని. 1920 లో భారతదేశం మితవాదులు, రాజ్యాంగ ధర్మవేత్తలు శ్రీ గాంధికి— శాసనోల్లంఘనంలో వున్న ప్రమాదాలను గూర్చి హెచ్చరించే వున్నారు. ఇప్పుడు భారతదేశంలో చట్టాన్ని ఉల్లంఘించడం ఒక 'ఫ్యాషన్' అయిపోయింది. నిలబడి వుండటం కోసం— రాజీలకు దిగవలసి వస్తోంది. ఆ రాజీలు రాజ్యాంగ విహిత జీవన ధర్మానికి ఎప్పుడూ వ్యంజకాలు కాజాలవు. వాటి 'రోడ్డు' ఒక్కటే. దాన్ని అరాచకం అంటారు. అటువంటి మార్గంవల్ల కమ్యూనిస్టులకు వచ్చే నష్టమేలేదు, అంతా లాభమే. ●

గజాననుని గాథ

మనం ఏ పని ప్రారంభించదలచినా మొదట వినాయకుడి పూజ చెయ్యడం పరిపాటి. అతనికి ఎన్నో పేర్లు! వాటిలో గజాననుడు, విఘ్నేశ్వరుడు, గణపతి అనేవి ప్రసిద్ధాలు!

వినాయకుడంటే అర్థమేమిటో తెలుసునా? విఘ్నాలకు నాయకుడు! విఘ్నాలన్నీ అతని స్వాధీనంలో ఉన్నవి. అతన్ని పూజించకపోతే — ఆ విఘ్నాలను ప్రజ మీదికి విడిచిపెడతాడు. దానితో—తలచుకున్న పని — అంగుళమైనా కదలకుండా అక్కడే ఆగిపోతుంది. ఒక్క మనుష్యులే కదు—బ్రహ్మాది దేవతలు కూడా అతని అనుగ్రహం లేక ఏ పనీ చెయ్యలేరు

'వాగీశాద్యాః సుమనసః
సర్వార్థానా ముపక్రమే,
యం నత్వా కృతకృత్యాః స్యుః
తం నమామి గజాననమ్.'

అనే శ్లోకం ఆ విషయాన్ని తెలుపుతున్నది.

బ్రహ్మ మొదలైన దేవతలున్నూ తాము చేసే పనుల ప్రారంభంలో ఏ గజాననునికి నమస్కరించి కృతార్థులగుచున్నారో, అతనికి నేను నమస్కరిస్తున్నాను—అని దీని అభిప్రాయం.

దేవదానవులు అమృతంకోసం పాలసముద్రాన్ని మథించే ముందు వినాయకుణ్ణి పూజించలేదు. అందుచేతనే తొలుత హాలాహలం పుట్టింది. తర్వాత తమ తప్పు తెలుసుకుని వారు వినాయకుణ్ణి పూజించి కృతార్థులయారు.

హాలా హలాన్ని కంఠంలో ఇముడ్చుకున్న శివుడే—

'మనము విఘ్నేశు సేవింప మఱచి హార
సుతని సేవింపకున్న నేలా ఫలించు
నఖిల కార్యములును? అవశ్యము ఫలించు
పరమ కార్యార్థ మిభవక్త్రు ననుచరింప'

అని చెప్పినట్లు శ్రీనాథుడు భీమఖండంలో తెలియజేశాడు.

వినాయకుడంటే మరో అర్థం—తనపైని నాయకుడు లేనివాడు. అంటే సర్వస్వతంత్రుడన్నమాట. ఏ దేవతకు



పూజ చేసినా—ఆ పూజకు ముందు గణపతి పూజ చెయ్యవలసినదే! అందుచేతనే మొదట పసుపు ముద్దతో విఘ్నేశ్వరుడిని చేసి, అక్షింతలతో పూజించి, బెల్లం ముక్కనో, అరటిపండునో నైవేద్యం పెట్టడం ఆచారంగా ఉన్నది.

ఈ విధంగా పూజించడం మాత్రమే కాదు, కవులు శైవమతానికి చెందినా, వైష్ణవ మతానికి చెందినా తమ గ్రంథాల్లో తమ యిష్టదేవతలతోపాటు వినాయకుణ్ణి కూడా స్తుతిస్తూ ఉంటారు. ఇది నన్నయనుంచి నిన్న మొన్నటి వరకూ వస్తున్న అనుస్యూతమైన సంప్రదాయం.

గణపతి విద్యాధి దేవత. భాద్రపద శుద్ధ చతుర్థి నుండీ జరిగే గణపతి నవరాత్రి పూజలలో ఎక్కువగా విద్యార్థులు పాల్గొంటారు. అక్షరాభ్యాసాన్ని 'ఓం నమశ్శివాయ' —తో ప్రారంభించినట్లు కేరళ దేశంలోనూ, ఉత్తరహిందుస్థానంలోనూ 'ఓం గణేశాయ నమః' అనే దానితోనే ప్రారంభిస్తారు.

'గణానాం త్వా గణపతి గ్ం హవామహే
కవిం కవీనా ముపమశ్రవస్తమమ్,
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే
ఆనః శృణ్వన్నూతిభి స్సీద సాదనమ్'

అనే వేద మంత్రం గణపతి మహా విద్వాంసుడని తెలుపుతున్నది.

'సమస్త మంత్రములకూ అధిపతివైన ఓ దేవా! సమస్త దేవగణాలకూ ప్రభువయిన నిన్ను సేవించడానికి ఆహ్వానిస్తున్నాము. నీవు విద్వాంసులలో ఉత్తమ విద్వాంసుడవు. ఉపమింపదగిన కీర్తి కలవాడవు. రాజులలో జ్యేష్ఠుడవు. అటువంటి నిన్ను మేము ఆహ్వానిస్తున్నాము. యథోక్త గుణ సంపన్నుడవైన నీవు మా రక్షణతోకూడి మేము చేసే యీ కర్మలో సుఖాసీనుడవై మమ్మల్ని రక్షించు' అని దీని అభిప్రాయం.

గణపతి పుట్టుకను గురించీ, అతడు గజాననుడు కావడాన్ని గురించీ గాథ రెండు విధాలుగా ఉంటున్నది. పార్వతీదేవి అభ్యంగస్నాన సమయంలో నలుగు పిండితో చేసిన విగ్రహం ప్రాణప్రతిష్ఠ నొంది, శివుని ఆగ్రహం కారణంగా శిరశ్ఛేదనం—తర్వాత గజ ముఖం పొంది, ఆ పరమశివుని అనుగ్రహంవల్ల ప్రమథ గణాధిపత్యం పొందినట్లు ఒక గాథ. ఇది అందరూ ఎరిగినదే! మరొక గాథ ఏమిటంటే—గణాధిపతి పార్వతీదేవి కుమారుడు కానే కాడు. పరమేశ్వరుడు తొలుత దక్ష ప్రజాపతి కుమార్తె అయిన సతీదేవిని పెండ్లాడగా—వారిద్దరికీ కలిగిన పుత్రుడట! ఈ విషయాన్ని కవిరాజ శిఖామణి అయిన నన్నెచోడుడు తన కుమారసంభవంలో చెప్పిఉన్నాడు.

ఒకప్పుడు పరమేశ్వరుడు సతీదేవితో కూడా రజతగిరి పార్శ్వంలో విహరిస్తూ ఉండగా, అక్కడికి ఏనుగులు గుంపులుగా వచ్చి విహరింపసాగాయి. అప్పటికి మిట్ట మధ్యాహ్న మయింది. ఏనుగులు అక్కడున్న కొలనులో దిగి జలక్రీడలాడుతూ వినోదించాయి. అప్పుడు—

'హృదయాహ్లాదముతోడఁ బాయక సదా
నైక ప్రకారంబులన్
మదనాసక్తిఁ బెనంగుచున్న విలస
న్మత్తేభ విక్రీడితం
బది దాక్షాయణిచూచి కౌతుకరతిన్'

కాశీన భావాభిలా
షద్భృగత్యుజ్జ్వల దీధితుల్ వెలపెని
శానాన సాబ్జంబునై'

పరమేశ్వరుడు ఆమె మనోభావాన్ని గ్రహించి తన ఆమోదాన్ని తెలిపాడు. ఆమె కరిణికాగా, తాను కరియై కేళీ వినోదాలనుభవించారు. వారికి కలిగిన కుమారుడే గజాననుడు. గజముఖంతో, కుబ్జాకైన కర, పాదాలతో, లంబోదరంతో హరినీలవర్ణం కలిగి ఆ బాలుడు ఉద్భవించాడు, అతనికి శివుడు గణాధిపత్యం యిచ్చి యువరాజ పట్టాన్ని కట్టాడు—దేవతలందరూ చాలా సంతోషించారు.

ఈ రెండు విధాలుగా ఉన్న గాథలలోనూ రెండవదే ఉచితంగా ఉన్నట్లు కానవస్తున్నది. గణపతికి పార్వతీ తనయుడనే పేరు శివుని కుమారుడైనందువల్ల వచ్చింది. ఇతడు సతీదేవి పుత్రుడూ, పార్వతికి సవతికొడుకూ కావడంవల్ల 'ద్వైమాతురు'డనే పేరు వచ్చిందని అనుకోవడం ఉచితమై [illegible] గరగా; పార్వతికి పుత్రుడని అనుకుందామంటే కుమారస్వామికూడా ద్వైమాతురుడుకావలసి వస్తుంది.

శివునికి అష్టమూర్తులు ఉన్నవి. ఆవిధంగానే గజాననుడికి ఎనిమిదిరూపాలు అంటే—ఎనిమిది విధాల గణపతులున్నారన్నమాట. 1. లక్ష్మీగణపతి 2. హరిద్రాగణపతి 3. సిద్ధి గణపతి. 4. చింతామణి గణపతి 5. శక్తిగణపతి 6. కుమారగణపతి 7. ఉచ్ఛిష్టగణపతి 8. ఏకాక్షర గణపతి—అని అష్టవిధ గణపతుల పేర్లు. వీటిలో సిద్ధివినాయకుని పూజ బహుళంగా జరుగుతూ ఉన్నది. భాద్రపద శుద్ధచవితి మొదలు నవరాత్రాలు ఘనంగా జరిగేపూజ సిద్ధి వినాయక పూజయే!


కొందరు దేవతల పూజలు కొన్ని ప్రాంతాలలోనే ఎక్కువ ప్రాధాన్యం వహిస్తూ ఉన్నవి. వినాయకపూజ మాత్రం యావద్భారతదేశంలోనూ సర్వసమాన ప్రాధాన్యం వహిస్తూ ఉన్నది.

ఏ దేవతను పూజించినా మొదట గజాననుని పూజ జరపబడుతూనే ఉంటుంది గదా! మరి భాద్రపద శుద్ధ చవితినాడే అతని విశిష్టపూజ ఎందుకు జరగాలి? అనే సందేహం కలగవచ్చు.

మన దేవతలందరూ నక్షత్ర స్వరూపులు. నక్షత్రరూపంలో వుండే దేవతలు ఏడాదికి ఏ ఒక్కసారో కానవస్తారు. గణపతినక్షత్రం భాద్రపద శుద్ధచతుర్థి నాడు సూర్యోదయానికి ముందు ఉదయిస్తుంది. సూర్యోదయాత్పూర్వం ఉదయించే నక్షత్రాన్ని 'ఉపాసించడం, పూజించడం సంప్రదాయం. అందువల్లనే ఆనాడు మనం గజాననుడిని ఆరాధిస్తున్నాం.

వక్రతుండాయ విద్మహే
శూర్పకర్ణాయ ధీమహి
తన్నోదంతిః ప్రచోదయాత్.

—అంగీరస





లంకలో జరిగిన కథ

చల్లా రాధాకృష్ణశర్మ

కంటి సాగర మథనమ్ము, కంటి అయిదు
తలల బ్రహ్మను, కంటి రెక్కల గిరులను,
కమ్మని కడలి నీటిని కంటి, ఇక్షు
చాపుని కనుగొంటి, శివుని చక్కని మెడ
గంటి, రెండు కండ్ల మఘువు గంటి, ఇచ్చి
మరల పుచ్చుకొనెడు వింత నరయనైతి.

రామరావణ యుద్ధం ముగిసింది. జయలక్ష్మి రామచంద్రుని వరించడంతో సీత మనస్సు తేలికపడింది. విభీషణుడు లంకకు రాజా అయినాడు.

అందరూ అయోధ్యకు వెళ్ళాలనే సంబరంలో ఉన్నారు. ఇంకా పుష్పక విమానం రాలేదు

ఒక చెట్టునీడను సీత కూర్చుని వుంది. ఆమె చూపు అల్లంతదూరాన ఉన్న ఒక సన్నెకల్లు (నూరే రాయి) మీద పడింది. అది చూడ ముచ్చటు గొలుపుతూ ఉంది. దాన్ని అయోధ్యకు తీసుకు వెళ్ళాలనుకుంది. వెంటనే తన మనస్సులోని మాటను అంజనేయుడికి తెలిపింది. అందుకను ఆ వన్నెకల్లును [illegible]

అంజనేయుడు ఆ సన్నెకల్లును పైకి తీసి శుభ్రం చేయసాగాడు. అది చూచే సరికి, జాంబవంతుడికి నవ్వాగింది కాదు. అంజనేయుని దగ్గరికి వచ్చి 'నాయనా! ఎందుకు దీన్ని శుభ్రం చేస్తున్నావు?' అని అడిగాడు. 'అయోధ్యకు తీసుకు వెళ్ళాలని ఉత్తరువయింది. అందుకని శుభ్రం చేస్తున్నాను' అన్నాడు అంజనేయుడు.

'ఈ సన్నెకల్లునా!' అంటూ జాంబవంతుడు పెద్దగా నవ్వాడు. పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వాడు.

హనుమంతుడు కొంచెం తికమకపడ్డాడు. 'ఇది అమ్మవారి ఆజ్ఞ' అన్నాడు.

జాంబవంతుడు మళ్ళీ పెద్దగా నవ్వాడు. అమ్మవారికి ఈ సన్నెకల్లు తప్ప లంకలో అందమైన వస్తువు మరేదీ కనిపించలేదు కాబోలు! అనుకుంటూ సీతవద్దకు [illegible] డిలా ముఖంపెట్టి జాంబవంతుడు వెళ్ళిన దారిని చూడసాగాడు.

జాంబవంతుడు సీతను సమీపించాడు. 'ఒక చిన్న మనవి' అని, ఆమె బదులు కోసం ఎదురు చూశారు.

జాంబవంతుడు వయస్సులో చాలా పెద్దవాడు. అందరికన్నా పెద్దవాడు. కనుక గౌరవంగా 'ఏమిటా మనవి!' అని అడిగింది సీత.

అప్పుడు జాంబవంతుడు చెప్పడం మొదలు పెట్టాడు.

'నేను చాలా పెద్దవాణ్ణిగదా! వయస్సులో నాకంటె ఇక్కడున్న వాళ్ళందరూ చిన్నవాళ్ళే. నేను ఎన్నో సంగతులు విన్నాను. చూశాను...'

'అవును. ఇందులో సందేహ మేముంది? లోకంలో ఇది తెలియని వాళ్ళెవరుంటారు?'

[illegible]

చూశాను.'

'అలాగా!'

'అమృతంకోసం దేవతలూ రాక్షసులూ సముద్రాన్ని మథించడం నేను కళ్లారా చూశాను. ఆ సముద్ర మథనంలో నేనూ నా శక్తిని చూపాను. ఇప్పుడా విషయం తలుచుకుంటే చాలు, మళ్లీ ఆ ఉత్సాహం పుట్టుకు వస్తోంది. ఆహా! దేవదానవులు తమ బలాబలాలు చూపి సముద్రాన్ని ఎలా మథించారని !...'

సీత చిరునవ్వు నవ్వింది.

ఆ నవ్వులోని ఆంతర్యాన్ని గ్రహించి జాంబవంతుడిలా అన్నాడు,

'నాకు అమృతం రుచిచూసే అదృష్టం కలగలేదనేగా మీరు నవ్వింది. ఆ అమృతాన్ని సేవించకపోయినా, నే నింతకాలం బతికే వున్నాను.' అంటూ చిరునవ్వు నవ్వాడు.

'అదే మీ గొప్పతనం' అంది సీత.

'ఇందుకేం గాని తల్లీ, బ్రహ్మదేవునికి ఇప్పుడు నాలుగు ముఖాలున్నవి గాని, మొదట్లో ఆయనకు అయిదు ముఖాలుండేవి. ఈ సంగతి చాలామందికి తెలీదు. నేను ఆ అయిదు తలల బ్రహ్మదేవుణ్ణి చూశాను. ఏం లాభం! దురదృష్టవంతుడు. ఆయన అహంకారమే ఆయన్ని దెబ్బ కొట్టింది. శివుడికి కోపం తెప్పించి ఒక తలను కాస్తా పోగొట్టుకున్నాడు. అప్పటినుంచీ బ్రహ్మదేవుడికి చతుర్ముఖుడనే పేరు వచ్చింది...'

'వో! అదా కథ! అయిదు తలలున్నప్పుడు కూడా ఆయన పని సృష్టించడమేగదా?' అడిగింది సీత అమాయకంగా.

'మొదటినుంచి ఆయన పని అదే. ఆయన సృష్టిలో ఎన్ని వింతలూ విడ్డూరాలని! ఆ రోజుల్లో కొండలకు రెక్కలుండేవి. అప్పుడవి చూడడానికి చాలా బాగుండేవి. కాని ఇంద్రుడు కాస్తా రెక్కలను నరికి వెయ్యడంతో, పాపం, కొండలు ఉన్నచోటనే కదలక మెదలక పడివున్నాయి...'

జాంబవంతుని మాటలకు అడ్డు వచ్చి, సీత ఇలా అంది. 'మైనాక మనే కొండ రెక్కలతోసహా సముద్రంలో దాక్కున్నదని విన్నాను, నిజమేనా!'

'శివుడు: ఇంద్రుని ధాటికి నిలవలేక — [illegible]
మైనాకుడు సముద్రాన్ని ఆశ్రయించాడు. సముద్రమంటే గుర్తుకు వస్తోంది. సముద్రపునీళ్లు ఇప్పుడు కటిక ఉప్పులు గాని, పూర్వం కొబ్బరినీళ్లలా ఉండేవి. ఆ నీళ్లు నేను రుచి చూశాను.'

కనుబొమలు పెద్దవి చేస్తూ 'ఏమిటి! పూర్వం సముద్రపునీళ్లు తియ్యగా ఉండేవా?' అని అడిగింది, సీత.

'అవును తల్లీ.' అన్నాడు జాంబవంతుడు.

మళ్లీ సముద్రజలమంతా తియ్యగా మారితే ఎంత బాగుండును! అనుకుంది సీత.

ఇంతలో జాంబవంతుడు 'ఇంకొక విచిత్రంకూడా చూశాను తల్లీ' అంటూ చెప్పడం మొదలుపెట్టాడు. 'ఇప్పుడు మన్మథుడికి శరీరమంటూ లేదు కనుకనే, అందరూ ఆయన్ని అనంగుడని పిలుస్తున్నారు. కాని నేను చూసిన ఆ మన్మథుడు చాలా అందగాడు! చేతిలో చెరకు విల్లు, చెంత రతీదేవి—ఆహా! ఆ మన్మథుని చూడడానికి వెయ్యి కళ్లున్నా సరిపోవు. కాని యేం లాభం? శివుడు తన కంటి మంటతో ఆయన్ని దహించి వేశాడు...'

'పాపం' అంది సీత

'తప్పు చేసినవాడికి తప్పకుండా శిక్ష పడవలసిందే కదా తల్లీ! ఆ పరమ శివుడికి కోపం తెప్పించి ప్రాణాలతో బయటపడినవాళ్లెవరైనా ఉన్నారా? అంత కోపంలో కూడా రతీదేవి ప్రార్థించేసరికి, శివుడు చల్లబడిపోయి 'నీ భర్తరూపం నీకు ఒక్కదానికిమాత్రమే కనిపించుగాక!' అని వరమిచ్చాడు.'

'శివుడు దయాసముద్రుడుగదా మరి!'

'అవును. ఇందులో ఏమీ సందేహం లేదు. ఆయన నిజంగా దయాసముద్రుడే. లేకపోతే ఆ రోజు—అంటే—సముద్రాన్ని మథించిన రోజున అమృతం వచ్చేందుకు ముందు భుగభుగ మంటలు గ్రక్కుతూ హాలాహలం బయటపడింది. అది చూసీ చూడడంతో దేవతలంతా గడగడ వణికిపోయారు వాళ్లకేమీ తోచలేదు. కాని దేవతలంటే శివుడికి అభిమానం! ఆ అభిమానంకొద్దీ అప్పుడు శివుడు

[illegible]
మింగి తన కంఠంలోనే ఉంచుకున్నాడు. అందువల్ల ఆ రోజు నుంచీ శివుడు నీలకంఠుడైనాడు. అంతే గాని మొదట్లో శివునికంఠం మన అందరిలా మామూలుగానే ఉండేది... మరొక చిత్రం!'

ఏమిటన్నట్టుగా సీత కనుబొమలు పెద్దవి చేసి జాంబవంతుడి వైపు చూసింది.

జాంబవంతుడు మందహాసం చేస్తూ 'అమ్మా! ఇంద్రుడికి ఎన్నికళ్లో మీకు తెలుసా?' అడిగాడు.

'వెయ్యి కళ్లు.'

'అహల్యను ఆశించిన తర్వాత ఇంద్రుడికి వెయ్యికళ్లు ఏర్పడిన మాట నిజమే. మరి అంతకు మునుపు?'

సీత తెలియదన్నట్టు తల అడ్డంగా ఆడించింది.

'నేను రెండుకళ్ల ఇంద్రుణ్ణి చూశాను.'

'అలాగా! ఇన్ని విచిత్రాలూ చూచిన వాళ్లు మరెవరైనా ఉన్నారా యిక్కడ?' అని అడిగింది సీత.

జాంబవంతుడు 'లేరు, నేను తప్ప' అన్నాడు నవ్వుతూ.

సీత కూడా మందహాసం చేసింది.

'తల్లీ! వీళ్లందరూ నా కళ్ల ముందు పుట్టినవాళ్లే. వీళ్లేం చూశారని! నేను ఇంతకాలం బతికున్నందుకు ఇటువంటి చిత్రవిచిత్రాలెన్నో చూశాను. చాలా గొప్పవారిని చూశాను. వాళ్లతో స్నేహం చేశాను. ఇన్ని వింతలూ విడ్డూరాలూ చూశానుగాని, యిప్పుడే అంజనేయుడు చెప్పిన వింతను మాత్రం వినలేదు. కనలేదు...'

ఉన్నట్టుండి జాంబవంతుడిలా చెప్పడంతో సీత కొంచెం ఆశ్చర్యపడింది. 'ఏమిటా వింత?' అని తన్ను తాను ప్రశ్నించుకుంది. ఆలోచించింది. అయినా ఆ వింత యేమిటో బోధపడలేదు. ఆమె ఆశ్చర్యం ఎక్కువయింది.

అప్పుడు జాంబవంతుడు 'తల్లీ! మీరు మరోవిధంగా అనుకోవద్దు. ఆంజనేయుడు చెప్పాడు, తమరేదో సన్నెకల్లుని ఆ యోధ్యకు తీసుకురమ్మని ఆజ్ఞా

లంకలో జరిగిన కథ

పించారట ?'

'అవును.'

'అయితే నేను విన్నది నిజమేనన్నమాట !'

'ఆ పన్నెకల్లు ఎంతో బాగుంది. కనకనే తీసుకు రమ్మన్నాను. అది సరే. దీనికీ మీరు చెప్పవచ్చిన విషయానికీ సంబంధమేముంది ?' అడిగింది సీత.

'సంబంధం లేకేం తల్లీ, రామచంద్రమూర్తి లంకను పూర్తిగా విభీషణుల వారికి ఇచ్చివేశారు గదా.'

'అవును.'

'కనక లంకలోని ప్రతి యిసుక కణమూ విభీషణుడికి చెందుతుంది.'

'ఇప్పుడు కాదన్నవారెవ్వరు ?'

'అది కాదు తల్లీ ! ఇచ్చిన సొమ్ములోంచి గోరంతైనా తిరిగి పొందడం పెద్దవాళ్లకు తగని పని. అది పన్నెకల్లయినా సరే, పొనబట్టిన వజ్రమైనా సరే. ఇచ్చింది తిరిగి పుచ్చుకోవడం ధర్మంకాదు. అందువల్ల పాపం వస్తుంది.'

'అలాగా !'

'అవును తల్లీ. నేనెన్నో వింతలు చూశావని యింతకుమునుపు చెప్పాను గదా. అయితే ఇచ్చినదాన్ని తిరిగి పుచ్చుకున్న వింతమాత్రం చూడలేదు. ఈ సంగతి తమతో మనవి చేసుకోడానికి వచ్చాను' అన్నాడు జాంబవంతుడు.

'మీరు నాకు హితోపదేశం చేశారు. కృతజ్ఞురాలిని' అంది సీత.

'ఎంతమాట! నేను తమకు చేసింది విన్నపమే.'

'అయితే ఆంజనేయుణ్ని పిలిపించండి. ఆ పన్నెకల్లు తీసుకురావద్దని చెపుతాను.'

'ఆ శ్రమ తమ కెందుకు తల్లీ నేనే చెపుతాను' అంటూ అమ్మవారి వద్ద సెలవు తీసుకుని కార్యం సాధించిన సంతోషంతో జాంబవంతుడు ఆంజనేయుడి వద్దకు బయలుదేరాడు.

[ఈ కథకు ఆధారం ఒక ప్రాచీన తమిళ గేయం. చిన్న గ్రంథమ్ము

ఎందరో మహానుభావులు...!

ఈ కింది వారిని గురించి మీకు అంతగా తెలియక పోవచ్చు. వారిని పరిచయం చెయ్యటమే ఈ శీర్షిక ఉద్దేశం. అయితే, పుట్టిన తేదీ మొదలయిన వివరాలకన్నా వారి స్వభావాలనీ, ధోరణులనీ తెలిపే కొన్ని మాటలు ఎక్కువ సహాయపడగలవని ఈ శీర్షిక సంచాలకుడు నమ్ముతున్నాడు.



ఈ నల్లకళ్ళజోడు వెనక మనిషి ఎవరో చాలా కాలంగా అనుమానంగా ఉంటోంది...



ఈయన అదృష్టానికి మరో పేరు! మెత్తగా మాట్లాడటం, ఎటువంటి పరిస్థితులకయినా అనువుగా సర్దుకుపోవటం ఈయన ప్రత్యేకతలు. సారాయం అంటే ఇష్టం, వద్దు అంటే అయిష్టం అంటారు కొందరు. వీరి కుమారుడు వీరికి అన్నివిధాలా తోడ్పడుతూ ఉంటారు.

ఈమె అశుభం శుభం ఎరగని ఒక అమాయకురాలు. కొందరు గడుసువారి సాయంతో ఒక చిన్న పదవికి వారసురాలయినప్పటికీ వారి చెప్పుచేతల్లో నడుచుకుంటూ తమ పార్టీ సమైక్యతకై సర్వతోముఖ కృషి చేస్తున్నారు. వీరికి శత్రువులంటూ ఉండరన్నా అతిశయోక్తి కాదేమో!




ఈయనకి ఎక్కువగా మాట్లాడటం అలవాటు. రాజకీయాలలో అనుభవం తక్కువ





ఈయనకి ధైర్యం ఎక్కువ. ప్రభుత్వ రంగంలో ఉంటున్న అవకతవకలని నిర్భయంగా వేలెత్తి చూపించగలవారిలో ఒకరు. వీరికి ఇం—గాం— అనే వారంటే విపరీతమయిన స్నేహాభిమానాలు...



ఒక్క పైసా తప్పకుండా దశాబ్దాలుగా తమ పన్నులన్నింటినీ సక్రమంగా కట్టినందుకు ఇన్‌కమ్‌టాక్స్ శాఖవారు వీరికి స్వర్ణపతకం ఒకదానిని బహూకరించారని వినికిడి. వీరికి పదవీ వ్యామోహం అంటేఏమిటో తెలియదు. జాతీయ భావాలు ఎక్కువ అంటారు.

[illegible] ప్రజలకి వీరంటే ఎనలేని ప్రేమాభిమానాలని వింటాము. అందువల్లనే వారు సృష్టించిన అపూర్వ కుడ్యలిఖిత కళాస్వరూపాలని పదిలంగా భద్రపరిచారు. ఇక ఇతర విషయాలని గురించి చెప్పాలంటే వీరువట్టి అమాయకులు. రాజకీయోపాయాలని గురించి ఏమీ తెలియని వారిలో ఒకరు.



వీరు చాలా అదృష్టవంతులు. ప్రగాఢ విశ్వాసం కల సహాధ్యాయులు కలవారు. అందువల్లనే రా—ప— ఎన్నికలో అతి స్వల్ప వ్యత్యాసంతో ఓడిపోయినప్పటికీ 'ఓటమిని బ్రహ్మానందం'తో స్వీకరించారు.



జరిగిన కథ

ప్రేమించినవాడు మోసం చేశాడని కుమిలి పోతున్న రాధ అతను వస్తున్నాడని పెళ్ళిగ్రాం చూసుకుని మురిసిపోయింది. పెళ్ళి చూపులకని వచ్చిన సీతారాం రాధని గుర్తించాడు. రాధని తన భార్యగా పరిచయం చేసి అందర్నీ ఆశ్చర్య పరిచాడు. అతనెవరో తనకి తెలియదు అని ఏడ్చింది రాధ. అంతా రాధని పిచ్చిదని నిర్ణయించు కున్నారు. ఆమె ఒక బిడ్డకి తల్లి అని డాక్టరు కూడా చెప్పడంతో వారినిర్ణయం ధృవపడింది. రాధ సీతారాంని తెలియదు అని అనడంలో ఏదో నిగూఢరహస్యంవుందని ప్రేమారావు అభిప్రాయం. రాజశేఖరం హఠాత్తుగా ప్రవేశించాడు. అతను తన భర్త అంది రాధ. రాధ ఎవరో నాకు తెలియదని వెళ్ళిపోయాడు రాజశేఖరం.

ఎనిమిది

స్థలం : రెండవ రంగస్థలమే.

[రాధ అటూ యిటూ పచార్లు చేస్తోంది. గుమ్మం వైపు పదే పదే చూస్తోంది. ప్రేమారావు కోసం ఎదురు చూస్తోంది.]

ప్రేమారావు : [హుషారుగా వచ్చాడు] అమ్మా.... రాధమ్మా.....! తస్సారవలా......, వచ్చేశా నండమ్మా.....వచ్చేశాను. దొరికిపోయింది, దొరికి పోయింది.

రాధ : నిజమా......? ఆతను ఎక్కడ వున్నాడు చెప్పావు?

సీతారాం: [వచ్చాడు] ఏమిటి మాటిక్కడ...... సారీ, ప్రేమారావూ ఎవర్ని వచ్చేశా నంటున్నావ్..?

ప్రేమారావు: ఆ......ఆ...... మరి...... మరీ.... తస్సారవలా....... [జేబులోనుంచి ఒక ఉత్తరం తీశాడు] ఆ......ఇదీ ఇదీ! తస్సారవలా, నాకు సినిమా వాళ్ల దగ్గర్నుంచి ఉత్తర మొచ్చిందండి. యీసారి దొరికేసింది హీరో యీసారి వచ్చేశాను అంటు న్నారండి.....ఇదిగో చూడండి.....[ఇచ్చాడు. చూపి స్తాడంతే]

సీతారాం : అంతేనా. ఏదో ఫారిన్ వెళ్తున్నట్లుగా సంబరపడి పోతుంటేను........

ప్రేమారావు: మాటలేనా వుండండి........ఫారిన్ వెళ్ళిపోతా......తస్సారవలా, ఇంకా యెకాయెకీ హాలీ వుడ్ కెళ్ళిపోతా......

సీతారాం : అబ్బా.....అయితే యికనేం.... గోయింగ్ గోయింగ్ గన్నమాట! ఇంగ్లీషు నేర్చుకో..

ప్రేమారావు: యిమ్మా.....గోయింగ్ గోయింగ్ బోయింగ్ బోయింగ్......!

(పాట)

హల్లో హల్లో హల్లో

నీకూ నాకూ తెల్లా—

టామ్ డిక్ అండ్ హారీ

రామ్ సీతారాం ప్యారీ—"

అయ్యావ్ గోయింగ్ అప్ బోయింగ్

రామ్ సీతారాం, జై రామ్ సీతారామ్

హారీ హారీ హాలీవుడ్......

[illegible]



కలాం సలాం వో శారీ

మాఫ్ కరో, సారీ......!

[illegible]

హాలీవుడ్ ఫేషన్

టాప్‌లెస్ ఫేషన్

ట్రిక్కీ ట్రిక్కీ

వహవ్వా వహవ్వా......

హవ్వా హవ్వా వహవ్వా—!అయ్యావ్!

ఎలిజబెత్ టేలర్

సోఫియా లోరెన్—

అల్ రైట్ అల్ రైట్ అల్లో ఫ్రిజిడా

హల్లో రమ్మని ఆహ్వానించారూ

ఈ వెల్లో రమ్మని ఇన్వయిట్ చేశారూ

వాహవ్వా వాహవ్వా.......

హవ్వా హవ్వా వాహవ్వా—!అయ్యావ్!

మద్రాస్ వాళ్లకి వణక్కమ్

బొంబాయి వాళ్లకి రామ్ రామ్

ఎక్స్‌ట్రా వేషాల్ పోతేపోయే

ఎకా ఎకీనా మహా నటుణ్ణి

ఏమనుకున్నావ్ యార్.....?

ఇంటర్నేషనల్ స్టార్......!

వహవ్వా వహవ్వా....

హవ్వా హవ్వా వాహవ్వా !అయ్యావ్!

కాంతమ్మ : [పాట మధ్యలోనే వచ్చింది. చూస్తూ ఆనందించింది.]

సీతారాం : [నవ్వుతూ చప్పట్లు కొట్టాడు] భలే భలే......చాలా బాగుంది. నిజం చెప్పొద్దూ... నీలో యింత టాలెంటుందని అనుకోలేదోయ్....!

ప్రేమారావు: తస్సారవలా.....అప్పుడే ఏము యిందిసార్! ముందుంది ముసళ్ళపండగ. నా టాలెంటు పూర్తిగా తెలుసుకోవాలనుకుంటే వేచి చూడండి. వెయిట్ అండ్ సీ......!

కాంతమ్మ: ఓరి నీ అసాధ్యంకూలా.....! ఇంతటి వాడివని ఎప్పుడూ అనుకోలేదు. చాలా అసాధ్యుడి విలా వున్నావే.....?

ప్రేమారావు: అంతా మీ దయవండమ్మగారూ.... ఎప్పట్నుంచో కలవరిస్తుంటే సినిమావాళ్లకంటికి యిన్నాళ్లకు ఆగుపడ్డాను. తస్సారవలా యీసారి దొరకనివ్వండి.....అప్పుడు చెబుతా.

సీతారాం : తస్సారవలా వేషమేమిటి? మంచి వేషమే దొరుకుతుంది. ఎకాఎకీగా హీరో వేషమే దొరుకుతుంది.

ప్రేమారావు : తస్సారవలా. . . . సినిమాలు నిజం కావాలిగాని, యాక్టరు నవడం. . . . హీరో నవడం పెద్ద గొప్పా?

సీతారాం : పెద్ద హీరోవి కాబోతున్నావ్. . . . ఇంక ఆ తస్సారవలా కట్టిపెట్టు.

కాంతమ్మ : ఆ. . . . అదికట్టి పెడితే ఎలా. . . అది వాడితోక. . . . కూడా వుండాల్సిందే. . . .

ప్రేమారావు : ఫోండమ్మగారూ. . . . మీరు మరీని. . . . !

కాంతమ్మ : వూ. . . వెళ్లేళ్ళు. . . . అవతల సినిమా కంపెనీవాళ్ళు నీ కోసం ఎదురుచూస్తూ వుం టారు.

ప్రేమారావు : [రాధనిచూస్తూ] ఏమ్మా... రాధమ్మా. . . . యెల్లమంటారా? నేను సినిమా కంపెనీకి ఉల్లోచ్చేస్తాను. వొచ్చేక మిమ్మల్ని తీసు [illegible]

సీతారాం: రాధెక్కడికి?

ప్రేమారావు: తస్సారవలా, ఏంటండి బాబుగోరూ మీరుకూడా అలాగే మాట్లాడుతారు? నేనిప్పుడు యెల్తున్నదెక్కడికి? సినిమా కంపెనీకి. అవునా? యెల్లగానే యేసం దొరుకుద్ది. దొరగ్గానె సినిమా తీస్తారు. తియ్యగానే ఆ సినిమా హాల్లో ఆడుద్ది. ఆడగానే రాధమ్మగోరికి సూబించకుండా ఎలాగండీ?

సీతారాం: వోరినీ. . . . ? అదా సంగతి. . . ? బావుంది. బావుంది. అయితే రాధమ్మనేగాని, మమ్మల్ని తీసుకెళ్లవన్నమాట. . . . .?

ప్రేమారావు: ఎందుకు తీసుకెల్లను? తస్సారవలా, తప్పకుండా తీసుకెల్తాను. ఎవర్ని తీసుకెల్లే పోటికి ఆరిని తీసుకెల్తాను. కెప్టెను దొరబాబుగోరికి శాంతమ్మగోరికి బాక్సు సీట్లు, నాకూ మీకూ రాధమ్మకీ లలితమ్మగోరికీ కుసన్ సీట్లు. . .

శాంతమ్మ: ఆ, . . . సంబడం! నిండిపోయింది మవ్వెళ్లి ఆ పనేదో చూసుకురా.

ప్రేమారావు: తస్సారవలా. . . అమ్మగోరికియ్యాల నా మీద ఎంత దయొచ్చిందో? వస్తానండమ్మా. . . . వస్తాను. . . . రాధమ్మా. . యెల్లి రమ్మంటారా?

రాధ: వూ. . . .

ప్రేమారావు: వస్తాను సార్. . . . గోయింగ్ గోయింగ్. . . . [వెళ్లిపోయాడు]

సీతారాం: ఆ ఆ . . . ., బోయింగ్ బోయింగ్ . . . . [నవ్వాడు]

శాంతమ్మ: వోరి వీడిల్లు బంగారంగానూ. . . . ఎంత బాగా పాడాడు? ఎంత బాగా ఆడాడు? వీడికి తప్పకుండా వేషం దొరుకుతుంది. [వెళ్లిపోయింది]

సీతారాం: [కాస్సేపు మవునంగా కూర్చున్నాడు. రాధని చూశాడు] రాధా...., ఇప్పుడు నీ ఆరోగ్యం ఎలా వుందీ. . . . . ?

రాధ: . . . . . .

సీతారాం: ఏం రాధా. . . . నీ ఆరోగ్యం కుదురుకున్నట్టేనా. . . ? లేకపోతే చెప్పు. . . . వేరే డాక్టర్ని మారుస్తాను. . .

రాధ: నాకు డాక్టర్లూ అక్కర్లేదు. . . మందులూ అక్కర్లేదు. నా ఆరోగ్యం బాగా వుండాలని నీకు మనసారా వుందా?

సీతారాం: అదేమిటి రాధా అలా అంటావ్. . . . నీ ఆరోగ్యం కంటే నాకు కావలసిందేముంది?

రాధ: అయితే ఒకపనిచెయ్యి. . . .

సీతారాం: చెప్పు. ఏం చెయ్యమంటావు. . . .

రాధ: ఫస్ట్ యు గెటవుటాఫ్ దిస్ రూమ్. . .

సీతారాం: రాధా. . .

రాధ: అవును. వెళ్లిపో యిక్కడ్నుంచి. . .

సీతారాం: [నిట్టూర్చి] వూ. . . . సరే. . . . [వెళ్లిపోయాడు]

రాధ: [తనలో] రాజా కనిపించాడు. నా రాజా కనిపించాడు. వెళ్తాను. నన్నెలా అనుగ్రహించడో చూస్తాను? —తెర—

తొమ్మిది

స్థలం: ఒక సినిమాకంపెనీ ఆఫీసు.

[సినిమా కంపెనీ అని తెలియడానికి 'జగ్ బోగ్ సినిమా కంపెనీ' అనే బోర్డొకటి తగిలించి వుంటుంది. సింగినాథం ఒక కుర్చీమీద కూర్చున్నాడు. ఇంకా నాలుగు కుర్చీలు, నాలుగు టేబుళ్లూ వున్నాయి. ఆ టేబుళ్లమీద 'ప్రొడ్యూసరు', 'డైరెక్టరు', 'హీరో', 'హీరోయిన్' అన్న నేమ్ బోర్డులున్నాయి. ఏ గుర్తూలేని టేబుల్ దగ్గర కుర్చీలో సింగినాథం కునికిపాట్లు పడుతున్నాడు.]

ప్రేమారావు: [వచ్చాడు] అయ్యా. . . !

సింగినాథం: . . . .

ప్రేమారావు: సార్. . . .

సింగినాథం: . . . .

ప్రేమారావు: జీ. . . . .

సింగినాథం: . . . . .

ప్రేమారావు: ఏమండోయ్.....

సింగినాథం: [ఉలిక్కిపడ్డాడు] ఆ.....ఆ.... ఎవరూ.....ఎవరూ......? ప్రొడ్యూసరుగారా...? డిస్ట్రిబ్యూటరుగారా?

ప్రేమారావు: అరి తస్సారవలా......ప్రొడ్యూసరూ కాదూ...డిస్ట్రిబ్యూటరు కాదు......నేనుసార్ నే నండీ......

సింగినాథం: వో సిగరెట్టుందా?

ప్రేమారావు: లేదండీ......

సింగినాథం: ఆ.....ఎందుకొచ్చావ్......?

ప్రేమారావు: నేనండి......? నా పేరు ప్రేమారావండి.......'జగ్ బోగ్ సినిమా కంపెనీ' ఇదే నాండి......?

సింగినాథం: ఆ......అవును. చూస్తే తెలవడంలే. [తీవిగా] ఆ......ఏమిటీ నీ కథ......? పర్మిషన్ లేకుండా లోపలికి ఎలా వచ్చావ్......?

ప్రేమారావు: తస్సరవలా......అదేమిటండీ....! ఈ కంపెనీవోళ్లు నాకు కాయితం పంపించారుండి....

సింగినాథం: వో......అదా సంగతి....సినిమా కంపెనీ పెట్టుకున్నాక బోల్డన్ని పనులు.....ఏదీ సరిగ్గా జ్ఞాపకముండి చావదు. అందులోనూ రాత్రంతా స్క్రిప్టు మీద కూర్చున్నాను. నిద్ర లేక ఒకే బడలిక......ఒకే తలపోటు....

ప్రేమారావు: నాకు తెలవ కడుగుతాను...... స్క్రిప్టుమీద కూసోవడం అంత కష్టమాండి?

సింగినాథం: మరి లేకపోతే ఏమిటనుకున్నావ్....? ఈ రచయితలున్నారు చూశావ్......వీళ్లకి బొత్తిగా ప్రేక్షక జ్ఞానముండదోయ్......అచ్చం కాళిదాసులా రాస్తామంటారు....భోజరాజులాంటి ప్రేక్షకు లేరీ మనకి.....? తమ పట్టిన కుందేటికి మూడే కాళ్లని కూర్చుంటారు. చెబితే వినరు. కుందేలుకు మూడు కాళ్లనకండి......రెండు కాళ్లు అనన్నా అనకపోతే ప్రేక్షకులు చెప్పుచ్చుకుంటారయ్యా అని మేం మొత్తుకుంటాం. అబ్బే....వినిపించుకుంటేనా? వినరు. వీళ్లతో చచ్చే చావనుకో. ఇక మేము స్క్రిప్టుమీద కూర్చోవడం తప్పుతుందా?

ప్రేమారావు: తస్సారవలా......శాలా గందరగోళంగా ఉందండి. నాకు అర్థం కాలేదండీ. కోళ్లు గుడ్లుమీద కూసుంటే పిల్ల లవుతాయి. మరి మీరు ఇస్క్రిపుటుమీద కూసుంటే ఏమవుద్దీ అంట...? అయినా; మీరు కూర్చోడానికి ఇస్క్రిప్టే దొరికిందా? ఇన్ని కుర్చీలు ఖాళీగా ఉన్నాయి, ఎక్కడయినా కూసోవచ్చుకదా......?

సింగినాథం: అది కాదయ్యా మహానుభావా.... స్క్రిప్టుమీద కూర్చోవడమంటే కథని అటూయిటూ మార్చడమన్నమాట......మేము స్క్రిప్టుమీద కూర్చున్నామంటే.....ఆ కథ తనదో ఎవరిదో అసలు రచయితకే తెలియదు......అంత తెలివిగా మార్చేస్తాం ..... ఏమనుకున్నావ్ మరి......? స్క్రిప్టుమీద కూర్చోవడమంటే కుర్చీలు బెంచీల మీద కూర్చోవడమంత తేలికయిన పని కాదు.... అవన్నీ పెద్ద విషయాల్లే......నీకు తెలియవు.

ప్రేమారావు: తస్సారవలా.....యింత యిరకాటముందని నాకు తెలవదు సార్. కొత్త కదండీ.... మీ రయితే ఎన్నో సినిమాల్లో ఆరితేరినోళ్లు....

సింగినాథం: ఆ.....అవునవును. ఎన్ననుకున్నావ్... బాక్సాఫీసు బద్దలు కొట్టేసే సినిమాలు అన్నీ.... 'టెంకాయ వంకాయ'....జానపద చిత్రం, 'కుక్క దెబ్బకి చెప్పుకాటు...' సోషల్, 'హనుమంతులోరి అగచాట్లు' ఇంకా ఎన్నెన్నో వున్నాయి.

ప్రేమారావు: అరి తస్సారవలా.....వచ్చిన సినిమాలన్నీ సూస్తాను నేను......? ఈ పేర్లు ఎక్కడా విన్నట్టు లేదే......?

సింగినాథం: నీతోటి పెద్ద చావొచ్చి పడిందయ్యా. బొత్తిగా ఏం తెలియదు. ఈ సినిమాలన్నీ మేము తీశామన్నానా....? ఇవన్నీ మా దగ్గరున్న టైటిల్సు......

ప్రేమారావు: టైటిల్సా......?

సింగినాథం: అదేనయ్యా...... బొత్తిగా ఇంగ్లీషు రానట్టుందే......! టైటిల్సు అంటే పేర్లు.... సినిమా పేర్లు......

ప్రేమారావు: టైటిల్సాండి.....తస్సారవలా.... ముందు పేర్లు రెడీగా ఉంచుకున్నారన్నమాట....?

సింగినాథం: అదేమిటయ్యా అలా గంటావ్....! పేర్ల టే మాటలేమిటి? సినిమా తియ్యాలంటే డబ్బులో పనిగాని...పేర్లు పెట్టడమంటే బుర్రలో పనయ్యా....బుర్రలో పని.....ఒకోసారి ఏమవుద్దో తెలుసా? సినిమా అంతా అయిపోయాక—అదీ హాల్లో ఆడేస్తున్నాక మంచి మంచి పేర్లు తడతా వుంటాయి. ఆటిని ఆడియన్సు పెడతారనుకో.... అందుకే ముందు జాగర్త. వేలుంటే గారెప్పుడయినా వేసుకోవచ్చు. వేలు లేకపోతే గారెలా యేసుకుంటావయ్యా......ఎలా వుంది జోకు.......?

ప్రేమారావు: జోకా.....? ఏదండీ..... ఎక్కడా? [అంతా వెదికాడు]

సింగినాథం: ఇదో బుల్లోడా.....! మవ్వొట్టి యిదవమాకు. సినిమా వోళ్లంటే నీకు కొత్తగామోను. ఆళ్లు ఏడిసినట్టు మాటాడినా పక్కనున్నవోళ్లు విరగబడి నవ్వాల......తెలిసిందా....?

ప్రేమారావు: [నవ్వాడు. గట్టిగా నవ్వాడు, ఇంకా గట్టిగా నవ్వాడు.]

సింగినాథం: [బిత్తరపోయి] అదేమిటయ్యా..... ఆగాగు కడుపుబ్బి పోతుంది..!

(ప్రేమారావు: తస్సారవలా, మీరేకదరెడే చెప్పారు ఏడిసినట్లు మాట్లాడితే నవ్వాలని....

సింగినాథం: అద్గదీ...అలా వుండాలి. సినిమా వి ల్లో డం టే అలా వుండాలి. అద్సరే.... మువ్విక్కడికి ఎందుకొచ్చినట్టు? ఎవరిని చూడ్డా నికి వచ్చినట్టు.........?

ప్రేమారావు : తస్సారవలా. . . . , నాకు యాషం ఎయ్యాలని వుందండి. ఆ యాసాలిచ్చే వోరి వెవరినైనా నాసరే సూపించండి.

సింగినాథం : అలాగని నన్ను పెద్ద యిరకాటంలో పెట్టేశావే. . . . ? వేషాలు అందరూయిప్పించే వాళ్లేనయ్యో. చిన్న ఆఫీసుబోయ్ దగ్గర్నుంచి. . . . ఎగ్జిబిటరు దాకా అందరూ వేషాలిప్పిస్తూనే వుం టారు మరి. సరే. . . . , నీ అదృష్టమెలా వుందో? ముందు డైరెక్టరుగారిని కలుప్. . . . !

ప్రేమారావు : ఎక్కడండి. . . . ఆయనెక్క డండి?

సింగినాథం : ఏడ్చినట్టుగా వుంది. నీకు ఇంగిలీషు అస్సలు రానట్టుగా వుందే. . . . ?

ప్రేమారావు : మీరు సెప్పండి. నాకు నిజంగానే యింగ్లీషు రాదు.

సింగినాథం : ఇదో. . . ., ఏమయ్యా. . . .! నేనిక్కడెందుకున్నాను? నీకు ప్రయివేట్లు చెప్పడాని కయ్యా నేను కూర్చుంది? వెళ్లు వెళ్లు అలా వెళ్లి.... ఆ డైరెక్టరు అని రాసుంది చూడు. . . . అక్కడి కెళ్లు.

ప్రేమారావు : అరితస్సారవలా. . . . . మాటడి గితే అంతకోపమేమిటండీ. . . . ? ఆయన లేరండి మరి. . . . . !

సింగినాథం : అబ్బ. . . . వస్తారు కూర్చో వయ్యా. . . . . .

పద్మవ్యూహం

ప్రేమారావు : [పదిరివడి వెళ్లి అక్కడ కూర్చు న్నాడు]

[కాస్సేపు నిశ్శబ్దం]

సింగినాథం : వో సిగరెట్టుందా?

ప్రేమారావు : అలవాటు లేదండి.

సింగినాథం : ఏడ్చినట్టుగా వుంది. నీకలవాటులేక పోవచ్చు. ఇక్కడ అలవాటున్న వాళ్లు సవా లక్షమందుం టారు. వేషాలకోసం తిరుగుతున్నవాడివి. ఆ మాత్రం తెలుసుకో వద్దూ. . . . . ?

ప్రేమారావు : తస్సారవలా. . . ., నాకు తెలవ దండి. ఇకముందు అలాగే సేస్తానండి. . . .

సింగినాథం : వూఁ . . . . [పణుక్కున్నాడు] జేబులో సిగరెట్టన్నా వుండదు . . . . వేషాలు కావాలట. . . . వేషాలు. . . .

[లేచి డైరెక్టరు సీట్లో కూర్చున్నాడు. గొంతు మార్చాడు.]

ప్రేమారావు : డైరెక్టరుగారు ఎప్పుడొస్తారండి!


సింగినాథం : వూఁ. . . యారబ్బా నీ. . . .? యున్నా సమాచారం. . . .?

ప్రేమారావు : ఇప్పుడేగదాండీ, మీకు అంతా సెప్పాను?

సింగినాథం: వోహో. . . తెలుంగువాడివా. . . మీతో రొంబా కష్టమబ్బా. . . .

ప్రేమారావు : అరితస్సారవలా. . . .! ఇప్పటి దాకా సక్కని తెలుగులో మాట్లాడారు, ఇంతలో అరవాయనగా మారిపోయారు. . . . తస్సారవలా... సిత్రంగా వుందే. . . .

సింగినాథం : ఎన్నయ్యా. . . . .? ఒకే కాకిగోల సేస్తవు. . . .? పొల్లు, నీ యారు? ఎన్నా పని.?



ప్రేమారావు : తస్సారవలా. . . . నేను సెప్పాను గదండీ. . . . ?

సింగినాథం : ఇప్పుడి పొల్లయ్యా. . . . డైరెక్టరు పేశరారు. . . . ఇప్పిడి పొల్లు.

ప్రేమారావు : డైరెక్టరా? ఏరండి. . డైరెక్టరుగారు?

సింగినాథం: నిండా యెర్రిమొగంలా వుండావే. డైరెక్టరు సీట్లో యారు పొకారేది? డైరెక్టరు సీట్లో డైరెక్టరుదా వూడుస్తుడు.

ప్రేమారావు: మీరేనా డైరెక్టరుగారూ. . . .? అరి తస్సారవలా వణక్కం సార్ . . . వణక్కం.

సింగినాథం : వణక్కం. . . వణక్కం. . . .! కూసో కూసో. . . . ! వూఁ. . . . ఒరు సిగరెట్టిరికా. . . .?

ప్రేమారావు : అరి తస్సారవలా....! లేదుసార్... లేదని ఇందాకే సెప్పాను గదండీ. . . .?

సింగినాథం : అమ. . . . అమ. . .! పొల్లావు పొల్లావు. ఇప్పిడి డైరెక్టరు పేశరారూ అప్పురం పొల్లు

ప్రేమారావు : అరి తస్సారవలా. . . లేదండి. సిగరెట్టు లేదండి.

సింగినాథం : అరితస్సారవలా యారికి వేణుం, సిగరెట్టుదా వేణుం. ఇల్లే అండావ్. నల్లా యిరికి. ఇప్పిడి సొల్లు. నీ యారు. ఎన్నా కార్యం?

ప్రేమారావు : చెప్పాను గదండీ బాబూ. . . .?

సింగినాథం : అమ. . . . అమ. . . . డైరెక్టరు పేశరారూ. . . . అప్పురం సొల్లయ్యా. . . . సొల్లు. . . .

ప్రేమారావు : తస్సారవలా, అయితే చెబుతా వినండి. మీ కంపెనీనుంచి నాకు వుత్తరమొచ్చింది. నన్ను పిలిశారండి. నేను వొచ్చానండి.

సింగినాథం : అది సరే. . . ., నీ యెన్నా సెయ్య ముడియుమబ్బా. . . . ? నువ్వేం సెయ్యగల వబ్బా. . . ?

ప్రేమారావు : యాషితేస్తానండి. . . .

సింగినాథం : యేసమా? వో. . . యేషం. . . యేషం. . . .! అదయితే రొంబా సిక్కబ్బా. డిస్ట్రి బ్యూటరు, ప్రొడ్యూసరు, డైరెక్టరూ అన్నాక వరవా యిల్లే. యేషమన్నాక రొంబ కష్టమే. . . .!అదంతా మా హీరో అవరుగళు యిష్టం. అవరుగళు సెరి అన్నాక. . . . ఇంగవా. అప్పురం పాకలాం. . . .!

ప్రేమారావు : ఏరండి హీరోగారూ. . . .?

సింగినాథం : ఒరువారు. . . . ఒరువారు. అదో. అవరుగళు సీటు అది. అంగ పోయి ఒకారు.

ప్రేమారావు : సెలవండి. వొస్తాను.

[హీరో సీటు దగ్గరకెళ్లి కూర్చున్నాడు]

సింగినాథం : [వెళ్లి యథాప్రకారం తన సీట్లో కూర్చున్నాడు.]

[కొంతసేపయింది.]

ప్రేమారావు : ఎప్పుడొస్తారండి హీరోగారు.?

సింగినాథం : నీకు అంతా తొందరేలా వుందే. .! వస్తారుండవయ్యా . . . . ఇవతల సిగరెట్టన్నా లేకుండా బాధపడిపోతుంటేను. . . . హీరోగారు రావడమంటే మాటలా? అవతల మాటింగవ్వాలి. మేకప్ తీసేసుకోవాలి. వందిమాగధ శిష్యులతో రావాలి.

హీరోయిన్‌గార్ని దర్శించాలి. తీరుబడి చూసుకుని రావాలి. ఇరవయినాలుగ్గంటలూ పనేవయ్యే. నువ్వు తొందరపడిపోతుంటే ఎలా చెప్పు. . . . .?

[వెళ్లి హీరో సీట్లో కూర్చున్నాడు. గొంతు మార్చాడు.]

ప్రేమారావు : [రహస్యంగా] హీరోగారు మస్తా రేమో. . . . మీరు. . . .

సింగినాథం : [సకిలించాడు] వూ. . . ఎవరోయ్ నువు. . . .? అంత ధైర్యంగా ఎదురుబడి కూర్చున్నావ్. . . .? జర్నలిస్టువా?

ప్రేమారావు : అరితస్సారవలా. . . .? అదేంటండీ బాబోయ్. . . . .! అన్నీ తెలిసి మళ్లీ అడుగుతున్నారేంటండి బాబోయ్. . . .!

సింగినాథం : ఏమిటి నీ అగడం. . . . .? మొత్తం తెలుగు సినిమా రంగాన్నంతా గడగడలాడించే ఏకైక హీరోకి సమాధానం చెప్పవలసిన పద్ధతి అదేనా? చెంప్యి నమస్కారం. .. . పట్టు నా వొళ్ళు. . . . కట్మో నీ చేతులు చేరు. . . . భజన బృందంలో. . . . వెంప్యి తాళం. . . . .!

ప్రేమారావు : అలాగేనండి. . . . అలాగేనండి. ఏరండీ హీరోగారు. . . .?

సింగినాథం : తారాపథంలో ఏకైక హీరోగా దగద్ధగేయమానంగా వెలుగుతున్న నన్నే గుర్తించలేదా నువ్వు? ఎంత కండకావరం. . . . . చూడు విన్నేం చేస్తానో?

ప్రేమారావు: అయ్యబాబోయ్.... డైరెక్టరు మీరే.... 'హీరోగారూ.... మీరేనాండి......? అరితస్సారవలా........నమస్కారంసార్.....నమస్కారం. నీ పాద పంకజములకు నిత్య జయమంగళం.... [తాళం వేసినట్టు అభినయించాడు.]

సింగినాథం: ఆ...., నమస్కారం. చెప్పు, ఎవరు నువ్వు......? ఏం కావాలి?

ప్రేమారావు: మళ్లీ చెప్పాలంటారా..?

సింగినాథం: [కోపంగా] వూఁ.........

ప్రేమారావు: నా పేరు ప్రేమారావండి. యాసంకోసం వచ్చానుండీ. యాసం కావాలండి. పిక్చరులో యాసానికి మీ పర్మిషన్ కావాలండి....

సింగినాథం: ఏం వేషం వేస్తావ్.......?

ప్రేమారావు: ఏవేషమయినా సరేనండి. తెర మీద నాబొమ్మ కనిపిస్తే చాలండి.

సింగినాథం: ఛూ... హూ......! సిగరెట్టుందా?

ప్రేమారావు: తస్సారవలా......, మళ్లీ అదే మాటా? లేదండి....., సిగరెట్టు అలవాటు లేదండి.

సింగినాథం: లేదూ.....సిగరెట్టు లేదూ..... ఒక్క సిగరెట్టు లేదూ....? పోనీ బీడీముక్కుందా?

ప్రేమారావు: లేదండీ. అదసలే లేదండి.

సింగినాథం: ఫూల్.....! ఒక్క బీడీముక్క కూడా లేదట.....! వెధవ బీడీముక్క! ఒక్క బీడీముక్కకి ముఖం ' చూసుకున్నావు...! హు...... నీకింకేం వేషం దొరుకుతుందయ్యా.......? బీడీ ముక్కయినా లేకుండా వేషంకోసం ఎలావచ్చావ్? ఏ ముఖం పెట్టుకుని వచ్చావ్....? అయ్యయ్యో.... నిన్ను చూస్తూంటేనే నాకు సిగ్గేస్తోంది. ఇంత అవమానం జరిగింది. నేనెలా భరించుకోను? ఇది తెలిస్తే ప్రజలేమను కుంటారు? పత్రికలేమను కుంటుంది? ఈ సంఘానికి నేనేమని సమాధానం చెప్పను.......?కటకటా.....!

ప్రేమారావు: బాబూ...., హీరో బాబుగోరూ..

సింగినాథం: [తేరుకుని] ఆ.....ఆ...., ఏమిటన్నావ్......? బీడీ ముక్క కదూ లేదన్నావ్...? [దిగులుగా] పోనియ్..... పోనియ్....పోతే పోనియ్ విచారించకు....గత జల సేతుబంధనం....ఆ...నువు వేషం కోసం వచ్చావన్నావుకదూ.......?

ప్రేమారావు: సిత్తమండి.

సింగినాథం: ఏం వేషం వేస్తానన్నావ్..?

ప్రేమారావు: ఏ వేషమయినా సరేనండి.....

సింగినాథం: వోహో....అయితే కష్టమేనే....! ఏవేషం బడితే ఆవేషం వెయ్యడానికి తన దగ్గిరో కాండిడేటు వున్నట్టు నిన్న రాత్రి హీరోయిన్ గారు చెప్పారు. ఆమె మాట తీసెయ్యడం నా తరమా, ప్రొడ్యూసరు తరమా?డిస్ట్రిబ్యూటరు తరమా? వెళ్లు. ఆమెని ఆశ్రయించు. శుభం గల్గుతుంది.

ప్రేమారావు: సరేనండి...ఆమె గోరు ఎక్కడుంటారండీ?

సింగినాథం: వస్తారోస్తారు......అదోఆమెగారి సీటు. అక్కడికి వెళ్లి ఆమెగారు వచ్చేవరకూ వుండు.

ప్రేమారావు: సరేనండి. సెలవండి.

[హీరోయిన్ అని రాసున్న సీటు దగ్గరికివెళ్లి కూర్చున్నాడు. సింగినాథం తన యథాస్థానానికి వచ్చి కూర్చున్నాడు.]

[కొంత సేపయింది]

సింగినాథం: [మామూలుగా] ఏమోయ్..నువు హీరోయిన్‌గారిని కలవడానికి వచ్చినట్టున్నావ్.....? ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొచ్చావా?

ప్రేమారావు: అయింటుమెంటెందుకండి? హీరోయినుగోర్ని కలవాలంటే అయింటుమెంటు తెచ్చుకోవాలాండి? తస్సారవలా నాకిదంతా తెలిసేదెలా......?

సింగినాథం: అయితేనేం కాదయ్యా... అపాయింటుమెంటు..

ప్రేమారావు: అంటే......?

సింగినాథం: అదీ తెలీదూ.....? ఎప్పుడు కలవాలో? ఎక్కడ కలవాలో? ఎలా కలవాలో? ముందుగా హీరోయిన్‌గారితో మాట్లాడుకున్నావా అని? ఆమెకి బోల్డంత బిజీ.... నువ్వు టైము తీసుకోకపోతే ఎలా?

ప్రేమారావు: తస్సారవలా....., ఇంతవరకు ఆమె గోర్ని సూడనన్నా సూడలేదు. ఇయ్యన్నీ తెలుసుకునేదెలాగండీ?

సింగినాథం: అయితే ఎలా? ఆమెకి యిరవై నాలుగ్గంటలూ షూటింగే. బాగా అలిసిపోయుంటారు. యింకా నీతో కులాసాగా కబుర్లు చెప్పడానికి టైమెక్కడుంటుంది?

ప్రేమారావు: అయితే హీరోయిన్‌గార్ని కలవడానికి కుదర్దంటారా? యిప్పుడిక్కడికిరారంటారా?

సింగినాథం: ఏమో ఎవరు చెప్పగలరు? నీమీద దయతలిస్తే— నీ అదృష్టం బాగుంటే రావూ రావొచ్చు.


[వెళ్లి హీరోయిన్ సీట్లో కూర్చున్నాడు. గొంతు మార్చాడు.]

బుల్లోడా..... వో సిగరెట్టుందా?

ప్రేమారావు: అరి తస్సారవలా....! మళ్లీ అదే పాట. నాదగ్గర సిగరెట్టు లేదండీ బాబూ......! నాకు అలవాటు లేదండీ. ఇంక అలవాటు నేను కుంటానండీ. వొట్టు... మీమీదొట్టు.. మన డైరెక్టరు గారిమీదొట్టు. మన హీరోగారి మీదొట్టు. బాబుగోరూ.... మరి... మన హీరోయిన్‌గారు ఎంతసేపటికి వస్తారంటారు?

సింగినాథం:— ఎవరు నువ్వు బుల్లోడా? ఏం పని మీదొచ్చినావు? డిస్ట్రిబ్యూటరు గోరు నీకేమవుతారు....? ప్రొడ్యూసరు తమ్ముడివా?

ప్రేమారావు: బాబోయ్..... మళ్లీ అడుగు



తున్నారు. తస్సారవలా, మళ్లీ అడుగుతున్నారు. ఇదెక్కడి అన్యాయమండీ బాబో........!

సింగినాథం: ఏంది బుల్లోడో! నీకు బొత్తిగా లోకజ్ఞానం లేనట్టుగా వుందే? హీరోయినుగారు అడుగుతుంటే సమాధానం సెప్పడానికే పోయిదయి పోతున్నావే..........?

ప్రేమారావు : హీరోయిన్‌గారా? [ఆశ్చర్య పోతాడు.]

సింగినాథం: అవునూ......!

ప్రేమారావు: [వులిక్కి పడ్డాడు.] అయ్య బాబోయ్. మీరే హీరోయిన్‌గారా? తస్సారవలా! డైరెక్టరుగారూ మీరే....హీరోగారూ మీరే...చివరికి హీరోయిన్‌గారు కూడా మీరేనా? అమ్మ బాబోయ్ నమస్కారం సార్ నమస్కారం....కాదు కాదు..నమస్కారమమ్మా నమస్కారం....

సింగినాథం: వూఁ...... అలా కూకో. ఏందీ పని? ఈడకెందుకొచ్చినావు......? సూత్తుంటే దుడ్డున్నట్టు లేదే......?

ప్రేమారావు: నాపేరు ప్రేమారావండి. మీ కంపెనీ నుంచి వుత్తరమొచ్చిందండి. నన్ను రమ్మన్నారండి. నేను వచ్చానండి. యాసం కావాలండి. ఏ యాసం పడితే ఆయాసం యేస్తానండి. మీరు కాస్త దయుంచి నన్ను రికమెండేసనం సెయ్యాలి. ఏ యాసం బడితే ఆ యాసం యేసే యాసం మీదగ్గరుందంట. అది నాకే యిప్పించాలి.

సింగినాథం: కుర్రాడివి సూత్తే బాగానే వుండావు. సెబాసు. నువు సెప్పే వుసూడు. అలాంటి యాసానికి నాదగ్గరోడుండాడు. అయినా నువ్వెంత బాగా యేత్తావో.....సూద్దాంలే.

ప్రేమారావు: హమ్మయ్య. మళ్లీ మీ దరిశనం సేసుకోమంటారా?

సింగినాథం: ఆ.... కాలీ సూసుకుని అప్పుడప్పుడు సేసుకుంటూనే వుండు. ఆ. సూడు బుల్లోడా.. నువ్వెళ్లేప్పుడు అక్కడ సింగినాథంగోరని వుంటారు. ఆయన్ని సూసెల్లు. శానా మంచోడులే. పాపం!

పద్మవ్యూహం

ప్రేమారావు: మంచిదండి...... సెలవండి... [లేచాడు.]

[సింగినాథం వెళ్లి యదాస్థానంలో కూర్చున్నాడు]

బాబూ.....సింగినాథంగోరంట ఎక్కడుంటారండి.....?

సింగినాథం: [వినిపించుకోడు.]

ప్రేమారావు: మిమ్మల్నే బాబూ.....సింగినాథంగోరో జీలక్రరగోరో వుంటారంట. ఆయన ఎక్కడుంటారండి......

సింగినాథం: అబ్బబ్బా....ఏమిటయ్యా నీగోల...?

ప్రేమారావు: సింగినాథంగోరుండేది ఇక్కడేనాండి?

సింగిగానాథం: వో సిగరెట్టుందా?

ప్రేమారావు: అరి తస్సారవలా..... లేదండి బాబూ లేదు. ఎన్నిసార్లు సెప్పాలండీ లేదని......? నాదగ్గర సిగరెట్టు లేదు. అలవాటు లేదు. వుండండి.......కొనుక్కొనయినా తెచ్చిస్తా... [బయటికి వెళ్లి సిగరెట్టు అగ్గిపెట్టి తెచ్చిచ్చాడు].

సింగినాథం: [సిగరెట్టుని అమృతంలా అందుకుని అగ్గిపెట్టి తీసి వెలిగించి ఆత్రంగా గుప్పు గుప్పుమని పించాడు.]


ప్రేమారావు: తస్సారవలా..ఇప్పుడయినా సెప్పండి సింగినాథంగోరంట, ఎక్కడుంటారు ?

సింగినాథం: నేనే నయ్యా....సింగినాథాన్ని చెప్పు ఏం కావాలి?

ప్రేమారావు: అరి తస్సారవలా.....' డైరెక్టరుగారూ మీరే, హీరోగారూ మీరే, హీరోయిన్‌గారూ మీరే. సింగినాథంగోరూ మీరే.. అన్నీ మీరేనా? అబ్బ..... ఎంత గొప్పోళ్లండీ మీరు?

సింగినాథం: చెప్పు ఏం కావాలి?

ప్రేమారావు: మళ్లీ చెప్పక తప్పదంటారా? సెప్పలేక సచ్చిపోతున్నా. సరే, తప్పుతుందా? యాసం మాట దేవుడెరుగు డయిలాగులనా



ప్రైవేట్ కంపెనీ మేనేజర్...

పోరు తిరుగుతాయి. బాబూ.....సింగినాథంబాబూ. సెబుతున్నా యినండి. నాపేరు ప్రేమారావు. మీకంపెనీ వోళ్లు పిలిశారు. నేను వొచ్చాను. యాసం కావాలండి....యాసం!

సింగినాథం: వోహో....వేషమా? వేషం వెయ్యడానికి నీదగ్గరేముంది?

ప్రేమారావు: తస్సారవలా..... టాలెంటుందండి.. బోల్డంత టాలెంటుంది. సెప్పండి, ఏదన్నా నటించి సూబిచ్చమంటారా?

సింగినాథం: వొద్దొద్దు. అలాంటి పనేమీ చెయ్యకు. అదేమీ వేషానికి క్వాలిఫికేషను కాదు.

ప్రేమారావు: మరేం కావాలి.?

సింగినాథం: ధనమే ప్రపంచలీల.. ధనమూలం ఇదం జగత్తు ...డబ్బు....' మనీ..... అది నీదగ్గరుందా?

ప్రేమారావు: తస్సారవలా.....మీరు నాతో పరాశక మాడుతున్నారు. యాసానికూడా డబ్బు కావాలేంటండి? డబ్బు ప్రొడ్యూసరుగారు కదాండి పెట్టుకుంటారు?

సింగినాథం: ఆ ..అది తెలుసుకదా నీకు? డబ్బు ప్రొడ్యూసరుగారు పెట్టుకుంటారని తెలుసుకున్నావ్ చాలు. చూడు నాయనా, అదిగో ప్రొడ్యూసరుగారి సీటు ఖాళీగా వుంది. అందులో నువు కూర్చో గలవా? నువు అందులో కూర్చో గల్గితే—సినిమా తీసే వాళ్లం మేము. అందులో నువ్వే హీరోవి. నువ్వే డైరెక్టరువు.... నువ్వే రచయితవి. హీరోయిన్ వేషం కూడా నువ్వే వేసేస్తానన్నా అభ్యంతరం లేదు. ఇప్పుడు చెప్పు...ఆ క్వాలిఫికేషన్ నీకుందా?

ప్రేమారావు: లేదు సార్.....లేదు.

సింగినాథం: అయితే నీకిక్కడ వేషమూ లేదు.

ప్రేదిూరావు: తస్సారవలా.......,అలాంటప్పుడు నన్ను పిలవడమెందుకండీ....?

సింగినాథం: అదీ, అలా... కమ్‌టుది పాయింట్. మేము నిన్ను పిలిచాం. అసలయ్యా పిలిచాం. ఎన్నో బంగారు పిచ్చికలు వేషంకోసం ఎగిరొస్తుంటాయి. అలాంటి పిచ్చుకొకటి మా వుచ్చులో తగిల్తే చాలు. అలా తగిలే వరకూ....ఇలా పిలుస్తానే వుంటాం......అలా వస్తానే వుంటారు. ఇక్కడ ఆఫీసు పెట్టి కూర్చున్నదెందుకనుకుంటున్నావ్.

ప్రేమారావు: పిట్టల్ని పట్టుకోడానికా? సినిమాలు తియ్యడానికి కాదూ........?

సింగినాథం: ఎందుకాదయ్యా. అవును, సినిమాలు తియ్యడానికే ఏదీ, నీదగ్గర పౌరుషముంటే డబ్బుతే ... ఆ సీట్లో కూర్చో. తీసి పారెద్దాం...... 'టెంకాయ వంకాయ!...' 'కుక్కదెబ్బకు చెప్పు కాటు' 'హనుమంతుగోరి అగచాట్లు' 'దెబ్బకి దెయ్యం' 'గూబకి గుయ్యం'...


ప్రేమారావు: లేదు సార్. ..తస్సారవలా...నాకా శక్తి లేదు సార్....వస్తాను సార్... సెలవ్... [వెళ్లిపోయాడు.]

సింగినాథం: ఎక్కడో వెర్రిబాగులాడులా వున్నాడు . .! పూర్ క్రీచర్.....!


[మళ్లీ నిద్రలోకి జారుకున్నాడు.]

—(తెర)—

(ఇంకా ఉంది)




మీ శరీరానికి 23 "ఆహారాలు" ముఖ్యము



పాలలో 9 ఉన్నాయి

కాంప్లాన్‌లో మొత్తం 23 ఉన్నాయి

(ప్రోటీన్, విటమిన్, ఖనిజాంతో కలిపి)



ఒక కప్పు కాంప్లాన్‌లో సంపూర్ణ, సంతులిత ఆహారము ఉంది మీకు కావలసినంత చక్కెర, మీకు ఇష్టమైన ఇతర ఫ్లేవరింగ్ పదార్థము—కాఫీ, కోకో, వనిల్లా, తేపర్ మొదలైనవి—కలుపుకొని త్రాగండి. (అయితే, నారింజ లేక నిమ్మరసముతో మాత్రము త్రాగకూడదు.)

కాంప్లాన్ అవసరము ఎందు కంటే చూచుటకు సమృద్ధిముగ ఉన్న ఆహారములలో కూడ ఒకటి లేక ఇంకా ఎక్కువ ముఖ్యమైన పదార్థములు లోపించవచ్చును. అతి శ్రేష్ఠమైన సహజాహారమూ, పాలు, కూడా లోపపూరణము చేయజాలదు. ఒక్క కాంప్లాన్‌లో మాత్రమే 23 ప్రాణాధారమైన 'ఆహార' పదార్థములు ఉన్నాయి.

పెరిగే పిల్లలకు, వయిలో ఉన్న పెద్దవారికి, గర్భిణి లేక పాలిచ్చు స్త్రీలకు, వయస్సు పెళ్ళినవారికి, బలహీనులకు కాంప్లాన్ చాలా అవసరము.

కాంప్లాన్‌లో ఉన్న 23 పోషక పదార్థములు—అవి మీకు ఏవిధంగా సహాయపడతాయి

ప్రోటీన్ శరీరాన్ని తయారు చేయుటకు, మరమ్మతు చేయుటకు.
లిపిడ్స్ శక్తికి ఏకాగ్ర మూలము.
కార్బోహైడ్రేట్స్ శరీరము చురుకుగ పనిచేయు నిమిత్తము.
కాల్షియమ్ ఆరోగ్యమైన పళ్ళ, ఎముకల వృద్ధికి.
ఫాస్ఫరస్ శరీరములో ద్రవములకు, ఎముకలకు, పళ్ళకు అవసరము.
సోడియమ్ సహజ రక్త ప్రతిక్రియ నిర్వహించుటకు.
క్లోరైడ్ (ఉప్పు రూపములో) కండరములు పనిచేయుటకు ముఖ్యముగా తిమురులను అరికట్టుతుంది.
పొటాషియమ్ దీని లోపమువలన మానసిక ఉదాసీనత, కండరముల బలహీనత కలుగుతుంది.
ఐయర్న్ (ఇనుము) ఆరోగ్యవంతమైన రక్తము కొరకు.
అయొడిన్ థైరాయిడ్ సక్రమముగా పనిచేయుటకు అవసరము. దీనిలోపమువలనే బరువుకు సంబంధించిన సమస్యలు కలుగుతాయి; గొంతుమీద పెద్దకాయ లేస్తుంది (గాయిటర్)
విటమిన్ ఏ కళ్ళకు, ఇంకా 'పెదవులనుండి' గర్భము వరకు అవయవములను కప్పిన పొరకు, ఆరోగ్యంగ ఉంచుతుంది.
విటమిన్ బి1 పెరుగుదలకు, మంచి జీర్ణమునకు, [illegible] అరికట్టుతుంది.
రిబోఫ్లావిన్ నోరు, నాలుక, కళ్ళు—ఇవి [illegible] ఆరోగ్యంగా ఉంచుతుంది.
నికోటినమైడ్ చర్మమును ఆరోగ్యంగ, కళకళ లాడుతూ ఉంచుతుంది.
కాల్షియమ్, పాంథోథినేట్ నరములకు, కండరములకు ఆరోగ్యంగ బలంగా ఉంచుతాయి.
కోలిన్ కార్యము ఆరోగ్యంగ పనిచేయుటకు ఇది అవసరము.
పైరిడాక్సిన్ బి6 కండరములను సరిచేస్తుంది.
విటమిన్ బి12 అనీమియా (రక్తము తగ్గుట)ను అరికట్టుతుంది.
ఫోలిక్ ఆసిడ్ క్రొత్త రక్తకణములను తయారు చేయుటలో ఉపయోగపడుతుంది.
విటమిన్ సి శరీరములో రోగసంక్రమణను అరికట్టే శక్తిని పెంపొందిస్తుంది. స్కర్వి (అనగా రక్తస్రావం)ని అరికట్టుతుంది.
విటమిన్ డి బలమైన ఎముకలకు, పళ్ళకు.
విటమిన్ ఇ [illegible] సంబంధ కార్యములకు.
విటమిన్ కె [illegible] గడ్డలు కట్టుటకు తోడ్పడుతుంది.
ట్రేస్ ఎలిమెంట్స్ శరీరము [illegible] ఆరోగ్యంగ పనిచేయుటకు ఇవి ముఖ్యము.

గ్లాక్సో
రిసెర్చి యొక్క
ప్రపంచ-వ్యాప్త ఉత్పత్తి



కాంప్లాన్® — అనగా సంపూర్ణ ఆహారము

ఆహార లోపములనుండి మిమ్ములను కాపాడుతుంది.

జపాన్ యాత్రలో హాస్యం పాత్ర

జపాన్ను ఆకర్షించిన తెలుగు పంచె

తెలుగు తెర లారెల్ అండ్ హార్డీలుగా వెలుగొందుతున్న పద్మనాభం, రాజబాబులు యీ మధ్య భూతల స్వర్గాన్ని చూచి వచ్చారుగా. 'భూతలస్వర్గం యీజ్ నతింగ్ బట్ 'x—పో 70' అన్నాడు రాజబాబు. జపాన్‌వాళ్ళు మంత్రా



పద్మనాభం

లతో యంత్రాలు తయారు చేస్తారా అనిపిస్తుందన్నాడు పద్మనాభం అక్కడి మెకనైజేషన్ను చూచి. ఒకరోజు మన హాస్యనటులిద్దరూ పంచెలుకట్టి ఎక్స్‌పోకి వెళ్ళారట. ఏయ్ 'హిందో...హిందో' అని జపాన్‌వాళ్ళు చుట్టుముట్టి పంచె కేసి; దాని మడతకేసి వింతగా చూసేవాళ్ళట. అక్కడికి చేరువన వచ్చిన అమెరికన్లు 'పూర్—వెరీ పూర్'అని వెక్కిరించారట.

దోసకాయకు నోచుకోలేని దర్జారాయుళ్లు

ఎక్స్‌పోలో మమ్మల్ని గిలిగింతలు పెట్టిన అంశాలు మూడు అన్నారు మన లారెల్ హార్డీలు. ఒకరోజు దోసకాయ ముక్కమీద మోజుపడ్డాం. అంగడికెళ్ళి దర్జాగా దోసకాయ ముక్కతీసి తిరా నోట్లో పెట్టుకోబోతూ 'ఆ ముక్క ఖరీదు ఎంత ?' అని అడిగాం. పదున్నర రూపాయలు అన్నాడు. అమ్మ బాబోయ్, అని వచ్చేసాం. ప్రక్కకొట్లో అరటి పండ్లను చూచి తిన బుద్దేసింది. ఒక పండు ఖరీదు రెండు రూపాయలు అన్నాడు. మనవూర్లో డజను తినొచ్చుగా అని సరిపెట్టుకున్నాం. మరొకటి స్టీంబాత్. దేవేంద్రలోకంలో అప్సరసలమధ్యవున్నామా అన్నంత ఫీలింగ్ 'ఆ బాత్'లో యేర్పడింది.

నాగేష్ వూడిపడ్డాడా !

ఒకరోజు మినీ ట్రెయిన్‌లో వెళ్తున్నాం. మా కెదురుగా నాగేష్‌ను చూచి ఆశ్చర్యపోయాం. మనవాడెప్పుడు వూడిపడ్డా డనుకున్నాము. కానీ అతడు మన నాగేష్‌కాదు—జపాన్ నాగేష్ అని నోరు కదిలించడంతో తేలిపోయింది. వాడు మాతో జపాన్‌లో అరగంట దంచేసాడు.

ఆమ్లెట్ ప్రియులు

మనం ఒకసారి నమస్కారం పెడితే, జపాన్ ప్రజలు రెండుసార్లు వంగి వంగి ప్రతినమస్కారం చేస్తారు. అందుకే అక్కడివాళ్ళలో చాలామందికి గూని వస్తుంది. కొందరు మాదగ్గరకొచ్చి 'మీరేనా హిందోరిచ్చ్' అని అడిగేవాళ్ళు. 'నో. నో. మాకంటె గొప్పవాళ్ళు, డబ్బున్నవాళ్ళు వున్నారు. బట్ వాళ్ళు డబ్బును ఖర్చు పెట్టలేనివాళ్ళు' అన్నాం. అక్కడ మన హాస్యనటద్వయాన్ని యెవ్వరూ నటులని గుర్తుపట్టలేదు. ఎప్పుడూ మనల్ని నవ్వించే వీళ్ళను అక్కడ నవ్వుల్లో ముంచెత్తారు అక్కడి వనితామణులు. మేము ఎక్కువగా తిన్నది 'కామగొయాగే' అన్నాడు రాజబాబు అంటే ఆమ్లెట్ అట! అక్కడి వాళ్ళు 'నత్తగుల్లల్ని పాములు కప్పలను మనాయాసంగా తినడమే ఆశ్చర్యం' అన్నారు.

అనస్టీ వాళ్ళ సొత్తు

ఒకరోజు సర్వెంటును టెస్టు చేద్దామని హోటల్ గదిలో కొంత డబ్బును పెట్టి తాళంవెయ్యి వాడి కిచ్చి వెళ్ళాం. మేము తిరిగి వచ్చి చూసేసరికి మా డబ్బు చెక్కుచెదరకుండా వుండింది: వాళ్ళు అనస్ట్ పీపుల్ అని మనం తెలుసుకోవాలి. మనుష్యుల్లాగే యంత్రాలు కూడా, అనస్ట్‌గానే వుంటాయనడానికి మరొక వుదాహరణను చెప్పాడు రాజబాబు. 'ఒకే యంత్రం దగ్గరికెళ్ళి నూరు పెన్సు వేసి, 70 పెన్సు టిక్కెట్టుకోసం బటన్ నొక్కాం. టిక్కెట్టు+30 పెన్సు వచ్చింది.' అదే మెషిన్‌లో 50 పెన్సువేసి, 70 పెన్సు టిక్కెట్టుకోసం బటన్ నొక్కాను. నా 50 నాకు తిరిగి వచ్చింది, టిక్కెట్టు రాలేదు. 'హ్యట్స్ అఫ్ టు దేర్ మాడస్టీ' అనుకున్నాం.

ఆపిల్ అమ్మాయి

జపాన్ ప్రయాణీకుల విడిదిలో మాకు 'సుజికోవా' అనెడి ఆపిల్‌లాంటి అమ్మాయితో పరిచయం యేర్పడింది. ఆమె మాతో 'హిందో'కు వస్తానంది. మరోసారి వద్దువులే అని సర్దుకున్నాం. 'ఇక్కడ వెతికినా మంచి మనుష్యులు దొరకరు. అక్కడ గాలించినా బిచ్చగాళ్ళు కనిపించరు.' అదీ మనకీ వాళ్ళకి వున్నతేడా అన్నారు.

—శ్రీనివాస్ ●



రాజబాబు


క్రొత్త మర్ఫీ ముసాఫిర్ 400
MED
SW3
SW1
SW2
SUPER TRANSISTOR
రు. 293*
మర్ఫీ ముసాఫిర్ ఘనతను
గురించి ఏం చెప్పాలి!
ముసాఫిర్ 400 రూపంలో
ఇప్పుడు 4 బ్యాండ్‌లలో
లభిస్తోంది.
1
2
3
4
NAS 365

సినిమా హాస్యోక్తులు

దోసకాయముక్క ఏడున్నరా ?

మన హాస్య నటులు శ్రీయుతులు పద్మనాభం, రాజబాబు యిటీవల జపాను వెళ్లినప్పుడు—అక్కడ ఒకచోట రోడ్డు మీద ఆగారు. 'మన విజిటబుల్స్‌లా వున్నాయి రాజా! తిందాం పద !' అంటూ పద్మనాభం ఒక బండి దగ్గరకు దారితీశారు. ఒక దోసకాయ ముక్క కోసి యివ్వమన్నారు పద్మనాభం. 'అబ్బ, మనదేశపు తిండి. ప్రాణం లేచివచ్చినట్టుగా వుంది.' అంటూ ఆయన దోసకాయ ముక్క కొరుకుతూ 'ఎంత?' అని అడిగారు అమ్మేవాణ్ణి. 'మూడు వందల యెన్‌లు' అన్నాడు వాడు. అంటే ఒక అమెరికన్ డాలర్‌తో సమానం. పద్మనాభం గతుక్కుమని 'ఏమిటీ, ఏడున్నరా, యీ దోసకాయ ముక్క ఏడున్నరా ?' అని తింటున్నదల్లా అక్కడే పారేశారు. ఈలోగా రాజబాబుకి అనుమానం వచ్చి 'అయితే, యీ అరటి పండు ఎంత?' అడిగాడు. రెండు రూపాయలు చెప్పాడు అమ్మేవాడు. రాజబాబు అదిరిపోయి 'అమ్మో, అయిపోయాం అన్నయ్యో! అసలే ఎక్స్చేంజి తక్కువై చస్తుంటే యీ రేట్లేమిటి ?' అంటు పరుగెత్తాడు.

తాడితన్నేవాడిని ...

హిందీ చలనచిత్రసీమలో పలురకాల భూమికలు ధరించి కారెక్టర్ యాక్ట్రెస్‌గా పేరుగాంచిన ఒక మధ్య వయస్కురాలైన నటి — మద్రాసులో తీస్తున్న హిందీ చిత్రంలో నటించటానికి వచ్చింది. అదే స్టూడియోలో తెలుగు చిత్రంలో నటిస్తున్న ఒక 'సరదా' నటుడు ఆమెకి పరిచయం చేయబడ్డాడు. అతను తన ప్రతిభను ఆమెకి తెలియజెయ్యాలని 'నేనింతవరకు 200 చిత్రాల్లో నటించాను!' అన్నాడు. ఆవిడ తేలిగ్గా నవ్వేసి 'వోస్, అంతేనా! నేను 375 చిత్రాల్లో నటించాను. నువ్వు టాకీల కాలంనుంచే ఉన్నట్టున్నావు. నేను మూకీల కాలం నుంచీ ఉన్నాను నాయనా!' అన్నది.



ఫాదర్ ఆఫ్ ది ఫిల్మిండస్ట్రీ

దాదా సాహెబ్ ఫాల్కే శతజయంత్యుత్సవ సందర్భంగా ఒక పత్రికకు ఒక ప్రకటన యివ్వవలసి వచ్చింది. ఒక దర్శక నిర్మాత పబ్లిసిటీ ఆర్టిస్టు దగ్గరకు వచ్చి 'చలనచిత్ర పితాకు నమోవాక్కులు' అని ఆ డిజైను మీద రాయమన్నారు. అక్కడొక ఫిలిం జర్నలిస్టు ఆ సమయానికి ఉన్నాడు. 'చలనచిత్ర పితా' అనే మాట బాగుండలేదు. పితామహుడు అని రాయించండి' అన్నాడు.

ఆ దర్శక నిర్మాత 'పితామహుడు అంటే తాతోయ్. తండ్రి అని అర్థం రావాలి. ఫాదర్ ఆఫ్ ది నేషన్ లాగ, ఫాదర్ ఆఫ్ ది ఫిల్మిం డస్ట్రీ.' అన్నారు. అందుకా జర్నలిస్టు చమత్కారంగా 'పితామహుడు అంటే తాత అని మీకెవరు అర్థం చెప్పారు సార్, మూలపురుషుడు!' అన్నాడు. దానికాయన ముందు గుడ్లురిమి, తర్వాత తబ్బిబ్బయి 'హోరి నీ...' అని— ఆ ఆర్టిస్టుతో 'సరే, అలాగే రాయండి!' అన్నాడు.



డబ్బా కాఫీ

ఓ సారి వీనస్ స్టూడియోలో మధ్యాహ్నము మూడు గంటల ప్రాంతాల సెట్టు బయట కూచుని ఉన్నపుడు 'ఇండియా కాఫీ' అతను సైకిలుకు కట్టుకు వచ్చాడు. మాతో మాటాడుతున్న ఒక నాయకి 'డబ్బా కాఫీ వచ్చింది' అని మా వేపు చూసి 'ఈ కాఫీ బాగుంటుందా ?' అని అడిగింది. 'చెప్పారుగా, డబ్బా కాఫీ అని. ఆదే దాని స్టాండర్డ్. ఓ కప్పు తెప్పించమంటారా?' అన్నాడు ప్రొడక్షన్ మానేజరు. ఇంకేముందీ, ఆ నటి మొహం ఎర్రబడింది. విసురుగా లేచి వెళ్ళి పోయింది.

రాజబాబు చెప్పిన హాస్య సూక్తులు

ఏ పాపం ఎరక్కపోయినా అనవసరంగా పాపం దెబ్బలు తినేవి: తబలా, మద్దెల, రోలు.

మనం ఎంతో ప్రేమతో చూసుకునే కుక్కపిల్ల బయటకు వెళ్లినా మళ్లీ మన మీద యిష్టం పోక — ఎలా తిరిగి వచ్చేస్తుందో, అలా కొందరు నిర్మాతలు యిచ్చిన చెక్కులు బాంకినుంచి తిరిగి వచ్చేస్తూ ఉంటాయి.

—మోహన్‌కుమార్ ●



Pond's
Dreamflower talc
Dreamflower talc



జ రి గి న క థ

అనూరాధ తల్లి అన్నపూర్ణమ్మ. తమ్ముడు డా. అన్నపూర్ణమ్మ కన్నబిడ్డలా చదువుకోసం వింతో కష్టపడుతూవుంటుంది. ఒకనాడు అనూరాధ డాన్సు చూసి బహుమతినీయడానికి అగంతుకుడుగా వచ్చి డా. హరికృష్ణ పరిచయమవుతాడు. ఇంతలో మద్రాసులో ఒక నాటక సమాజం వారి పిలుపుతో నాట్యప్రదర్శన యివ్వటానికి మద్రాసు బయలుదేరుతుంది. స్టేషనులో హరికృష్ణ కలుసుకుని మద్రాసుకు ఆమెను తీసుకెళ్తాడు. హరికృష్ణ ఆమెని ఆకర్షించాడు. శారద గురించి తెలుసుకోవాలని ఆమెకి ఆసక్తి కలిగింది. శారదకీ తనకీ వున్న సంబంధాన్ని ఉత్తరం ద్వారా ఆమెకి తెలియపర్చాడు హరికృష్ణ. దానితో శారద అనూరాధకి మరింత సన్నిహితురాలవుతుంది హరికృష్ణకి రేయింబవళ్ళు పరిచర్యలు చేస్తున్న అనురాధపై అయినవాళ్ళు అభాండాలు వేస్తారు. ఆస్తికోసం హరికృష్ణకి పిచ్చెక్కిందనే వార్తనికూడా పృష్టిస్తారు బంధువులు.

8

అనూరాధ వెంటనే లోనికివెళ్ళి హరికృష్ణ వ్రాసుకున్న డైరీ తెచ్చి ప్లీడరు కందించింది. ఆయన రామనాథంగారి చేతిలో వుంచాడు రెండు మూడు పేజీలు చూసి.

చదువుతూన్న రామనాథంగారి ముఖం వింత వింత రంగుల్ని సంతరించుకుంటోంది. ఒక్కొక్క పేజీ తిరుగుతోంది. ఆయన కంఠాన ఏవో భావాలు పైకీ క్రిందికీ దిగుతున్నాయి. పూర్తి అయ్యే సరికి పల్లగా మాడిపోయిందా పెద్దమనిషి ముఖం. విసురుగా ఎదుట వున్న బల్లమీద వేశాడా డైరీని.

'ఇదంతా వూహాలోకం! ఆ అనూరాధని నువ్వేనని ఎలా చెప్పగలవు?' మరో మలుపు తిరిగిందాతని వాదం.

'ఆయన బహూకరించిన కృష్ణ విగ్రహం చూపించమంటారా?'

'అంటారా ఏమిటి? చూపించవలసిందే! ఆస్తికోసం యీ రోజుల్లో ఎన్నో వింతలు జరుగుతున్నాయి.'

'ఆ మాట అనవలసింది నేను రామనాథంగారూ! మీరు లెక్క లేకుండా డాక్టరిగారి డబ్బు ఖర్చుచేసివేశారు—ఆ! ఆగండి! కోపంవచ్చినా ప్రయోజనం ఏమీలేదు. ఇదిగో!...'

అరోక్తిలోనే ఆయనలోని ఆగ్రహం తారాజువ్వలా లేచింది.

'ఎన్నివేలు తీసుకున్నానో కొంచెం చెప్పమ్మా!'

'ఇదిగో! చూడండి!' ప్లీడరుగారికి అందించింది మరో డైరీని.

ఆయన డైరీ తెరిచాడు—

'మామయ్య మళ్ళీ వచ్చాడు. పదివేలు కావాలంటూ. నెలరోజుల క్రితమే రెండువేలు వాళ్ళ పెద్దబ్బాయి చదువు కోసమని తీసికొన్నాడు. నోటూ లేదు. తిరిగి రాని డబ్బు అది. ఈ పదివేలూ యింతే!'

'మరో పేజీ తిరిగింది—

'రామనాథం మామయ్య మొత్తం 75 వేలు తీసుకున్నాడు. ఇంకా వున్నదంతా దొంగిలించాలనే ప్రయత్నించుతున్నాడు.'

ప్లీడరు తెల్లబోయాడు. రామనాథం గారికి ముచ్చెమటలు పోశాయి.

అంత జాగ్రత్తగా తవను వలువైపుల నుంచీ నో అమ్మాయి బంధించుతుందని ఆయన ఏనాడూ వూహించనైనా వూహించనేలేదు.

ఏవో మాయమాటలుజెప్పి, మంత్రాలు అల్లి, కళ్ళుగప్పి హరికృష్ణ ఆస్తిని చేజిక్కించుకుందా మనుకున్నాడాయన. కానీ ఆ బృహత్పథకం తారుమారై పోయింది. పైగా ఆయన చుట్టూరా మరో కైదు నిర్మించబడింది.

హఠాత్తుగా సోఫాలో వెక్కివాలి కళ్ళు మూసుకున్నాడతడు. ప్లీడరు మహాశయుడులేచి 'వెళ్ళివస్తానండి! లాభం లేదిక!' అని సెలవు దీసికొన్నాడు. అంతలో శంకుతలమ్మగారు అపరకాళీ మాతలా ప్రత్యక్షమయ్యింది.

'ఏమిటండీ? అలా దిగులుపడి పోతున్నాయ్? ఈబోడి వ్యవహారానికి! ఇది మన హరికృష్ణ యిల్లు. ఎవరో కాదన్నంత మాత్రాన మనం పారిపోతామా? పిల్లల్ని కూడా రమ్మని కబురంపించండి! అందరం యిక్కడే వుందాం. పాపం! హరికి మాత్రం ఎవరున్నారిక? ఎవరు చూస్తారు? కళ్లల్లో వుంచుకుని పువ్వులా చూచుకుంటాను బాబుని.' ఆమెలోని ఆగ్రహం బుడిబుడి దీర్ఘాలు తీసింది కొంతసేపు

అనూరాధ క్షణంసేపు మౌనంగా వుండిపోయింది. ఆ మహాతల్లి అల్లిన పధకాన్నిచూసి 'పద్మ వ్యూహం కన్నా మించిన వ్యూహం తయారుచేసింది' అనుకున్నదామె.

'మీరంత శ్రమపడనవసరంలేదులెండి. మేము రేపే బొంబాయి వెళ్తున్నాం. మళ్లీ తిరిగి వచ్చేవరకూ యింట్లో ఎవరూ వుండరు! ఎలాగా అన్న సందేహంతో శారదక్కయ్య సతమతమైపోతోంది. మీరామాట అన్నాక కొండంత బలం వచ్చింది.' ఏభావమూ ధ్వనించలేదా కంఠాన.

'బొంబాయి వెళ్తున్నారా? ఎవరెవరు? ఎందుకు?' శకుంతలమ్మగారి కనుబొమలు ముడిపడ్డాయి.

'హరికృష్ణగారూ, నేనూ, శారదక్కయ్య! ఎందుకు వెళ్లేది అందరికీ చెప్పడం నచ్చదట శారదక్కయ్యకి.'


ఆమాట వినగానే శకుంతలమ్మగారి నోరు మంత్రించినట్లు కట్టుపడిపోయింది. రామనాథంగారు మూసిన కళ్లు తెరువనే లేదప్పటికీ!

ఆరాత్రి శారద రాగానే జరిగినదంతా వాళ్లు వినకుండా చెప్పింది అనూరాధ. పెద్దగా నిట్టూర్చి అన్నదామె.

'అయితే మందీమార్బలంతోనే నీపైన దాడిచేశారన్నమాట. పాపం! పద్మవ్యూహాన్ని ఛేదించలేకపోయారే! అనూ! జాగ్రత్త! రామనాథంగారు మనిషిగాదు. గోముఖ వ్యాఘ్రం. మరోవైపునుంచి నిన్ను బంధించాలని చూస్తాడు. ఆపారి నీతో ఆప్యాయంగా మాట్లాడుతూనే దెబ్బతీయగలడు! శకుంతలమ్మ మహారాక్షసి! వ్యయంగా అన్నకాపురాన నరకాన్ని సృష్టించింది మంధర యీవిడ! అన్న సంపాదన కోసం ఆశపడి, వదిన కాపురానికి దాసీయ కొండా, కనిపించని కల్పించి రండళ్ళ పర్వతంలా అడ్డు నిలబడింది.

మనిషిగా ప్రవర్తించదేనాడూ. ఆవిడ కూతురు అరుణకుమారి అంతే! అచ్చు తల్లిలా ప్రవర్తించుతుంది. ప్రతిక్షణం పైసాకోసం నాటకం ఆడుతూనే వుంటారా తల్లీకూతుళ్లు. తల్లి మంధర అయితే, కూతురు శూర్పణఖే అనుకో!' శారద ఆ కుటుంబగాధను క్లుప్తంగా వివరించింది.

మరునాటి వుదయాన్నే లేచి ఎవ్వరి



తోహా మాటైనా చెప్పకుండానే ప్రయాణమై వెళ్ళిపోయారు రామనాథం, శకుంతల అమ్మగార్లూ. తృప్తిగా విశ్వసించింది అనూరాధ అంతటితో ఆపీడ వదిలినందుకు.

విరజను మరోసారి చూసిరావాలనుకుంది. కానీ పదిరోజులవరకూ తీరిక చిక్కలేదామెకు. నో నాటక సమాజంవారు ఆమెను ప్రత్యేకంగానే 'మరోసారి నృత్య ప్రదర్శన యిమ్మ'ని ఆహ్వానించారు. అంగీకరించిందామె.

'అనూ! బావకి సేవజేయడంతోనే అలసిపోతున్నావు. నృత్య ప్రదర్శన యివ్వడాని కింకా వోపిక వుందా?' అన్నది శారద.

'వోపిక అవసరమున్నందు వాడిపోయింది అక్కా! రాజా మ్యాట్రిక్ ఫైనలు పాసయ్యాడుగా! కాలేజిలో చేరతా నంటున్నాడు. మరి డబ్బు కావద్దూ!'

'ఈ శారద అక్కయ్య ఆ మాత్రం ఆదుకోగూడదా అనూ!'

'కూడదని కాదక్కా నే నలా అంగీకరించింది. పవిత్రమైన స్నేహాన్ని డబ్బుతో ముడివేస్తే మిగిలేది శూన్యమే! అభిమానం మరీ ఎక్కువ అని హాస్యమాడకు. స్వయం శక్తిమీద ఆధారపడితేనే హాయిగా వుంటుంది. అవసరాలు అనుక్షణం వుంటూనే వుంటాయి మన జీవితాల్లో. సాయం అందించే వాళ్ళున్నారని సోమరితనంగా కూర్చోలే నక్కా!' అన్నదామె మృదుమధుర స్వరంతో.

ఆరాధన

శారద కనులలో ఏదోభావం మెరుపులా మెరిసిందా క్షణంలో. ఆ స్నేహమయిని చూస్తున్న కొలదీ ఆమె అంతరంగాన ఆనందం అర్ణవమై కట్టలు త్రెంచుకుంటోంది.

ప్రదర్శనకి హరికృష్ణనికూడా వెంట దీసికొని వెళ్దామన్నది శారద. గత స్మృతులు ఏవైనా, ఆ నృత్యాన్ని చూడగానే కదులుతాయేమోనన్న వూహతో.

అనూరాధ అలంకరించుకుంటున్నంత సేపూ ఆమెముందే కూర్చున్నాడు హరికృష్ణ. అతడు మొదటగా ఏలూరులో అదే వేషంలో చూశాడామెను.

అలంకరణ పూర్తయ్యింది. కాలి అందెలు ఘల్లు ఘల్లు మంటూండగా 'వెళ్ళనా మరి!' అన్నది హరికృష్ణ వంక చూసి.

అతనిలో తుఫాను ఆరంభమైంది. ఏవో భావాలు వూపివేయసాగాయి. అతని హృదయాన లీలగా ఏదో దృశ్యం కదులుతోంది. పెదవులు వణుకుతున్నాయి. కనులలో వింతైన మెరుపులు తళుక్కుమంటున్నాయి. నుదుట స్వేదబిందువులు మెరుస్తున్నాయి. నవ్వబోయాయి పెదవులు కానీ ఆ క్షణంలోనే ముకుళించుకు పోయాయి ఎందుకనో. ఏదో శబ్దం వెలికి రాబోయింది. వెంటనే గొంతులో వుండలు వుండలుగా ఏదో అడ్డుపడింది. మెల్లగా లేచి శారద వెనుకకే వెళ్ళి సీట్లో కూర్చున్నాడు.

అనూరాధ కనులలో బాధ తరంగాలై దూకుతోంది. అతడు తనవంక చూసిన చూపులు కలవరపెడుతున్నాయామెను. బాధతో, గతం గుర్తురాక, విలవిలలాడిపోయిన ఆ డాక్టరి వదనాన దీనత్వం రంగులు పులుముకొనడం మరువలేకపోతోంది.

'కృష్ణా! బాధపడవద్దిక! ఈ అనూరాధ సర్వస్వమూ మీదే! నా మనస్సును మల్లెలుగా పరిచి వుంచాను మీకోసమే!' అని ఆ శాపగ్రస్తుణ్ణి వూరడించాలని తహతహలాడిపోయిందామెలోని అనురాగమయి.

ఆ తహ తహలో ఆమె అచ్చు 'రాధే' అయ్యింది. ప్రేక్షకుల ఆనందానికి అవధులే లేకుండా పోయాయి. ఆ అనురాగమయి మధురకంఠాన సరిగమలు సరికొత్త హొయలలో శ్రోతల హృదయాలలో తీయని వూహాల తీరుపై నవ్వుల పువ్వుల్ని రువ్వాయి.

ప్రదర్శన ముగిసిన తరువాత యింటి దగ్గర అన్నాడు హరికృష్ణ—

'రాధా! పిచ్చివాళ్ళు ఎలా వుంటారు?'

అనూరాధ నివ్వెరపోయిందా ప్రశ్న విని. ఎవరో అతడిని ఆ మాటతో పరిహాసమాడారని గ్రహించింది. మానని గాయాన్ని రేపి వినోదం చూశారని తెలుసుకుందామె.

'నేను పిచ్చివాణ్ణటగా?'

'మంచిమనుషులందరూ పిచ్చివాళ్ళ్లాగానే కనిపిస్తుంటారు కొందరికి.' అనూరాధ మృదువుగా నచ్చచెపుతోంది.


'పిచ్చివాళ్ళనెవరూ పెళ్ళాడరా రాధా!'

'ఎందుకాడరు? వాళ్ళూ మనుషులేగా?'

'మరి...మరి...నువ్వు పిచ్చివాణ్ణి పెళ్ళి చేసికొంటావా?'

'ఏం? చేసుకోగూడదా? తప్పుగాదుగా అది!'

అతని పెదవులపై ఏవో భావాలు నృత్యం చేశాయి. కానీ అస్పష్టంగా గొణుక్కున్నాడా మధురమూర్తి. బయట మల్లెలు విరిసినట్లు మెరిసిపోతూన్న వెన్నెలవంకే చూస్తూండిపోయాడెంతో సేపు. అనూరాధ అతడు బహూకరించిన 'కృష్ణవిగ్రహాన్ని' తెచ్చి అతని ముందుంచింది కావాలనే. ◀





పగటివేళ 8 సర్వీసులు
రాత్రివేళ 7 సర్వీసులు

ఎయిర్-ఇండియా

ఆ అందాల ప్రతిమను చూడగానే అతని కనులలో కాంతిరేఖలు మెరుపులై మెరిశాయి. అప్రయత్నంగా చేతిలోకి తీసి కొని ఆ విగ్రహంవంకే చూస్తూండిపోయాడెంతోసేపు. అనూరాధ అతనిలో కదలుతూన్న ప్రతిభావాన్నీ జాగ్రత్తగా పరిశీలించుతోంది.

ఏవో స్మృతులు తీలగా అతని కంఠాన పైకీ క్రిందికీ దిగుతున్నాయి.

'ఇది...ఇది....అహ.....లేదు.... రాధా! ఎంత బావుందీ! ఎక్కడిది నీకు?' అతనికి గతం గుర్తుకురానేలేదెంత ప్రయత్నించినా.

'హరికృష్ణగారే! అంటే మీరే యిచ్చారు!'

'ఏమిటీ?! నేనా? భలే! నీకు, నేనెందుకిస్తాను?!' నవ్వేశాడతడు.

'రాధగా ఎంతో చక్కగా నాట్యమయూరిలా వున్నానని పొగుడుతూ— యిచ్చారు. అయినా నేను మీకేమి గనా?'

'ఏమవుతావు?'

ఆరాధన

'ఏమీ గాను!' కావాలనే అన్నది అనూరాధ.

'అమ్మదొంగా! అబద్ధం జెబుతున్నావా? నాకీ లోకాన వున్న సర్వమూ నువ్వే! రాధా! వో మాట! మరి నీ పెళ్లి అయిన తరువాత నన్నుకూడా మీ అత్తగారింటికి తీసుకు వెళ్తావా? నన్నెవరు చూస్తారు మరి నువ్వు వెళ్లిపోతే?'

ఆమె కనులనిండుగా గిర్రున నీరు తిరిగింది. అశ్రుసిక్తనయనాలను వత్తుకుంటూ అన్నది.

'మిమ్మల్ని వదిలి నేనెలా వెళ్ళగలను?'

'గుడ్! ఒరేయ్! జోగులూ! ఓహో ప్రజల్లారా! వినండహో! నారాధ నన్ను వదిలి వెళ్ళదట! రాధలాంటి మంచిపిల్ల లేదోయ్! లేదోయ్!'

చప్పట్లుకొడుతూ పెద్దగా పాటపాట పాగడతడు.

అనూరాధ లజ్జాభిమానాలతో మాటాడలేకపోయిందో క్షణం. ప్రక్కనున్నవాళ్ళూ, పనిమనుషులూ విని నవ్వుతారన్న భావన రాగానే నిలువెల్లా సిగ్గుతో కుంచుకుపోయింది.

'హుష్! అలా అరవకూడదు! రాత్రి పూట! అందరూ నిద్రబోతున్నారు' వారించింది మృదువుగా.

అతడు బుద్ధిమంతుడిలా రెకలు చారించి పడుకున్నాడు.

* * *

రాజాను యింటరులో జాయిన్ చేసింది అనూరాధ. నెలలో నాలుగైదు సార్లు నృత్యప్రదర్శన లివ్వసాగింది. నృత్యానురాగమయి తారలా ప్రఖ్యాతితో మెరిసిపోతోంది — ఎంతోమంది ఎన్నో మార్లు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

హరికృష్ణ పరిస్థితి ఏమీ మెరుగు పడనే లేదు. ఆ ధోరణిలో నిస్సహించుతూన్న అతనిని ఎలా భరించుతుందో ఆ భగవంతునికే తెలియాలి అనుకుంటుంది శారద.

పసిబిడ్డలా లాలించుతుంది ఒక్కొక్కసారి. తల్లిలా శాసించుతుంది మరో మారు. అనురాగమయిలా ఆదరించుతుంది కొన్నిసార్లు. ఆ త్యాగమయి ఏ సుఖాన్నాశించి ఆ శాపగ్రస్తునితో తన నిండు జీవితాన్ని ముడి వేసుకుందో ఎవరికీ తెలియదు. ఆస్తికోసంగాదని ఆమె ప్రతి పైసా లెక్క వ్రాస్తూన్న పుస్తకాలే చెబుతున్నాయి. హోదాకోసం అసలే గాదు. నృత్యంలో ఆమె మయూరాలమయూరి. ఒక్కొక్క ప్రదర్శనకు వేలు లభించుతున్నాయి.

పవిత్ర అనురాగబంధం ఒక్కటే అనూరాధా హరికృష్ణల జీవనవీణియపై మధురగీతాలను ఆలపించుతోంది.

డాక్టర్లెందరో పరీక్షచేశారు. ఒక్కరూ తమవల్ల అవుతుందని అనలేకపోయారు. అతని పిచ్చిధోరణి నానాటికీ ప్రశాంతించి రాగాన పడుతోంది. అనూరాధ పొర్లు కూడా అనంతంగా పెరిగి వ్రాదలు వేస్తోంది దానితో పోటీ పడుతున్నట్లు. ఈరకం మనుష్యులను మార్చగల వో ప్రసిద్ధవైద్యుడు 'అతనికి సహజంగా మళ్ళీ అలాంటి ప్రమాదం ఒరిగితేనే మతి వస్తుంద'ని చెప్పాడు.

డాక్టర్ కబుర్లు

తిండి - పడుచుతనం

డాక్టరు హెచ్చరికల కంటే అహంకారానికి నచ్చే సూచన బాగా పనిచెయ్యవచ్చు!

ఒకావిడ బరువు పెరిగి పోతోంది. ఆయుస్సు తగ్గిపోతుం



దని డాక్టరు హెచ్చరించాడు. తిండి తగ్గించమన్నాడు. ఆవిడ ఆ సలహాని పూర్తిగా పాటించ లేదు. అప్పుడప్పుడు తిండి తగ్గించి బరువుతగ్గి మళ్లీ యధాప్రకారంగా తిని లావెక్కుతూ ఉండేది!

ఒకసారి ఆమె తాత్కాలికంగా 10 పవున్లు తగ్గినప్పుడు ఒక స్నేహితురాలు ఆమె 'పడుచు'గా కనిపిస్తున్నందుకు అభినందించిందిట.

అంతే! ఆమె పత్యం ప్రారంభించి 182 నుంచి 135 పవున్లకి తగ్గిపోయింది...

ఆమె ఆరోగ్యం బాగుపడింది. డాక్టరు హెచ్చరికలు తగ్గిపోయాయి. బరువు తగ్గితే వయస్సు భారంకూడా తగ్గుతుంది...

(కాపీరయిటు)

అనూరాధ హృదయంలోని ఆశాదీపిక చిన్నపోయింది. నీరజ మళ్లీ కబురంపింది రమ్మంటూ. ఆమెకీ సంగతి తెలియక అన్నయ్యనుకూడా తప్పకుండా తీసుకురమ్మని చెప్పి పంపించింది. శారద కేంచేయాలో అర్థం గాకుండా పోయింది.

అనూరాధ చెప్పవద్దనే అన్నది. అదృష్టాన్ని మరికొన్నాళ్లు ఆరాధించుదామన్న ఆశతో.

ఆ రాత్రి ప్రొద్దుపోయినా హరికృష్ణ నిదురబోనేలేదు. అనూరాధను పాట పాడమని వేధించాడు కొంతసేపు. రాధలా అభినయించమని ఆజ్ఞాపించాడు మరి కొంతసేపు. ఆ మధురాను రాగమయి గొంతు విప్పక తప్పలేదు.

విరిసిన మల్లియలు పరిమళాల్ని వెదజల్లుతున్నాయి తోటలో. మాలతీ లత వెన్నెల వెలుగులో చల్లనిగాలితో సయ్యాటలాడుతోంది. ఆ చల్లనిగాలికి హరికృష్ణ ఆనందంతో తనను తానే మరిచి అనూరాధ ప్రక్కనే కూర్చున్నాడు సిమెంటు బల్లమీద

'రాధా! వెన్నెలెందుకు చల్లగా వుంటుంది?' పసిపాపలా ప్రశ్నించాడు. ఏమని సమాధానం చెపుతుంది? అది జవాబులేని ప్రశ్న.

'నాకు తెలుసులే! నువ్వు నవ్వుతావు! నే నెపుడు మాట్లాడినా! అవునులే! పిచ్చివాళ్ల మాటలకి నవ్వురాక ఏడుపు వస్తుందా?'

ఆ అనురాగమయి కదిలిపోయింది ఆవేదనతో.

'నవ్వడం లేదు హరీ! నవ్వడంలేదు. అంత అదృష్టానికింకా నోచుకోలేదీ అనూరాధ.' లోలోన ఆక్రోశించింది ఆమె హృదయం.

'రాధా! చూడు! ఎలా నవ్వుతున్నాయో నీ తలలోని మల్లెలు నన్ను చూచే కాబోలు!, ఆ వేదన పెల్లుబికిందా కంఠాన.

అనూరాధ వెంటనే మల్లెల్ని తీసివేయాలని చేతులు ఎత్తింది. ఆ చేతుల్ని పట్టుకున్నాడు హరికృష్ణ మృదువుగా.

'వద్దు! రాధా! తీసివేయకు! నవ్వనీ! ఎంతమంది నవ్వినా నాకేం భయం లేదులే! నువ్వున్నావుగా! నా కోసం!' అంటూ చేతుల్ని ముద్దు పెట్టుకున్నాడు మృదువుగా.

అనురాధ విభ్రాంతపోయింది అతని ఆవేశానికి. అతనివంక చూసింది పరీక్షగా. ఏ భావమూలేదా కమలలో, పువ్వులా విరిసిన అనురాగం మాత్రం దివ్వెలా మెరిసిపోతోంది.

చేయి తీసికో బోయిందామె. అతడు నవ్వాడు విరక్తిగా.

'భయం వేస్తోందా? రాధా! పిచ్చివాణ్ణిగాదుగా! ఇదిగో! రాధా! నిన్నవో పెద్దమనిషి ఏమన్నాడో చెప్పనా! మరి నువ్వు కోప్పడగూడ దమ్మాయ్! మరి......అ......'అనూరాధ మీ భార్యా!' అన్నాడు. అదిగో! నీకు కోపం వచ్చేస్తోంది...అయితే చెప్పనులే—'

'అహ! కోపం లేదులెండి! చెప్పండి!'

'అపుడు నేనేమన్నానో తెలుసా? 'ఏడిశావ్! భార్యేమిటీ? అసలు భార్య ఎలా అవుతుందోయ్? రాధ నాకు దేవతోయ్! దేవత! ఏం నీ కళ్లు గుడుతున్నాయా బాబూ! అలాంటి దేవత నీకు లేదని! పోవోయ్!' అన్నాను. బాగా అన్నాను గదూ!'

అనూరాధ హృదయాన అనురాగం, ఆవేదన అవధులే లేని అనంత సంద్రాలై పొంగులు పెట్టసాగాయి. కనులనుంచి అవిరామంగా కారిపోతున్నాయి అశ్రుధారలు.

'ఇదేమిటి?!! రాధా! నువ్వు... నువ్వు!! ఏడుస్తున్నావా? ఎందుకూ? నామాటలు బావుడలేదా?! చెప్పు! మరి భయం వేస్తోందా? నే నున్నానుగా!' అతడామెముఖాన్ని తన ఒడిలోకి తీసికొని కన్నీళ్లు తుడిచాడు.


'ఏడవకు! రాధా! ఆ పెద్దమనిషిని ఈ సారి ఏం చేస్తానో చూడు! ఎలా అన్నాడు?!!'

ఆమె దుఃఖం ఆరనే లేదు. ఆవేదన వుపశమించనే లేదు. అతని ఒడిలోనుంచి లేవలేక పోయింది. పసిబిడ్డని తల్లి లాలించినట్లు, బ్రతిమాలుతున్నాడా డాక్టరు. ఎంతో సేపటికి తనను తాను నిగ్రహించుకున్నదామె. లేచి అశ్రుసిక్త నయనాల్ని వత్తుకుంటూ అన్నది—

'ఈ సారి మిమ్మల్ని ఎవరైనా అడిగినపుడు 'నిజమే! అనూరాధ! నా భార్యే' నని చెప్పండి!' ఆ మధుర కంఠాన నిశ్చయం ఖంగున మ్రోగింది.

'చెప్పనా ?!! సరే!—' అతడు తల వూగించాడు అమాయికంగా.

'అలా అంటే తప్పుగాదా ? రాధా!'




ఆరాధన

శహాన్యంలో సమిష్టిగా ప్రశ్నలవాలు. కాబం తోనే కాదని సూచించిందా అనురాగమయి.

ఆ తరువాత హరికృష్ణ నిదుర వస్తోందంటూ లేచాడు. సదుం వాల్చగానే కనులు మూతలు బడ్డాయి. అనూరాధ దుప్పటి కప్పి, తలగడ సరిగా అమర్చి వెళ్లిపోయింది.

వింతరాత్రి గడిచినా ఆ త్యాగమయికి నిదురే లేదు. అలాగే కూర్చుండిపోయింది. ఎన్నో వూహలు ఆమె అంతరంగాన మల్లెల్ని వరుస్తున్నాయి. మాలతుల్ని జల్లుతున్నాయి. వతిమశాల్ని పంచుతున్నాయి —

'ఏమిటీ అనూరాధ జీవితం యిలా అయిపోయింది?! వెన్నెల వెలుగుతూనే వుంది. కానీ అంధకారం చుట్టూరా వల అల్లుతూనే వుంది అంత కాంతిలోనూ. మనసు వుంది. మమతల మల్లెలున్నాయి. అందుకునే దేవుడున్నాడు. కానీ...ఆ దేవుడు శిలావిగ్రహం !!



జీవితాన్నే కానుకగా అందించావే! అనురాగ మాధుర్యాన్ని హారతిగా మలచుకున్నావే! ఇంకా ఎన్ని యుగాలకీ శాపానికి విముక్తి లభించుతుంది?! హో తీరం అంటూ లేదేమో? ఈ జీవన కుసుమం అర్చనకు తగదేమో? అడవిని గాచిన వెన్నెల కాదుగదా నా బ్రతుకంతా?!...

కృష్ణా! మీ కెలా చెప్పను? ఏమని చెప్పను? ఎంతని విన్నవించుకో గలను? ఈ మూగవేదనని ఎలా భరించను??

మీరు...మీరే ఈ అనూరాధ హృదయ మందిరాన వెలుగుతూన్న అనురాగమూర్తి అని ఎవరికి చెప్పను?! మీకా? నవ్వుతారు విని? తప్పుగాదూ! అంటారు. దేవతవంటారు. నేనున్నాను నీకు! అంటారు. కానీ ... ఆ అక్షరాలలో మీ మనస్సు లేదు. ఆ కనులలో అనురాగం వన్ను న్యాసియదు. ఆవేదన రగిలించుతుంది. మీ గుండెలలో నా తలపుల గుడులున్నాయి! నిజమే! కానీ అని మీకు తెలియదు! తెలియజెప్పినా విన్పించుకోలేరు!!

ఆ భగవానుడు మనల్ని నిర్దాక్షిణ్యంగా శపించాడు! కృష్ణా! అవును. నిజమే! ఘోరంగా శిక్షించుతున్నాడు! అది ఆయనకు ఆట! మనకు వేదన. భగవంతుడు అందరికన్నా వుత్తమోత్తమ న్యాయమూర్తి!! ఎలా అవుతాడు కృష్ణా!! నువ్వేం అపరాధం చేశావని నిన్ను శిక్షించాడు?!

మల్లెలు విరిసిన నీ బ్రతుకున్న నిప్పులు కురిపించాడే!!! ఎందుకంత శిక్ష!!! నవ్వులు పిండిన నీ మనస్సున రాళ్లను రువ్వాడే!! ఏ అపరాధాని కంత ఆగ్రహం?! వెన్నెలపండిన నీ గుండెలలో చీకటి గదుల్ని అల్లాడే! ఎంత కరుణామయుడో! చూడు!!!

నిన్నే నమ్ముకున్న నాకు ఏం యివ్వాలని వ్రాసివుంచాడో!? ఎవరు చెప్పగలరు?! తీర్పుకూడా లేకుండా కాలగర్భంలో లీనమైపోతాయి కొన్ని బ్రతుకులు. అలా కాదుగదా మన అదృష్టం కూడా?' భావనల బరువుతో ఎప్పటికో కలత నిదురలోకి జారిపోయిందా అనురాగమయి.

(ఇంకావుంది)


Shilpi JJ-1A/70 Tel.
వివా
రెండు విధములుగా ఆరోగ్యమును కలిగించే పానీయము
పగలంతా ఎంతో శక్తి...
రాత్రంతా సుఖమైన విశ్రాంతి
ప్రొద్దున్న వివా త్రాగితే... రోజంతా ఉత్సాహముగా ఉంటారు! మాల్ట్, గోధుమ మరియు ప్రోటీనులతో వివాలోని శక్తి మీగడగం పాలు పుష్టివంతముగా చేయబడినవి.
రాత్రి వివా త్రాగితే... రాత్రంతా గాఢముగా నిద్రపడుతుంది! వివా యొక్క పసందైన రుచి మరియు దానిలోని పోషకవంతమైన పదార్థములు స్నాయువులను బలపరుస్తాయి, నరములకు ఉపశమనమును కలిగిస్తాయి, కండరములకు సేదదీరుస్తాయి.
వివా సులభముగా జీర్ణమవుతుంది... రోగులకు మరియు రోగమునుండి కోలుకొంటున్న వారికి ప్రత్యేకముగా సిఫార్సు చేయబడినది.
ఆరోగ్యమునకు త్రాగండి వివా!
నీళ్లలో లేక పాలలో దాని రుచి అహా!
VIVA
VIVA
FORTIFIES YOU FOR THE DAY
RELAXES YOU FOR THE NIGHT
భారతదేశములో తయారుచేయువారు:
జగత్ జిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
జగత్ జిత్ నగర్, హమీర (పంజాబ్)
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
హోమ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ ఏజెన్సీ

మంత్రులు. యాత్రలు

ఉమ



మంత్రిగారు విదేశయాత్ర చేశారు కదా! ఫలితం ఏమిటి!??
యాత్రకి రెండు లక్షలు ఖర్చు చేస్తే లక్ష రూపాయలు విలువయిన తిండిగింజలు అప్పుగా తెచ్చారు!!!
ఇంతకీ మంత్రిగారు విదేశ పర్యటన ఎందుకు చేస్తున్నట్లు ???
దేశంలోని సమస్యలను చర్చించడానికట!!
మీ అమ్మాయిని మేమంతా చూశాం. ఇక షోరీన్ లాగా మా అబ్బాయి చూడాలి!!!
ఆ విషయం నాకొదిలేయండి!! వచ్చే నెలలో ప్రభుత్వ ఖర్చులతో విదేశ పర్యటన ఏర్పాటు చేసి, అమ్మాయిని నాతో పాటు తీసుకెళ్ళి మీ వాడికి చూపిస్తానండి!!!
ఏవయ్యా! సెక్రటరీ వచ్చే నెల మన ప్రోగ్రాం ఏమిటి?!
తమరు కలకత్తాలో జరిగే కాన్ఫరెన్సు అటెండ్ అవడానికి బొంబాయి, రోమ్, జెనీవా, పారిస్, లండన్, న్యూయార్కు, టోక్యోల మీదుగా కలకత్తా వెళ్తారు!!!
ఏవయ్యా సెక్రటరీ వాళ్ళందరూ అన్ని దేశాల వెంట తిరుగుతూంటే మనం ఇక్కడే కూచోడం ఏమిటోయ్? మనం ఏమిటి తక్కువ! వెయ్!
మనకో వాల్డ్ టూర్!!!
అమ్మాయి అమెరికా నుంచి ఉత్తరం రాసిందండి!! మనవడు పెద్దవాడయ్యాడుట. మనని ఓసారి రమ్మని రాసింది! వెళ్దామండీ!!!
మనవడ్ని చూడ్డానికి ఎందుకే వెళ్ళటం హచ్చి మొహమా! వచ్చే నెలలో ఏదో విధంగా అమెరికాకి టూర్ ఏర్పాటు చేయనూ!!

ధర్మపథం



బులుసు వేంకటరమణయ్య

మనం ఏ పనిచేసినా, మనస్సు దానిమీద నే ఉండాలి. పరధ్యానంగా పని చేసినట్లయితే- మనం ఏమి చేసేదీ మనకే తెలియదు ఆ పనికూడా చక్కగా సాగదు. ఎటువంటి పనిని చేస్తూవున్నా మనస్సు భగవంతుని పైనే ఉంటే అట్టివాడు తరించగలడు.

ఒక ఊళ్లో ఇద్దరు మిత్రులు ఉండేవారు. పేరుకు మాత్రమే మిత్రులు కాని, ఏ విషయం లోనూ వారు కలిసి మెలిసి ఉండరు. వారి లక్ష్యాలు ఉత్తర, దక్షిణ ధ్రువాల వంటివి అంటే పరస్పరం సంబంధం లేక విపరీతంగా ఉంటాయి.

ఒకడు దైవ భక్తుడు ప్రతి నిత్యమూ ఉదయాన్నే స్నానంచేసి దేవాలయానికి పోయి, భగవంతుని దర్శించి వస్తుండేవాడు.

వేశ్యాదాసు పద్ధతి వేరు. భగవత్సేవకు బదులు వేశ్యను సేవించడమే అతని ముఖ్య కర్తవ్యం అతడు నిత్యమూ వేశ్యాగృహానికి పోయి, చాలా సేపు వేశ్యలతోనే కాలం గడిపేవాడు. అయినా అతడు దేవదాసును చూచినప్పుడల్లా అనుకునే వాడు. "ఇతడు ప్రతి నిత్యమూ గుడికిపోయి భగవంతుని ధ్యానిస్తూ ఉంటాడు; అందులో ఏదో విశేషం ఉండి తీరుతుంది. లేకుంటే అలా చెయ్యడు" అని ఇలా అనుకుని, తాను వేశ్యాలోలుడయినా నిత్యమూ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఉండేవాడు.

దేవదాసు తాను దేవాలయానికి పోతూ ఉండినా, వేశ్యాదాసును చూచినప్పుడల్లా "వేశ్యలలో ఏదో విశేషం ఉండి వుంటుంది. అందుకనే యితడు నిత్యమూ వేశ్యల వాడలో కాలక్షేపం చేస్తూ ఉంటాడు." అని అనుకుని - తాను గుడిలో ఉన్నప్పుడుకూడా వేశ్యలనే ధ్యానిస్తూ ఉండేవాడు.


కొంతకాలం గడిచిపోయింది. ఇద్దరికీ అవసానకాలం ప్రాప్తించింది.

ఇద్దరూ పరలోకానికి ప్రయాణమయ్యారు. దారిలో వారికి యమదూతలూ, విష్ణుదూతలూ ఎదురయ్యారు. తన్ను విష్ణులోకానికి తీసుకు వెళ్లడానికి విష్ణుదూతలు వచ్చారని దేవదాసు సంతోషపడ్డాడు. యమదూతలు తన్ను నరకానికి తీసుకొని వెళ్తారని వేశ్యాదాసు ఎంతో భయపడ్డాడు. కాని- జరిగిన దేమిటంటే-

యమదూతలు దేవదాసును యమలోకానికి ఈడ్చుకొని పోసాగినారు- దేవదూతలు వేశ్యాదాసును వైకుంఠానికి తీసుకుని పోవడానికి విమానం ఎక్కించారు.

"అయ్యాలారా! నేను దైవ భక్తుణ్ణి నన్ను యమలోకానికి తీసుకు వెళ్లవద్ద"ని దేవదాసు ప్రాధేయపడ్డాడు. "నీవు గుడికి పోతూవున్నా-నీ ధ్యానంమాత్రం వేశ్యలమీదే వుండేది. అందువల్ల చిత్తశుద్ధిలేని నీ భక్తి నిరుపయోగమైనది. పుణ్యానికి బదులు పాపమే నీవు సంపాదించినది" అన్నారు యమభటులు

వేశ్యాదాసు వేశ్యావాటికలో తిరిగినా- దేవదాసు వైశిష్ట్యాన్ని ఎంచి, భగవంతుణ్ణే ధ్యానంచేస్తూ ఉండినందువల్ల అతనికి భగవన్నివాసమైన వైకుంఠం ప్రాప్తమయింది.



వారఫలం

4-9-1970 శుక్రవారం మొదలు 10-9-1970 గురువారం వరకు

మేషం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగు తుంది.

వృషభం : ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఆడంబరం కోసం వ్యయం జరుగు తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేలతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : మీకు ముమ్మందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడ తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు.

స్త్రీలకు:— నూతన విషయాలను తెల్సు కొంటారు. అధిక వ్యయం జరుగుతుంది.

కర్కాటకం : మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు మాత్రం బాగా ఉంటాయి. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు.

సింహం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— ప్రయాణాలోచనలు చేస్తారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— విలాస వస్తువులు కొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల : అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొటారు.

వృశ్చికం : అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి రాగలదు. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు.

ధనుస్సు : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. అననుకూలమైన వార్తలను వింటారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మకరం : అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణించ గలదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కుంభం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించ గలవు. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— విలాస వస్తువులు కొంటారు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మీనం : సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. వ్యతిరేకమైన వార్తలనువింటారు. ఆందోళన కలుగు తుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి అనుకూలంగా ఉంటుంది.


స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్ ●



చూడండి, మీకే తెలుస్తుంది...
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్ !
NEXT CLEARANCE
Tinopal

చూసి సరిగా



హోంశాఖంటే 'ఇంటో కూచుని కాలక్షేపం చెయ్యడం కాదయ్యా-దానికి వేరే ఆఫీసు చెయ్యవలసిన పనీ చాలావుంది!
మొన్న విదేశాలకు వెళ్ళినపుడు అక్కడి వాళ్ళు నేను ఆహార మంత్రిని తెలియగానే 'ఏవిటో మీ దేశంలో కరువా?' అనడిగారు!
'నోట్లు పంచి ఓట్లు సంపాయించానని నా ఎన్నిక చెల్లదనీ తీర్పు! ఇదన్యాయం!! అక్రమం!!


ఏమన్నారండీ!
జనానికి మీతో సరిగా పొత్తు కుదరదు - జన సంబంధ శాఖ తీసుకోకండి అని చెప్తే విన్నారు కాదు!
విద్యా శాఖ
అ ఆ లు నేర్చుకోడానికే అరవై రోజులు పట్టిందే - అన్ని అక్షరాలు వచ్చేప్పటికి మళ్ళా జనరలెలక్షన్లు వచ్చేస్తాయేమో?!
రోడ్డు రవాణా శాఖ
అబ్బబ్బ! ఈ రోడ్డు మీద కారు ప్రయాణం
తప్పవయ్యా - సుఖంగా రైల్లోనో ప్లేనులోనో పోదాం



పెళ్ళై చుట్టాలు

శిమల జగన్నాధరావు

'పరమేశానికి సీరియస్‌గా వుందిట'

టెలిగ్రాం ఇచ్చేరు వాళ్ళబ్బాయి' అంటూ చెప్పేడు సుబ్రమణ్యం, ఆఫీసు నించి వచ్చిన అరగంటకి తాపీగా వాలు కుర్చీలో కూర్చుని, కబుర్లు చెప్పటానికి దగ్గర చేరిన పెళ్ళాంతో.

భానుమతి మొహంలో ప్రసన్నత ఇట్టే ఆవిరయింది.

'...మీ అక్క మొగుడేనా ? ఆ మధ్య ఏదో నలత చేసిందన్నారు గదూ ?'

'అవును. అప్పుడు పదిహేను రోజుల్లోనే కోలుకున్నాడు. ఆ జబ్బే మళ్ళీ తిరగబెట్టిందిట...'

'రమ్మంటారా మిమ్మల్ని వున్న పాళంగా ?'

' 'స్టార్ట్ ఇమ్మీడియట్లీ' అంటే మరి అర్థమేమిటిట ?'

భానుమతి అక్కడనించి విస విసా కిటికీ దగ్గరికి నడిచిపోయింది, చెంగు జాడించి, రైలాటలో కుర్రాళ్లా ఆ చెంగు పట్టుకుని వెనకాలే వెళ్లాడు సుబ్రమణ్యం. భానుమతి చెంగు ఒదలమని కసర్లేదుగాని కళ్ళెర్రజేసి చూసింది మొగుణ్ణి. అతగాడు హడిలిపోయేడు. పోడూ, మరి ? అలా చూసిందంటే రాత్రి అన్నం పెట్టినపుడు మజ్జిగలో చెంబెడు నీళ్లు ఒంపేస్తుంది! కూరలో డబ్బాడు కారం దిమ్మరిస్తుంది! ఇంకేం చెయ్యాలో అన్నీ చేసేస్తుంది. రాత్రి—శయ్యాగృహంలో—అనుగ్రహించవనే అనుగ్రహించదని వేరే చెప్పక్కర్లేదు, వివరాల్తో. పెళ్లికి ముందు సుబ్రమణ్యం ఏ ఆడదానికీ జడిసేవాడు కాదసలు. పెళ్లయ్యేక ఈ ఆడదానికి జడిసస్తున్నాడు, పాపం!!

మెడకింద కితకితలు పెట్టి పెళ్ళాన్ని నవ్వించటానికి ప్రయత్నం చేశాడు. మూడ్ కొంచెం మారిందో లేక చక్కిలిగింతకి తట్టుకోలేకపోయిందోగాని, భానుమతి కొంచెం నవ్వింది. ధైర్యం చేశాడు భర్త.

'వెళ్ళకపోతే బావుండదేమో' అన్నాడు.

'నన్నిలా ఏడిపించకపోతే కూడా మీకు బావుండదేమో.'

నిజానికి భానుమతికి పెళ్లికి ముందు వివరయినా, ఏ కారణం చేతనయినా ఏడిపిస్తే ఏడిపించి వుండొచ్చు గాని, పెళ్ళయ్యేక మాత్రం ఆవిడ ఒక్కనాడు ఏడవలేదు. ఇంకా — కొన్ని సందర్భాలలో మొగుణ్ణయినా ఏడిపించింది గాని, తను మాత్రం కంట తడి పెట్టలేదు. అయినా అలా అనటం ఆవిడకి మామూలు అయి పోయింది.

'భానూ ! నిన్ను నేను ఏడిపిస్తున్నానా ?'

'కాకపోతే మరేం చేస్తున్నారు? బ్లూ టెరీకాట్ చీరె కొనమంటే రెణ్ణెళ్లనించి వెనకపాట పాడుతున్నారు. ఇప్పుడు మాత్రం నూర్రూపాయలు ఖర్చులు పట్టుకుని పరిగెడతానంటున్నారు. అంతే లెండి. నేను మీ వాళ్లకంటే ఎప్పుడూ తక్కువదాన్నే మీ దృష్టిలో...'

'భానూ ! భానూ ! అలా అనేయటం నీకు భావ్యం కాదు. మా వాళ్లకంటే నిన్ను ఎప్పుడు తక్కువగా చూచాను ? బావకి చాలా సీరియస్‌గా వుంది గనక ఇప్పుడు వెళతానంటున్నాను గాని ఇదివరకిలా బయల్దేరానా ? ఆ మధ్య బావకి వంట్లో బాగాలేకపోతే అక్క టెలిగ్రాం ఇస్తే విచారిస్తున్నానని వోదార్పు ఉత్తరమే రాసి పడేశాను. ఇప్పుడు కూడా వెళ్లక పోతే...జన్మలో మళ్లీ మా వాళ్ల మొహాలు చూడాలా నేను?...'

భానుమతి ఏమాట్లాడ్లేదు.

సుబ్రమణ్యం కొంచెం నవ్వేడు. 'ఇదిగో! ఆ వూళ్లో మన పని కూడా వుందిలే అసలు. మా నాన్న పొలం అమ్మిన తాలూకు డబ్బు మనకి కొంత ఇవ్వాలని చెప్పాను, జ్ఞాపకముందా? ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు లేదింతవరకు. కూతురి మొగుడికి వచ్చే ప్రాణం పోయే ప్రాణంగా వుంటే అక్కడికి వచ్చి వాలకుండా వుంటారా? నేనా పొలం విషయం సెటిల్ చేసుకురాకుండా వుంటానా?'

ఆ తర్వాత భానుమతి స్వయంగా సూట్‌కేసులో బట్టలవీ సర్ది, చేతికిస్తూ త్వరలో రావాలి...బాబిగాడి పుట్టినరోజు వచ్చే బుధవారం అన్న సంగతి మర వద్దు' అంది.

'ఎంత మాటెంత మాట ! ఆ రోజుకి ముందే రానూ.'

రిక్షావాణ్ణి సూట్‌కేసు రిక్షాలో పెట్టమని పంపి, తలుపు చేరవేసి భానుమతికో ముద్దూ, చంకలో బాబిగాడికో ముద్దూ ఇచ్చి కదలి వెళ్ళాడు సుబ్రమణ్యం.

రిక్షా సాగిపోయింది.

* * *

మీనాక్షక్కయ్య ఇల్లంతా ఇరువయిపుల చుట్టాల్తో తెగ హడావిడిగా వుంది. బరంపురంనించి మీనాక్షి బావగార్లు ఇద్దరు పెళ్ళాం పిల్లల్తో వచ్చేరు, తమ్ముడికి సీరియస్‌గా వుందన్న వైర్లు చూసుకుని. నిడదవోలునించి మీనాక్షి మరిది వచ్చేడు. కాకినాడనించి, బిక్కవోలు నించి ఆడపడుచులు ఇద్దరు పిల్లా జెల్లాతో సహా దిగేరు. ఇంకా మీనాక్షి తండ్రి వైకుంఠరామయ్యగారు రావాలి.

పరమేశానికి ఒకసారి వీపుమీద లేచిన వ్రణం ప్రాణం తీసినంత చేసినా, అప్పుడు డాక్టర్లు ఇచ్చిన ట్రీట్‌మెంటుకి క్రమ క్రమంగా తశ్శాంతి కలిగింది. బాధతగ్గి, పుండు మానినట్టు కనిపించేటే అంతా సంతోషించేరు. మీనాక్షి మొగుడికి ఆరోగ్యం బాగుంటే తిరపతికొండకి వస్తా వని మొక్కుకొంది. అతని వంట్లో కులాస కనిపించగానే మొగుడూ, పిల్లల్తో తిరపతి వెళ్లివచ్చేరు. సరిగ్గా నాలుగు నెలలు తిరక్కుండానే మొదట లేచిన చోటే వ్రణం లేచింది. ఈసారి బాధ ఉధృతమయింది. డాక్టర్లు సలహాతో హాస్పిటల్లో పరమేశాన్ని చేర్పించింది మీనాక్షి. చేర్చేముందు భయంతో కాళ్ళూ చేతులూ ఆడక బంధువులందరికీ టెలిగ్రాములు ఇచ్చింది. భర్తవైపు దాదాపు అంతా దిగినట్టే. తనవైపు తమ్ముడికీ, తండ్రికి రెండువాళ్లకే వైర్లిచ్చింది.

సుబ్రమణ్యం రిక్షాదిగి, సూట్‌కేసు పట్టుకుని ఇంట్లో కెళ్లబోతూంటే, అరుగుమీదే ఆరేళ్ల పిల్ల ఒకతె అతని పాంటు పట్టుకు నిలేసింది, 'పైసలియ్యి' అంటూ. ఆ పిల్లచేతిలో సగం తిని వదిలిన పిప్పరమెంటు బిళ్ల బంకబంకగా అయి అదంతా అతని పాంటు కంటుకున్నది. ఎంత కోపమొచ్చినా సుబ్రమణ్యానికి నిగ్రహించుకోక తప్పిందికాదు. ఆ పిల్ల తన కూతురా ? ఆ ఇల్లు తన ఇల్లా ఏమన్నానా ? అంతలో ఆ పిల్ల తల్లి గబగబా వచ్చి 'వెధవ ముండకి

ఖాత్రిగా కొత్తా, పాతా లేదు. కనబడ్డ వాళ్ళందర్నీ డబ్బు లడగడమేనూ' అని వీపుమీద రెండు వేసి, తలెత్తి, 'మీరాండీ. ఎవరో అనుకున్నాను' అని కొంచెం సిగ్గు పడింది.

సుబ్రమణ్యం జ్ఞాపకం తెచ్చుకున్నాడు. మీనాక్షి అక్కయ్య పెళ్ళిలో ఆవిణ్ణి చూశాడు. అక్కయ్యకి ఆడబడుచు అవుతుందావిడ. పేరు సుందరనీ, తనకంటే నాలుగైదేళ్ళు పెద్దదనీ అప్పుడు అక్క చెప్పింది. ముచ్చటయిన కనుముక్కుతీరూ, పిరుదుల్ని దాటే వాల్జడా, పరువంతో పిటపిటలాడే ఒళ్ళాంగల సుందరి ఆ పేరుకి తగిందేకాక, మగాళ్ళని ఇట్టే ఆకర్షించడంలో వేర్పు గలదని సుబ్రమణ్యం పసిగట్టాడు. సుందరికి ఆడాళ్ళకంటే మగాళ్ళంటేనే ఎక్కువ ఇష్టమున్నట్టు కనిపించిందతనికి. ఇరవయ్యేళ్ళ కుర్రాణ్ణయినా, నలభైయ్యేళ్ళ నడిప్రాయం వాణ్ణయినా, అరవయ్యేళ్ళ ముసలాణ్ణయినా పరే 'బావగారూ', 'ఇదిగోండి', 'యావం

వీళ్ళే చుట్టాలు

డోయ్' అని పిలుస్తుందే తప్ప మరో వరస కలపదని కూడా అతనికి అక్కయ్య పెళ్ళి జరిగిన ఆ నాల్రోజుల్లోనూ బోధ పడింది.

కొందరాడవాళ్ళకి ఎక్కువమంది మగాళ్ళని రాసుకు పూసుకు తిరగటం ఒక సరదా కాబోలనుకున్నాడతను. కొత్తగా తెల్సిన ఈ నిజానికి కాస్త విడ్డూరపడినా, సుందరి స్వభావం అతనికి సరదానే కలిగించింది. 'రంగూ, రూపం, వయసూ ఎలాంటివయితే నాకేం. అతగాడు మగాడయితే చాలు నాకు' అన్నట్టు కనిపించే సుందరితో సుబ్రమణ్యం ఆ నాల్రోజుల్లోనూ చనువుగానే సంచరించేడు. 'ఈవిణ్ణి పెళ్ళి చేసేసుకుంటే బావుణ్ణ'ని అనుకున్నాడుగాని, ఆ అభిప్రాయాన్ని బయిరపరచుకొందికీ, ఎవరితో చెప్పటానికి అతను సాహసించలేదు. ఎందుచేతంటే 'ఇంత బరి తెగించిన ఆడదానితో కాపురం చెయ్యటం కష్టమని అతనికి తెలుసు. ఆ తర్వాత వాళ్ళిద్దరూ అతి మామూలుగానే విడిపోయారు. 'మీరా!?' అన్నాడు సుబ్రమణ్యం ఈరోజు. ఇన్నాళ్ళకి మళ్ళీ ఆవిడ కనిపించగానే.

'నాపేరు మీరా కాదండీ. సుందరి' అని పగలబడి నవ్వింది సుందరి, ఏ పుస్తకంలోంచో తస్కరించిన ఆ జోక్కి తనే మురిసిపోతూ.


'ఈవిడేం మారలేద'నుకొని, చుట్టూ చూస్తూ 'ఈ అమ్మాయి మీ అమ్మాయా' అనడిగి లోపలికి వెళ్ళాడు సుబ్రమణ్యం.

లోపల గది అతనూహించినట్టు లేదు. చిన్న క్లబ్బులా వుంది. లైబ్రరీలా వుంది. చేపల బజార్లా కూడా వుంది. ముగ్గురు మగాళ్ళు చాపమీద కూర్చుని పేకాటాడుకుంటున్నారు. ఉండుండి పగలబడి నవ్వుతున్నారు. అంతలో అతి సీరియస్‌గా మారిపోతున్నారు. లుంగీ కట్టుకుని, వొంటిమీద చొక్కాలేకుండా కూర్చున్న బట్టతలాయన జందెం సవరించుకొంటూ 'ఒరే అవతారం గ్లాసుడు మంచినీళ్ళు పట్టుకురా' అని పెళ్ళాన్నో, పిల్లనో గట్టిగా కేకేస్తున్నాడు.

వయసెక్కువైనా చిన్నదాన్లా కనబడ్డానికి తాపత్రయ పడుతున్నట్టు ముస్తాబైన ముప్పయ్యేళ్ళ చిన్నదొకతె కిటికీలో కూర్చుని రెండు జెళ్ళా, రెండు కాళ్ళా వూపేస్తూ, 'వద్దంటే ముద్దిస్తా' నవల చదువుకొంటూంది. పదహారేళ్ళ కుర్రాడు లక్కడే కుర్చీలో కూర్చొని వారపత్రిక చదువుతూ మధ్య మధ్య 'వద్దంటే ముద్దిస్తా' పుస్తకమ్మీద బొమ్మని కాంక్షగా చూస్తున్నాడు.

హోమూల నలుగురు పిల్లలు కుస్తీపట్లు పడుతున్నారు. పేకాడుతున్నవాళ్ళు వాళ్ళని 'వూరుకోండర్రా మీ మొహాలీడ్వా' అని తిడుతున్నారేగాని లేచి, నాలుగు వేసి, వాళ్ళల్లరి ఆపటానికి ప్రయత్నించటం లేదు.

తను ఒకచోటికి అనుకుని మరో చోటికి పొరబాటున రాలేదుగదా అనుకున్నాడు సుబ్రమణ్యం ఆ వాతావరణాన్ని చూస్తూ. అక్కయ్యేది? ఎక్కడా కనబడదేం? బావేడీ? కొంపలో ఎక్కడున్నాడు? పేకాడుతున్న చిన్నోడు



అక్కడెక్కడా లేవే! అసలు దాని ఏమైనా అయిపోలేదుగదా, తానొచ్చే లోపున? అలా జరిగితే, వీళ్లింత కులాసగా ఎలా వుంటారు?

వంటగదిలోంచి ఒక నడివయసావిడ వచ్చింది, మంచినీళ్ల గ్లాసుతో. సుబ్రమణ్యాన్ని చూస్తూనే 'నువ్వటోయ్! ఇప్పుడే రైలు దిగేవా? రారా! లోపలికి.' అని పలకరించింది. ఆవిడ మీనాక్షి పెద్దబావగారి పెళ్లాం. పేరు అరుంధతి. సుబ్రమణ్యం అడక్కుండానే అతని సందేహాల్ని ఆవిడ తీర్చేసింది. 'మీ బావ గార్ని ఆస్పత్రిలో మొన్నే చేర్చేరోయ్. చాలా ఎక్కువయి పోయిందిలే...రోజుల్లో మాట...మీ అక్కా అక్కడే వుంది. మేం మొన్నే వచ్చేం, మీ అక్కకి భోజనం ఆస్పత్రికే పంపుతున్నాం ... ఇదిగో! ఇందాకా మంచినీళ్లడిగేరు... ఆఁ... మీ బాబు బావున్నాడా? మళ్లీ నీళ్లోసుకోలేదా మీ ఆవిడ? స్నానం చెయ్యి... ఏవిట్రా గుంటల్లా ఆ అల్లరి? ఇదిగో ఎవడేనా వెళ్లి రెండు కరివేపాకు రెమ్మలు పక్కవాళ్లనడిగి పట్టండి ... అమ్మాయ్ ముత్యం...ఏవిటే ఆ చదువులు? గంటయి కందిపచ్చడి రుబ్బమని పోరెడుతున్నాను. వినిపించిందటే. వాళ్లెవరికీ తీరికల్లేవుటమ్మా. నువ్విలా రా!...మీరు గుడ్డ కప్పుకోండి మణ్యం...నీళ్లు తోడతాను. ఏవిటో ఎవరూ నామాట వినిపించుకు చావరండీ. నే నరవడమేగాని...'

పేకాటలోంచి ఒకాయన పెద్దగా ఆవలించి ఇవతలికి చూస్తూ 'మీరా, మణ్యంగారూ, ఎంతసేపయిందొచ్చి?' అనడిగాడు. సుబ్రమణ్యం జవాబు చెప్పి 'అయితే నేనాస్పటలికి వెళతానూ' అన్నాడు. అరుంధతి ఒప్పుకోలేదు. 'అంత దూరంనించి వచ్చేరు, అలిసిపోయి. స్నానం అదీ కానివ్వండి ఏం తొందర' అంది. స్నానం చేస్తున్నప్పుడు సుందరి సబ్బు పట్టుకువచ్చి ఇచ్చింది పోక అక్కడే తారట్లాట్టం సుబ్రమణ్యం గమనించక పోలేదు. కాఫీ తాగుతూ 'పెళ్లివారిలా ఇంతమందీ ఇక్కడే ముచ్చట్లు చేస్తే అవతల హాస్పటల్లో వున్నవాళ్లకి సదుపాయాలెవరు చూస్తున్నారూ? అసలు వీళ్లెందుకు వచ్చారో తెల్సా వీళ్లకి' తాలికున్నాడు.

'ఇదిగో! ఇడ మా అమ్మాయి ముత్యం' అని అరుంధతి కూతుర్ని సుబ్రమణ్యానికి పరిచయం చేసింది. ఆ పిల్ల అమితంగా సిగ్గుపడుతూ నమస్కారం పెట్టింది. 'ఇదిగో! నేనూ, మా ఆయనా పెద్దగా చదువుకోకపోయినా దీనికెలా వచ్చిందో పుస్తకాలంటే మా చెడ్డ కుతి అనుకో' అంది అరుంధతి గొప్పగా. 'మీరు డిటెక్టివు నావల్సు చదువుతారాండీ?' అనడిగింది ముత్యం. సుబ్రమణ్యం లోనుంచి తరంగాల్లా వచ్చే నవ్వాపుకొంటూ తల అడ్డంగా తిప్పాడు. అరుంధతి కాస్సేప్పోయేక వచ్చి, 'యావ్రోయ్! వంటయింది. ఆస్పత్రి కేరేజీ సద్దేశాను. ఎవళ్లు అక్కడికి వెళతారో చెబితే వాళ్లకి ముందు వడ్డించేస్తాను' అంది.

పేకాటయిపోయింది. ఇద్దరు మగాళ్లు సిగిరెట్లు కాల్చుకుంటూ వీధరుగు మీది కెళ్లిపోయేరు. ఒకాయన ఆ చాపమీదే తలకింద చెయ్యి పెట్టుకు పడుకున్నాడు. ఆవిడ అరడజను సార్లడిగింది ఇంట్లో అందర్నీ. పెద్దవాళ్లెవరూ మాట్లాడ లేదు. పిల్లల్ని దబాయించడిగితే 'ఇంతెండలో అంతదూరం ఎవరెళతార'ని ఒకరూ; 'సాయంత్రం గా పనిమాలి అద్దెకార్లో వెళతావని' ఒకడూ, 'పూర్నించి వచ్చినాయన ఎలాగూ ఆస్పత్రికేగదా వెళ్తున్నారు ఆయన చేతికిచ్చెయ్యి, కారేజీ' అని ఒకరూ మాట్లాడేరు. 'అయ్యో! బావుందర్రా మీ దారుణం. వస్తూనే ఆయనకే తగిలించమంటారా కారేజీ. ఇందరున్నారు, ఒక్కరు ఆపని పంచుకోలేరా?' అని వాపోయింది అరుంధతి.

సుబ్రమణ్యం అన్నంతింటూ వాళ్ల గొడవంతా ఆలకించేడు. ఆదరాబాదరా తెమిలి చెప్పుల్లో కాళ్లుపెట్టేశాడు. 'ఇదిగోండీ, మణ్యం. ఇదీ వీళ్లవరస... ఏపూట కాపూట చాకిరీ చేసుకోవటమూ, వీళ్లని బతిమాలి బతిమాలి ప్రాణం కడంటటమూనూ. పోనీ వంట మీరే పంచుకోండి. ఆ కేరేజీ నేనే పట్టుకు పోతానంటే దానికీ మొగ్గరు. ఆ విశాలమ్మగారేమో హాస్పటల్లో వెళ్లి మహారాణిలా కూర్చుంటుంది. ఏమైనా అంటే మీనాక్షికి సాయం వున్నానంటుంది.'

'ఆవిడెవరు?' అడిగాడు సుబ్రమణ్యం.

'మీ అక్కకి ఆడబడుచు'

'మరి నేవెళతాను' అని గబగబా, 'ఇదిగో...యావండోయ్' అని అరుంధతి

కూరలూ గుణాలూ:

తియ్యగుమ్మడికాయ

తియ్యగుమ్మడికాయ కూర మధురంగా వుంటుంది. దేహపుష్టి, వీర్యపుష్టి, బలము నిస్తుంది. మేహశాంతి చేస్తుంది. పైత్యం, మూలవ్యాధి, దాహం, తాపం, కడుపుబ్బు వీనిని ఉపశమింపజేయడానికి తోడ్పడుతుంది.

ఇది శరీరంలో దుష్టరక్తాన్ని పుట్టిస్తుంది. ఆలస్యంగా జీర్ణమవుతుంది. వాతం చేస్తుంది. లేత గుమ్మడికాయ కూర మిక్కిలి వాతాన్ని, రక్తపైత్యాన్ని, అగ్నిమాంద్యాన్ని కలుగజేస్తుంది.

బలహీనులు, జబ్బుపడి లేచినవారు, రోగులు దీనిని తినకూడదు: అట్టివారికి ఇది మిక్కిలి అపథ్యమయినది.

గుమ్మడి కొనలయందుగల లేత ఆకులకూర ఆమదోషం, వాతం, ఉబ్బు, గుల్మం, విదాహం వీనిని అణచును. జఠరదీప్తి నిస్తుంది. గుమ్మిడి పువ్వులకూర పైత్యాన్ని హరిస్తుంది. దీని దుర్గుణాలకు విరుగుళ్లు :— 1. శొం.ఠి, 2. ఉష్ణౌషధములు, 3. పొంగించిన కానుగ విత్తులరసం లేక కానుగ వేరు రసం.

సేకరణ:— అకుండి రానారాయణమూర్తి

కాలేజి అతన్నైనా పట్టుకెళ్ళాడని కేకేస్తే వినిపించుకోకుండా రోడ్డుమీదికి పరిగెత్తాడు సుబ్రమణ్యం.

ఈ హాస్పటలు అతనికి తెలియనిది కాదు. పెళ్ళికిముందు అక్కయ్యగారింటికి వచ్చినపుడు అక్కయ్య పిల్లలికి వాళ్ళల్లో బావుండకపోతే ఇక్కడికి వాళ్ళని పట్టుకు వచ్చేవాడు. అరుంధతి చెప్పిన ఆనవాళ్ళు పట్టుకుని వార్డులోకి అడుగుపెట్టాడు. వార్డంతా పేషెంట్ల మూల్గుల్తో, ఆయాల ఈసడింపుల్తో, వార్డ్‌బోయ్‌ల కసుర్లతో, నర్సమ్మల చమత్కారాల్తో, కుర్రడాక్టర్ల ఛలోక్తులతో, పెద్ద డాక్టర్ల అదలింపుల్తో గోలగా, అలజడిగా, సందడిగా, చురుకుగా, హడావిడిగా వుంది.

ఓ పేషెంటు మూల్గుతూ ఏదో అడుగుతూంటే వినిపించుకోక కిటికీలోంచి రోడ్డుమీదికి చూస్తూ, దగ్గర దగ్గరగా అనుకుని హాస్కు కొడుతున్న కుర్ర డాక్టరూ పెద్ద పులిలాగా గాండ్రుమని పొలికేక పెట్టగానే హడిలిపోయి, విడిపోయి, అటు పరిగెత్తారు. పరమేశం మంచం చుట్టూ స్క్రీన్ అమర్చబడి వుంది. అక్కడ పెద్దడాక్టరు మంచుని మరో ఇద్దరు డాక్టర్లతో ఏదో చెబుతున్నాడు. ఇవతల స్తంభం దగ్గర

వీళ్ళే చుట్టాలు

మీనాక్షి అక్కయ్యా, మరో ఆవిడా మంచున్నారు. అదిగో ఆవిడే ఇందాక అరుంధతి చెప్పిన విశాలమ్మయుంటుంది అనుకున్నాడు సుబ్రమణ్యం.

తమ్ముణ్ణి చూస్తూనే మీనాక్షి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

'వచ్చేవురా తమ్ముడూ ... మీ బావని చూడరా ఎలా అయిపోయేరో నా తలరాత బాగో లేదురా, మణ్యం, నాకు మంచి రోజులయి పోయాయి. ఈ మాయదారి రోగం ఈయనకే రావాలా?'

సుబ్రమణ్యం చుట్టూ చూసేడు. రహదారి మార్గంలా ప్రక్కనించి నడిచి పోయే మనుషుల్తో నిండి వున్న ఆ వార్డులో, ఇంట్లోలాగా అక్కయ్య గట్టిగా మాట్లాడేస్తూ ఏడ్వటం అతనికి ఇబ్బందిగా అనిపించింది. 'వూరుకో అక్కయ్యా వూరుకో' అన్నాడు.

మీనాక్షి వూరుకోలేదు.

'గతసారి వీపుమీద అదిలేచి మేమంతా తల్లక్రిందులయితే నీకు వైరు ఇచ్చేను జ్ఞాపకముందా? అప్పుడాయనా మేమూ కష్టపడినా బాధ సర్దుకొంది. మళ్ళీ మామూలు మనిషయ్యేరని ఎంతో సంతోషించేము. ఇంతలోనే మళ్ళీ అది మమ్మల్ని ముంచుతుందని అనుకోలేదు. డాక్టర్లే పెదవి విరిచేస్తున్నార్రా తమ్ముడూ...'

తమ్ముడి చేతులుపట్టుకుని జలజలా కన్నీరు కార్చింది మీనాక్షి.

సుబ్రమణ్యం తలొంచుకున్నాడు. ఇద్దరి శరీరాల్లోనూ ప్రవహిస్తున్న ఒకే రక్తం అలజడిగా ఘోషించింది. అక్కయ్య పచ్చని ముఖాన ఆ పెద్ద కుంకుమబొట్టు ఇక కనిపించదు అనుకుంటే సుబ్రమణ్యం మనసంతా ఏదోలా అయిపోతూంది.


జీవితం మనిషి సృష్టించిన కథ కాదు. కొన్ని, పచ్చినిజాల్తో నిండి మనిషిని ఎప్పుడూ వెన్నుపోట్లు పొడుస్తూనే వుంటుందది! బలవంతుడూ, ధైర్యవంతుడూ, డబ్బున్నవాడూ, పేరుప్రతిష్ఠలతో పెద్దగా బతికినవాడుకూడా మనిషే గనక ఈ ఆటుపోట్లకి జీవితంలో ఎప్పుడో అప్పుడు తలొగ్గక తప్పదు.

మరణం ప్రతి జీవికీ తప్పదని అందరికీ తెలును. అది చెప్పి చెయ్యకుండా వస్తే ఆ పరిస్థితి వేరు. 'ఇదిగో, ఇన్నాళ్ళలోనే వుంది, ఆయువు ముగియటానికి' అని తెలిస్తేనే వస్తుంది చికాకంతా. ఈ కేన్సరు ఒకటి వచ్చి ఈ విషమస్థితిని తెచ్చిపెట్టింది.

పరమేశం గుండె విషయంలోనూ, ఒంటి విషయంలోనూ చిన్నతనం నించి దార్ఢ్యమైన వాడనే పేరు పొందాడు. అలాంటివాడికి ఈ రోగం రావటం బంధువులందరికీ విస్మయం కలిగించింది. సరదాకికూడా అతని జీవితంలో అతను ఒక్కనాడు ఒక్క సిగరెట్టయినా ముట్టి ఎరగడు. వ్యసనాలని చెప్పబడే వాటికి ఆమడ దూరాన వుండే పరమేశం, తనంత ఆరోగ్యవంతుడు లేడని ఎప్పుడూ గర్వించే పరమేశం ఈ రోజు మృత్యువు సన్నిధిలో గిలగిల కొట్టుకుంటూ, భీరువైపోయి పెళ్ళాన్ని పిల్లల్ని తల్చుకుని ఆవురుమంటున్నాడు.

ఏదో చెబుతూనే మీనాక్షి గొల్లుమంది.

వూరుకో అక్కయ్యా. వూరుకో అన్నాడు సుబ్రమణ్యం వార్డంతా కలయ చూస్తూ. మీనాక్షి వూరుకోలేదు.



'ఏమిటో, ఎవ్వరూ దగ్గర లేకపోయేసరికి కాళ్ళూ చేతులూ ఆడలేదురా. అందరికీ వైర్లు కొట్టేశాను. మీ ఆవిడేం అనుకో లేదుగద ? ఇదిగో మీరంతా ఖులాసాగా వున్నారా? బాబు? ఏమిటో ఈ రోగాలు! నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో ఒరేయి. ఆ వెధవ సిగరెట్లు మానేద్దూ...'

సుబ్రమణ్యం నవ్వేడు, వార్డులో ఎవరికీ తన్నువ్వు వినపడకుండా జాగ్రత్తపడుతూ. విశాలమ్మ అతణ్ణి ఎగాదిగా చూస్తూ 'మీరు స్టేషన్నించి ఇంటికి వెళ్ళి వస్తున్నారా?' అంది. తలూపేడు.

'ఇవాళిప్పటివరకు భోజనం పంపలేదు ఇంటినించి' అందావిడ మీనాక్షితో.

డాక్టర్లు వెళ్ళిపోయాక సుబ్రమణ్యం బావ మంచం దగ్గరికి వెళ్ళాడు. పరమేశం ఒంటిమీద తెలివి లేకుండా పడి వున్నాడు. ఎప్పుడో తెలివొస్తే ఏదో ఇంత గొంతులో పోస్తున్నారు. ఆరిపోతున్న ఆ దీపాన్ని కొంతసేపు చూసి, అక్కయ్యకి చెప్పి, అక్కడనించి బయల్దేరాడు. వారు మెట్లు దిగుతూంటే, మెల్లెక్కుతూ అరుంధతి మొగుడు కారేజీతో ఎదురయ్యాడు. ఆయన మొహం బీట్‌రూట్ దుంపలా వుంది!

'మీరా? వచ్చేస్తున్నారా?' అని అడిగి, 'కూర్చోరాండి. గంటలయితే ఏదో చిన్న వెధవలు హాస్పటలంటే ఇష్టం లేక పొకులు చెబుతున్నా రనుకోవచ్చు. పెద్దాళ్ళ కేమైంది? మా తోడల్లుడికేం రోగం చెప్పండి. పేకాడి, పీటకోడు దిమ్మలా పడుంటాడు ఇక్కడికెందు కొచ్చినట్టు? పడుక్కోటానికా?'

సుబ్రమణ్యం నేలమావులు చూడ సాగాడు.

'అన లింతకీ మా ఆవిణ్ణి అనల్లేండి. ఎక్కడికెళ్ళినా చాకిరీ నెత్తికి రాసుక్కూచుంటుంది. దాన్ని ఇక్కడికి వచ్చి కూచోమంటాను. అప్పుడు వాళ్ళే చేసుకుంటారు చాకిరీ. నాకూ పదిరోజులే సెలవుంది లెండి. ఆ తర్వాత మా ఖర్మాన మేం పోతాం. అది కాస్తా గొడ్డులా చాకిరీ చేసి మంచానపడితే నా కెవరు రేపు గొంతులో నీళ్ళు పోస్తారు? మా ఇంటి కెవరొస్తారు?'

సుబ్రమణ్యం ఇంటికి వెళ్ళేసరికి వాతావరణం పుదయం కంటే కొంత ప్రశాంతంగానే వుంది. సావిట్లో అరుంధతి మొగుడి తోడల్లుడు ఆయన చెప్పినట్టే పీటకోడు దిమ్మలా పడుకున్నాడు! తక్కిన మగాళ్ళు ఎక్కడికో బయల్దేరార్ట. పిల్లలు పెరట్లో కర్రలూ కంపలూ పట్టుకుని యుద్ధాలు చేస్తున్నారు. అరుంధతి వంటగదికీ సావిడికీ నడుమ చాపేసుకు పడుకుంది. ముత్యం ఈజీచెయిరులో కాళ్ళూపుతూ 'కిల్లాడి దొంగ'లో లీనమైపోయి వుంది. సుబ్రమణ్యం చొక్కా పాంటూ విప్పి లుంగీతో, వీధరుగుమీద వో మంచం వంటే వాల్చుక్కూచున్నాడు. అక్కడ నీడగా, కొంత చల్లగా వుంది. సుందరి వచ్చి 'ఎలా వుంది అన్నయ్యకి?' అని అడిగింది.

'అన్‌కాంషస్‌గా పడి వున్నాడు' అని చెప్పాడు సుబ్రమణ్యం. ఎండలో వచ్చాడేమో గొంతు ఆర్చుకు పోతూంది. 'మంచి నీళ్ళిస్తారా?' అన్నాడు.

మంచినీళ్ళు తెచ్చి గ్లాసందిస్తూంటే చెయ్యి తగిలి, వాణికీ, తొణికి, కొద్దిగా నీళ్ళు మీద పడినాయి. 'మీ ఆయనెక్కడా కనిపించరేం?' అడిగాడు సుబ్రమణ్యం నవ్వుతూ.

'ఆయనీ వూరు రావాలేగాని ఇక్కడ లక్ష వ్యాపకాలండీ ఆయనకి. స్నానంచేసి వెళ్ళిపోతారు. రాత్రికే వస్తానని చెప్పారు.'

'పాపేది? ఆడుకొంటూందా పెరట్లో? ఒక్కతేనా పాప?'

'ఆఁ...అదే. పిలవనా? ఒద్దు లెండి. దానికి డబ్బుల ఖర్చుం పట్టుకొంది. మనిషిని చూస్తే పైసలడుగుతుంది.'

ఇద్దరూ నవ్వుకున్నారు.

సుందరి పేక తీసుకువచ్చి మంచం మీద కూర్చుంది. సుబ్రమణ్యంలోని మగతనం కొంచెం జంకింది అది ఎవరయినా చూస్తారేమోనన్న బెదురు. చూస్తే బాగుండదని జంకు! వద్దని వారించబోయాడు గాని సుందరి పూర్వ పరిచయాన్ని గుర్తుకు తెస్తూన్నట్టు కన్ను మలిపి కొంటెగా నవ్వగానే వ్యామోహితుడయి ఆవిణ్ణి తాకుతూ కూర్చుని, ఇద్దరూ పేకాట ఆరంభించారు. వాళ్ళాట సాయంత్రందాకా సాగింది.

నాలుగున్నరకి హాస్పటల్‌నించి విశాలమ్మ వచ్చింది, అరుంధతి మొగుడితో కలిసి. ఆవిడ రాత్రి భోంచేసి మళ్ళీ హాస్పటల్‌కి వెళ్ళిపోతుందిట. మళ్ళీ మర్నాడు సాయంత్రమే రావటం. ఇలా తమ సుఖం విన్నరించకుండా ఏ చోటుకి ఎలాంటి పరిస్థితుల్లో వెళ్ళినా దినచర్యని ఒక క్రమ 'పద్ధతి'లో పెట్టుకొంటారు కొంత మంది. ఎవరేమనుకున్నా వాళ్ళకి పట్టదు

(శ్రీవారు:) వకు టైమయింది- భోజనం వడ్డిస్తావా..? ఇంక ఈ రోజంతా ఆ పుస్తకంలో వున్న ముగ్గులన్నీ అలా వేస్తూనే ఉంటావా.



తలా తొక్కా కందకుండా వుండటమే కావల్సింది అనుకున్నాడు సుబ్రమణ్యం.

ఊళ్ళో ఎవరో తెల్సిన వాళ్ళింటికి పెళ్ళి వచ్చింది కళ్యాణి అని ఒకావిడ. అత్యాధునికంగా వుందావిడ వేషం. సాయంత్రము అవనిచ్చి ఆడాళ్ళు జుత్తులు విప్పుకుని ముస్తాబులు మొదలుపెట్టారు.

'అదిగో...ఇక్కడ ముడ్వన వుండాలి. పిన్రా ?'

'పౌడరిలా చేతిలో వెయ్యండక్కయ్యగారూ.'

'ఈ జాకెట్టు ఈ చీర మీదికి నప్పుతుందంటారా?'

'అబ్బబ్బ! తిలకం ఎక్కడ తగలేసేరో, పిల్ల వెధవలు !'

'ఇదేం కొంప ! బట్ట కట్టుకుందామంటే ఇంత పిసరు మరుగు లేదు గదా. ఎక్కడికక్కడ ఈ మగాళ్ళూరూ...'

ముస్తాబులు ముగిసేసరికి గంట పట్టింది, టైము. సినిమాకా ? షికారుకా ! వీళ్ల హడావిడి అనుకున్నాడు సుబ్రమణ్యం. వాళ్ళంతా రెండు బాచిలుగా విడిపొయ్యారు. ఒకబాచి హాస్పటల్‌కి వెళుతుందిట. పేషెంటుని మొదట చూచి, తర్వాత హాస్పటల్లో వార్డులన్నీ చూపిస్తార్ట వాళ్ళు. రెండో బాచి బీచికట ! ప్రయాణం ! సుందరి నీలం రంగు వైలెక్సు చీరెలో ఒయ్యారాలు పోతూ వచ్చి, 'లీలాలో మాంచి ఇంగ్లీషు పిక్చరొచ్చిందిట. వెళదాం రండి' అంది.

'అందులో ముద్దులుంటాయి, అవి నాకొద్దు' అన్నాడు సుబ్రమణ్యం

వీళ్ళే చుట్టాలు

నవ్వుతూ.

'నాక్కావాలి. రండి. నయించకపోతే కళ్ళుమూసుక్కూచోండి.'


'మీ ఆడాళ్ళంతా వెళ్తున్నారేటో. వాళ్ళెంబడి మిమ్మల్ని రమ్మన్లేదా?'

'వాళ్ళు పిక్చరుకి వెళ్ళర్ట. ఇంతకీ మీరొస్తారా, రారా?'

మళ్ళీ అదే చూపు ... చలించిపోయి మేనక వెంట విశ్వామిత్రుళ్ళా పరిగెత్తాడు. రాత్రి ఇంటికి వచ్చేసరికి, సుందరి మొగుడు అప్పటికే ఇల్లు చేరి పడుకున్నాడు. సుందరి కూతుర్ని బీచికి వెళ్ళిన వాళ్ళతో పంపేసింది. తల్లి వూసక్కర్లేనట్టు ఆ పిల్ల వాళ్ళతో వెళ్ళిపోయింది. బట్టలు మార్చుకొంటుంటే ఇద్దరాడాళ్ళు ఏదో మెల్లిగా సణుక్కోడం వినిపించింది సుబ్రమణ్యానికి. 'అసలా మొగుడికి బుద్ధుంటే దానాటలిలా సాగేవి కావు' అనుకుంటున్నారు వాళ్ళు!

ఉదయం తొమ్మిది పది మధ్య రిక్షా దిగేడు మీనాక్షి, సుబ్రమణ్యాల తండ్రి వైకుంఠ రామయ్యగారు. ఆయన్ని కొడుకు హాస్పటల్‌కి తీసికెళ్ళాడు. తండ్రిని చూస్తూనే మీనాక్షి బావురుమంది. ముసలాయన చొక్కాతో కళ్ళొత్తుకుని 'నిక్షేపంలాంటి సంసారం. నీకెలాంటి చెడురోజులొచ్చేయ్ తల్లీ' అని వాపోయాడు. ఆయనకి ఇద్దరు కొడుకులూ, ఒక కూతురూ సంతానం. పెద్దవాడు సుబ్రమణ్యం ఎమ్మెస్సీపాసయి లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి నాలుగేళ్ళ క్రితం పెళ్ళయింది. రెండోకొడుకు సుబ్రమణ్యం కన్నా ఆరేళ్ళు చిన్న. హైస్కూలు చదువు చదువుతూండగా వోనాడు తలకి దెబ్బ తగిలి మతిస్థిరం తప్పింది. మీనాక్షి వీళ్ళిద్దరికన్నా పెద్దది. కూతురి పెళ్ళి వైకుంఠరామయ్యగారు చాలా వైభవంగా చేశారు. పాతికెకరాల పొలం వుంటే అందులో కొంత అమ్మేసాడు మీనాక్షి పెళ్ళి ఖర్చులకోసం. అప్పుడే ఒకసారి సుబ్రమణ్యం పేచీ పెట్టాడు. తనకేం మిగల్చకుండా ఆస్తి అంతా అల్లుడికి ధారపోస్తున్నారని. వైకుంఠ రామయ్యగారు పెద్దకొడుకుని నోరుమూసుకో మన్నారు. కూతురి విషయంలో ఎవరేం అడ్డు తగిలినా ఆయనకి కోపం వచ్చేస్తుంది. ఖర్చు బోలెడయితే అయిందిగాని ఉత్తముడు భర్తగా దొరికాడు కూతురికని సంతోషించేరు. లక్షణమైన సంసారం. విధినిక్షేపాలు పిల్లలు, అనుకొంటుంటే ఈ పిడుగుపాటు వచ్చి పడింది. తల్చుకొంటుంటే ముసలాయన గుండె చెరువయిపోతూంది! కూతురిచ్చిన వైరు చూచుకుని బెంబేలెత్తిపోయి పెట్టేబేడా పట్టుకుని ప్రయాణమయ్యాడు.

డాక్టర్ని బతిమలాడాడాయన, యెంత డబ్బయినా సరే ఖర్చు పెడతాను, తగ్గేట్టు చెయ్యమని. ముసలాయన తీరుతెన్నులు చూస్తే సుబ్రమణ్యానికి ఆ నిమిషంలో ఆ మిగతా పొలంకూడా ఆయనమ్మేయగలడనిపించింది. వెన్ను చరుచుకున్నాడతగాడు. పరమేశానికి వుద్యోగం మంచిదే. సంసారానికి పోను కొద్దో గొప్పో అతను వెనకవెయ్యక పోలేదుగాని ఈమధ్య కొన్ని నెలలయి ఆరోగ్యం క్షీణించటాన మందులకీ, డాక్టర్లకి ఆ డబ్బు కాస్తా హరించుకు పోయింది. వున్నది అయిపోగా అప్పులు కూడా చేశారు. పరమేశానికి తల్లి దండ్రుల్లేరు. వాళ్ళతరఫున ఆస్తిపాస్తులుకూడా యేం లేవు. అడపా తడపా వైకుంఠ రామయ్యగారు అల్లుణ్ణి ఆదుకున్నా ఆరోగ తీవ్రతలో, డబ్బు మంచినీళ్ళలా ప్రవహించే ఆ ఉరవడిలో ఆయన సాయం ఏమూలకి? పరమేశానికి వచ్చిన జబ్బు తగ్గేది కాదని వెల్లడి అవటంతో అప్పులుకూడా ఆచుట్టుపక్కల ఎవ్వరూ ఇవ్వటం మానేశారు. ఇచ్చినవి



వీలా రాజట్టుకోటమా అన్న ఆత్రంలో వాళ్ళున్నారు. ఇది ఆ ఇంటి పరిస్థితి. సుబ్రమణ్యం మనస్థితికూడా యేం బాగో లేదు.

ఇంటికి వెళ్ళేసరికి, బయట కెళ్ళే వాళ్ళూ, అట్నించి వచ్చేవాళ్ళూ వాళ్ళ కబుర్లూ, కేకలూ, పిల్లల అల్లరితో నానా గందరగోళంగా వుంది ఇల్లు. సుబ్రమణ్యానికి వళ్ళు మండిపోతూంది. అక్కయ్యకి బుద్ధి లేదు. డబ్బు లేదు. జరుగుబడి లేదంటూ ఎందుకు వీళ్ళందర్నీ పిల్చి నెత్తికెక్కించుకుంది? 'బజారుకి వెళ్ళాలి, కూరలకి రూపాయి వుంటే ఇమ్మంది అమ్మ' అంటూ వచ్చేడు వొ కుర్రాడు. సుబ్రమణ్యం తిక్కరేగినట్టు వాణ్ణి ఒక్క కసురు కసిరి, ఆ కోపంలో ఏదేదో అనేశాడు. ఆ కుర్రాడు వెళ్ళి వాళ్ళమ్మతో ఏం చెప్పాడో ఆ వార్తలా పాకిందోగాని వున్నట్టుండి వాతావరణంలో మార్పు వచ్చేసింది. నవ్వులూ, కేకలూ సర్దుకున్నాయి. పిల్లలు అల్లరి పెడితే మునుపట్లా పెద్దవాళ్ళు వాళ్ళను వుపేక్షించి వదిలేయటం లేదు. ధబ్బు ధబ్బుమని బాది వాళ్ళనోళ్ళు మూతలు పెడుతున్నారు. అస్తమానం ఎవరో ఒకరువచ్చి వరండాలో వాలుకుర్చీ వేసుక్కూచున్న సుబ్రమణ్యాన్నిజూలో జంతువుని చూసినట్టు విచిత్రంగా, కుతూహలంగా చూసి వెళ్ళిపోతున్నారు.

మర్నాడు —

'వైరు చూసుకుని వున్నపళంగా పరిగెత్తుకొచ్చేను, పైసా వట్టాకుండా. ఒక్కసారి వూరెళ్ళి వస్తాను.' అన్నారు వైకుంఠ రామయ్యగారు, కొడుకుతో.

'డబ్బు పట్టుకు వస్తారా?' అని అడిగేడు సుబ్రమణ్యం.

'తేవద్దుటా మరీ...పరిస్థితి ఇట్లా వుంది. ఖర్చులు బోలెడున్నాయి'

పొలంవూసు ఎత్తాడు సుబ్రమణ్యం. డబ్బు ఎక్కణ్ణించి తెమ్ముకున్నా తన కక్కర్లేదుగాని ఆ పొలం ఏం చెయ్యటానికి వీల్లేదన్నాడు. అదమ్మితే ఆ డబ్బు తనకే చెంగుతుందన్నాడు.

'చదువుకున్న వాడివి. బోల్డుమంది కుర్రాళ్ళకి పాఠాలు చెబుతున్నవాడివి. పరిస్థితి చూస్తూ ఇట్లా మాట్లాట్టం ఏం బాగోలేదురా...' అన్నారు వైకుంఠ రామయ్యగారు.


'ఇంతకు మునుపు ఈ విషయం కదిపితే ఇట్లాగే మాట్లాడారు. ఆ తర్వాత ఎన్ని వుత్తరాలు రాసినా వూరుకున్నారు... నాకూ సంసారం పిల్లలూ వున్నారు. నాకూ ఖర్చులుంటాయి. ఇది మీరు ఆలోచించాలి...'

'ఒరే మణ్యం...నీకేంరా మగడివి. ఎమ్మెస్సీదాకా చెప్పించి నీకో ఆధారం కల్పించానా? మీ అక్కకేం వుందిరా. రేపు అతగాడేదేనా అయితే దానికేది దారి? నా దగ్గరేగదా పెట్టుకోవాలి దాన్నీ, పిల్లల్నీను. అవతల నీ తమ్ముణ్ణి చూస్తే ఇంకా అధ్వాన్నం. మతి స్థిరంలేనివాడెలా బ్రతుకుతాడు? వాడి పేర్న నాలుగు రాళ్ళన్నా వుంచకపోతే వాడి బతుకెలా వెళుతుంది ?'

'అయితే ఆ పొలం తాలూకు డబ్బు పైసా నాకు ముట్టదంటారు. అవునా?'

సుబ్రమణ్యం కేకలు విని ఇంట్లో వున్నవాళ్ళంతా ఆ గదివేపు రావటం మొదలెట్టారు.

'నువ్వు బొత్తిగా స్వార్థపరుడివి అయిపోయావు. ధర్మం కర్మం ఆలోచించక మాట్లాడుతున్నావు. నిజానికి ఇలాంటి పరిస్థితిలో ఇంటి పూచీ కొంత నువ్వు వహించాల్సింది! ఇంటికి పెద్ద కొడుకువి! బాగా గడిస్తున్నవాడివి! వుపకారం ఏం లేకపోగా తమ్ముడికీ



అక్కకీ అన్యాయం చేసేయినా వున్నదేదో వూడ్చి నీకు పెట్టేయమంటున్నావు బాగుందిరా అబ్బీ, బాగుంది. నిన్ను చదివించటం అసలు నా పొరబాటైంది. చదువు సంస్కారం నేర్పుతుందనుకున్నాను. స్వార్థం మప్పుతుందనుకోలేదు.'

'అయినవాళ్ళ కవసరాలకి కావాలంటే పైసా పుట్టదు. ఇష్టమైతే ఎక్కడెక్కడి వాళ్ళనీ లెచ్చి పీకెలకెక్కించుకు పోషించటానికిమాత్రం డబ్బు వచ్చి పడుతుంది...'

'మవ్వంటున్న దేమిటో నా కర్థం గావటం లేదు' అన్నారు వైకుంఠ రామయ్యగారు.

'మీ తీరుతెన్నులేమిటో నాకూ బోధపట్టంలేదు. డబ్బుకి కటకట లాడుతున్నామంటున్న అక్కయ్య ఇల్లేనేమిటి ఇది? ఎందుకు ఇంతమందిని రావించి తందనాలాడిస్తున్నట్టు ?'

'ఒరేయ్! వూరుకో! వూరుకో! వాళ్ళు వింటే బావుండదు.'

'ఏం, ఎందుకు బావుండదు? ఏం చేస్తారేమిటి నన్నంతా...' శివమెత్తినవాడిలా చిందులు తొక్కాడు సుబ్రమణ్యం.

ఈ జగడం అయిన మరో గంటనించి వచ్చిన చుట్టాలంతా ఒకళ్ళా ఒకళ్ళా పెట్టెలూ, బెడ్డింగులూ సర్దుకోడం ఆరంభించేరు. ఇరవైనాలుగ్గంటలు తిరక్కుండా ఎక్కడివాళ్ళక్కడికి ప్రయాణమై పోయేరు.

తండ్రితో హోరాహోరి పోట్లాడి, నెగ్గలేక, వచ్చినపని అవలేదన్న వుక్రోషంతో, వచ్చిన చుట్టాల నందర్నీ వెళ్ళగొట్టించి మరీ బయల్దేరేడు సుబ్రమణ్యం.

'మరో రెండు రోజులుండ రాదుటా? ఆయన చూస్తే అలా వున్నారు, నువ్వూ వెళ్ళిపోతావా?' అంది మీనాక్షి బేలగా, తమ్ముడితో.

'శలవులేద'ని చెప్పి ప్రయాణమయ్యాడు. ఇంకా శలవు అయిదు రోజులు వుంది.

బండి బందరువేపు పరిగెత్తింది. ●



ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

కల్యాణి ఆ ఆఫీసులో కొత్తగా చేరింది. అక్కడ పని చేస్తున్న వారందరిలోనూ మురళిపై ఆమెకి సదభిప్రాయం ఏర్పడింది. ఈ సదభిప్రాయమే ఆమెని అతనికి సన్నిహితురాలిగా చేసింది. ఆఫీసులో తోటివారి విసుర్లు ఆరంభమయ్యాయి. ఒకరోజు కల్యాణి తన పుట్టుపూర్వోత్తరాలని మురళికి చెప్పుకున్నది. మురళి పూర్తిగా వినకుండానే ఆమెనుంచి సెలవు తీసుకున్నాడు. కల్యాణి మనసు పరిపరివిధాల పోయింది. ఆమె వేశ్యజాతిలో పుట్టడమే అందుకు కారణం. తను ఎంత నీతిగా బ్రతుకుతున్నా ఈ సమస్య వెన్నాడుతూనే వుంది. మురళి కల్యాణిని పెళ్లి చేసుకోడానికి సిద్ధమయ్యాడు. వాను పిన్నికూతురు సీత. బొంబాయిలో కాలేజీలో చదువుకుంటున్నది.

7

మరో పదిరోజులు గడిచిపోయాయి. 'సీతా, ఈ పూట నాకోసం వంట చెయ్యకు. ఓ స్నేహితుడు భోజనానికి పిలిచాడు' అన్నాడు సత్యం సాయంకాలం ఆఫీసునుంచి వస్తూనే.

ఒక్కక్షణం ఏదో అనుమానంతోనే అతని కళ్లలోకిచూసి 'సరే' అనేసింది సీత.

ఆ రాత్రి అతను తిరిగి వచ్చాక అడగకూడదనుకుంటూనే మళ్లీ అదే ప్రశ్న వేసింది సీత. సమాధానంగా అదేహోటలు పేరు చెప్పాడు సత్యం—ఓ మూల వళ్లు మండుకుపోతున్నా మరేమీ అడగలేదు సీత. కాని ఆ తరువాత నెలరోజులలో ఏడెనిమిది సార్లు అతను పార్టీలు అంటూ బయట తిని రావటం అలా తినివచ్చిన ప్రతిసారి తనని దగ్గరకు తీసుకోబోయేసరికే తనకి భళ్లున వాంతి వచ్చినంతపని కావటం ఇంక ఇది భరించటం తన వశం కాదన్నట్లు ఓసారి అడిగేసింది 'మీనోరు ఏదో మసాలావాసన వేస్తోంది — నిజం చెప్పండి—మీరుకూడ అవన్నీ తిన్నారు కదూ.'

'అలా నిలదీసినట్లు అడుగుతున్నావేమిటి—ఔను తిన్నాను — పదిమందిలోకి వెళ్లినప్పుడు మనంకూడా సరదాగా వాళ్లతో కలిసిపోవాలి. లేకపోతే ఇదెక్కడి మాలోకంరా అన్నట్లు వాళ్లంతా వెక్కిరిస్తారు.'

'వాళ్లంతా వెక్కిరిస్తారు అని వంక పెట్టకపోతే మీకే తినాలనిపించింది అని చెప్పరాదూ.' ఉడికిపోతూ మరో ప్రశ్న వేసింది సీత.

'ఔను నిజమే—నాకే తినాలనిపించింది మాటవచ్చింది కాబట్టి చెప్తున్నాను—పుట్టినప్పటి నుండి వున్న అలవాటు దాన్ని నీకోసం నేను మానుకోలేను—అయినా ఆ అలవాటు ఏమీ సిగ్గుచేటయినదీ తప్పుపనీ కాదు—' గుంజుకున్నాడు సత్యం.

'తప్పా ఒప్పా సంగతికాదు—నాకు దానిపేరు చెప్తేనే అసహ్యం—నేనామాట మీకు ముందే చెప్పాను. నా కోసం ఆ మాత్రం చిన్నత్యాగం చెయ్యలేనా అన్నట్లు మాట్లాడారు అనాడు — అంతేకాదు గొప్పగా ప్రమాణం కూడ చేశారు.' ఉక్రోషంతో కళ్లలో నీళ్లు తిరుగుతూంటే ఎత్తిపొడుపుగా అంది సీత.


'నిజమే నీకు మాట ఇచ్చాను—కాదనను ఆహరపు అలవాట్లలో మార్పు తెచ్చుకోటం ఏమంత కష్టంకాదని అప్పుడు భ్రమపడ్డాను—ఆ సంగతి ఒప్పుకోటానికి నేనేం సిగ్గుపడను—కాని రాను రాను నీ చేతి వంట తింటూవుంటే జిహ్వ చచ్చిపోయి తిండికే మొహం వాచిన వాడిలా అయిపోతున్నాను. అంటే నీకు వంట

లేకాదు అని చెప్పటం నా వుద్దేశ్యం కాదు—ఆ రకం భోజనంతో నేను తృప్తి పడలేక పోతున్నానంతే—కోటి విద్యలూ కూటికొరకే అన్నట్లు మనిషి ఏ వుద్యోగం చేసినా ఏ వృత్తి అవలంబించినా ఈ జానెడుపొట్ట తాపత్రయం కోసమే—ఉదయంనుంచి సాయంకాలందాకా ఫైళ్లలో తలదూర్చి బుర్రంతా వేడెక్కించుకుని ఇంకా ఓవర్‌టైములు కూడ పనిచేసి ఒళ్లు వంగగొట్టుకుని సంపాదించుకుంటూకూడ తృప్తిఅయిన తిండికి కూడ మొహం వాచిపోవటం నావల్ల కావటంలేదు—జిహ్వ కోరిన తిండికి కూడ నోచుకోలేని దౌర్భాగ్యుడిగా బ్రతకటం నావల్లకాదు—నేను మాటతప్పినవాడిని ప్రమాణాలుచేసి నిలబెట్టుకోలేకపోయినవాడినీ అని నువ్వు చెప్పినా సరే. నేను ఇకనుండి ఈ పద్ధతిలోనే నడవదలుచుకున్నాను.'

'మీరు ఏమీ వదులుకోలేకపోయినప్పుడూ జిహ్వకోరే రుచులని వదులుకోలేక పోయినప్పుడు హాయిగా మీ కులం అమ్మాయినే చేసుకునివుంటే తీరిపోయేదిగా — ఎవ్వరికీ ఏ బాధా లేకుండా సుఖంగా వుండేవారు. నన్ను మభ్యపెట్టి పెళ్లిచేసుకుని తీరా ఇప్పుడిలా వంచించే పరిస్థితి ఎదురవకపోయేది.'

'నువ్వేదో మీ కులం గురించి అంతగా పొంగిపోయి గొప్పలు చెప్పుకోకు — కోడిపులావ్ వుంటేనే కాని ముద్ద ఎత్తలేని మీ కులం వాళ్లని చాలామందిని చూపిస్తాను—ఇంట్లో శ్రీరంగనీతులు వల్లిస్తూ మిలిటరీ హోటళ్లలో ఆకలి తీర్చుకునేవారు ఎంతమందివున్నారో లెక్క చెప్పమంటావా— అంతదాకా ఎందుకు మొన్న మా ఫ్రెండు ఇచ్చిన పార్టీకి వచ్చిన వాళ్లల్లో అరడజను మందయినా వున్నారు మీ కులం వాళ్లు! వాళ్లకి వేరే వెజిటేరియన్ మీల్సు ఏర్పాటు చేసినా మా టేబిల్సు మీదికే ఎగబడ్డారు, అందులో సగం మంది—దానికేం చెప్తావు.'

'ఎవరో ఏదోచేస్తే దానికి నా బాధ్యత ఏమీలేదు—కోడిగుడ్డు కూడా ముట్టుకోని క్రిష్టియన్ ఫ్రెండు వుండేది నాకు. ఎవరి ఇష్టం వాళ్లది. అలాగే మీరూ వుండగలరనుకుని మీరు మాట ఇవ్వగానే నమ్మేశాము...భర్త ఇష్టప్రకారం నడుచు



కూటూ! అతనికోసం తన ఆహారపు అలవాట్లు మార్చుకునేవారు వుంటే వుండవచ్చు...కాని నాకు ఆ పదార్థాల పేరు చెప్తేనే అసహ్యం. ఆ సంగతి మీకూ తెలుసు.'

'నేను కాదనటంలేదు. అందుకే నిన్ను తినమని బలవంతం చెయ్యటంలేదు. వండి పెట్టమని అంతకన్నా అడగటంలేదు ... రేపే నేను వంటకి వో మనిషిని మాట్లాడుకుంటాను. నీ వంట నువ్వు విడిగా, మడిగా నువ్వు వండుకో' ఇంక తన నిర్ణయం మారదన్నట్లు చెప్పేశాడు సత్యం.

అలాంటి వ్యక్తితో ఇక వాదించ దలుచుకోలేదు సీత — అయినా, ఏదో నలుగురితో సరదాకి హోటలుకి వెళ్ళినప్పుడు అలా చేశాడే కాని ఇంటిలో కూడ ఆ వంట వండించుకుని తింటాడని నమ్మకం కలగటం లేదు — అతనన్న మాటలన్నీ కేవలం వాదనకోసమనీ తన మాటకి మాట సమాధానం చెప్పటం కోసమనీ అన్నాడేమో అనే ఆశని పూర్తిగా చంపుకోనూ లేక, ఒకవేళ భర్త నిజంగా అన్నంత పనిచేస్తే ఇక ఆ యింట్లో తను కాపరం చెయ్యటం ఎలాగా అనే భయాన్ని వదుల్చుకోలేక ఆ రాత్రల్లా నిద్దరకూడ పోలేదు సీత — ఏ తెల్లవారగట్లో వో కునుకుపట్టి కాస్త ఆలశ్యంగా మెలకువ వచ్చిన ఆమెకి సత్యం ఎవరి

ఆచరణలో ...

తోనో మాట్లాడుతున్నట్లు అనిపించి ఒక్క క్షణం చెవులు రిక్కించుకుని వింది ఆ మాటల సారాంశం అర్థం అయేసరికి సీత ఒంటినిండా తేళ్ళూ జెర్రులూ పాకినట్లయింది. ఇంక ప్రపంచం మొహం చూడకుండా ఆ గుక్కెడు ప్రాణం తీసేసుకుంటే తీరిపోతుంది అన్నంత దుఃఖమూ, కసీ కలిగాయి. సత్యాన్ని గదిలోకి పిలిచి మళ్ళీ నిన్నటిలా పోట్లాట పెట్టుకోవాలనీ, ఆ పనిపిల్ల కనక వంటచెయ్యటం మొదలుపెడితే ఆ యింట్లో తను ఒక్క క్షణం అయినా వుండననీ చెప్పాలనిపించింది — కాని, చివరికి ఏమీ చెయ్యలేని బలహీనత ఏదో ఆవరించినట్లయి కాస్సేపు కళ్ళుమూసుకు పడుకుని ఆ తరువాత మెల్లిగాలేచి బాత్‌రూమ్ వైపు వెళ్ళి మొహం కడుక్కుని వచ్చింది — మామూలుగా కాఫీ కలిపి భర్తకో కప్పు అందించి తనూ తాగింది. తరువాత స్నానం చేసివచ్చి వంట ప్రయత్నం చేస్తూంటే వో అనుమానం వచ్చింది, వంట ఇద్దరికీ చెయ్యటమా తన ఒక్క దానికీ చేసుకోవటమా అని. సీతసంశయం గ్రహించినట్లే అన్నాడు సత్యం.

'సాయంకాలం నుంచి అంబుజం నాకు కూరలూ అవీ చేసిపెడుతుంది.' అని.

అణచుకోలేని అసహ్యాన్నంతటినీ కళ్ళల్లోనే నింపుకుని వో సారి భర్త వంక చూసి మొహం తిప్పేసుకుంది సీత, ఆ పూట గడిచిపోయింది.

ఆ తరువాతనుంచీ రోజూ రెండు పూటలా అంబుజం సత్యానికి మాంసాహారపు కూరలూ పులుసులూ తయారు చేసి టేబిలుమీద పెట్టి వెళ్ళిపోయేది. సీత తను వండిన వంటలో అన్నం, అతను కావాలంటే ఏవైనా ఆధరవులూ వడ్డిస్తూండేది — వంటగది అంబుజం ఉపయోగిస్తూందని సీత వరండాలో వంట చేసుకోటం మొదలుపెట్టింది — ఈ విధంగా ఈ సంసారం ఎన్నాళ్ళు గడుస్తుంది. అనే ఆలోచన అప్పుడప్పుడు వచ్చినా పైకి ఏమీ అనకుండానే రోజులు గడిపేయటం నేర్చుకుంది.

సీతకి నెలలు నిండుతున్నాయి.

'ఈ సమయంలో నీకు మనిషి సాయం వుంటే బాగుంటుంది కదూ' అన్నాడు వో రోజు సత్యం.


'జరిగే వాళ్ళకి ఎన్ని చేసుకున్నా బాగనే వుంటుంది. నాకు అలాంటివన్నీ ఎలా కుదురుతాయి — పై పనులు చూడటానికి అంబుజం వుండనేవుంది పురుడు ఎలాగూ ఆస్పత్రిలోనే పోసుకుంటాను కదా — ఆ పదిరోజులూ బ్రెడ్డూ పాలూ తినుకుని గడిపేస్తాను. ఆ తరువాత ఇప్పటిలాగే నా వంట నేను వండుకుంటాను.' అంది సీత పొడి పొడిగా.

సత్యం మరేమీ అనలేదు.

వో ఉదయం ఎనిమిదిగంటల ప్రాంతంలో పండంటి పాపాయిని కంది సీత ఆస్పత్రిలో. రోజూ రెండుపూటలా వచ్చిచూసి వెళ్తున్నాడు సత్యం. రెండోరోజు సాయంకాలం వెంటవచ్చిన వాళ్ళని చూసి గతుక్కుమంది సీత — వాళ్ళు అతని తల్లి తండ్రీను.

సత్యం మద్రాసు వచ్చేశాక వాళ్ళ వాళ్ళకి పుత్తరాలు వ్రాయటం మానలేదు. సీతనికూడ వాళ్ళవాళ్ళకి పుత్తరం వ్రాయమంటే నాతో వాళ్ళకెవరికీ సంబంధం లేదని నాన్నగారు అప్పుడే చెప్పేశారు అందర్నీ వదులుకునే వచ్చాను నేను అని సమాధానం చెప్పేది.

సత్యం తల్లిదండ్రులయినా మొన్న మొన్నటిదాకా అతని పుత్తరాలకి సమాధానంకూడ వ్రాసేవారుకాదు తరువాత



క్రమంగా కోపాలూ తాపాలు అన్నీ మరిచిపోయారు. తమకి మనవడు పుట్టబోతున్నాడని తెలిసి కొడుకునీ కోడల్నీ చూడాలని వాళ్ళు వచ్చేసరికి నిజంగా మనవడే పుట్టటం రెండురోజులు గడిచిపోవటం జరిగిపోయింది.

సీతతో ఏవేవో ఖబుర్లుచెప్తూ వాళ్ళంతా ఉప్పొంగిపోతున్నారు—అత్తగారి మాటలవల్ల సీతకి తెలిసిం దేమిటంటే, 'సీత తండ్రి కుటుంబం ఆ ఇల్లు ఖాళీ చేసేసి ఎక్కడో దూరంగా ఏమాత్రం సౌకర్యం లేని మరో చిన్నయింటికి మారిపోయారని—చిదంబరాన్ని ఎవరైనా అతని పిల్లల విషయం అడిగితే మాకు ఒక్కతే అమ్మాయి దానికి చాలరోజుల క్రిందటే పెళ్ళి అయిపోయింది. అది అత్తవారింట్లో సుఖంగా కాపురం చేసుకుంటోంది అని స్పష్టంగా చెప్తున్నాడని.' వింటున్నసీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నవనీతం లాంటి తండ్రిమనస్సు పాషాణంగా మారిపోవటానికి తనప్రవర్తనే కారణం... ఆ చుట్టుప్రక్కల వాళ్ళకీ, సత్యం కుటుంబానికీ తమమొహాలు చూపించలేక ఉన్న యిల్లు వదుల్చుకుని దూరంగా ఎక్కడికో పారిపోయేలా చేసింది తనే... అనాడు సత్యం. 'నీకోసం ఏం చెయ్యమన్నా చెయ్యటానికి నేను సిద్ధంగా ఉన్నాను అలాంటిది కొంతంత ఆహారపు అలవాట్లు మార్చుకోలేనా' అంటూ సున్నితంగా తన గడ్డం ఎత్తిపట్టుకుని అనురాగంతో తనకళ్ళల్లోకి చూస్తూంటే తను ఈ ప్రపంచమే మరిచిపోయింది కాని అదే సత్యం కొన్ని నెలలయినా గడిచి గడవకముందే తన భోజనానికీ వంటకీ కావలసిన ఏర్పాట్లు విడిగా చేయించుకుంటాడు అని, తను కాస్తయినా వూహించగలిగి వుంటే తల్లి తండ్రులకి అంతటి మనస్తాపం కలిగించేది కాదేమో —ఏదైనా, జరిగిపోయిన దాని కిప్పుడు విచారించి ప్రయోజనంలేదు—' అనుకుంది.

మర్నాడు అన్నం తినవచ్చునని డాక్టరు చెప్పినా బ్రెడ్డూ పాలతో సరిపెట్టుకుందామనుకుంది సీత—కాని అత్తగారు ఇంటికి వెళ్ళిపోతూ, 'నేను ప్రొద్దున్న పదకొండు గంటలకి చారూ అన్నం తెస్తాను—లేప టికి కూరలేం వద్దులే కొంతంత కారప్పొడి మాత్రం తెస్తాను.' అని అంటూంటే మరేమీ అనలేక వూరుకుంది.

మర్నాడు ఆవిడ తెచ్చిన అన్నం తింటున్నంతసేపూ సీత కళ్ళల్లో అంబుజమే మెదలసాగింది.


'ఈ అన్నం అంబుజం వండినది. ఈ చారు అంబుజం కాచినది—వాళ్ళకోసం వండుకున్న మాంసం కూరల్లో పెట్టిన గరిటలు ఈ అన్నంలోనూ చారులోనూ పెట్టిందేమో' అన్న ఆలోచనతో అసలు అన్నం నోటికే పోలేదు—కాని అత్తగారు ఏమైనా అనుకుంటుందని రెండు ముద్దలు ఎలాగో మింగి చెయ్యి కడుక్కుంది. ఏదో వెలపరంగా వున్నట్లు, కడుపులో దేవుతున్నట్లు అనిపించినా విధిలేక అక్కడున్న పది రోజులూ ఎలాగో గడుపుకుంది. ఇంటికి వచ్చాక మాత్రం ఎవరెంత చెప్పినా వినకుండా తన వంట తను చేసుకోటం మొదలుపెట్టింది. మరో పదిరోజులుండి అత్తగారూ వాళ్ళూ వెళ్ళిపోయారు.

రోజులు ఎలాగో గడిచిపోతున్నాయి—ఓరోజు సత్యం ఓ కొత్త ప్రతిపాదన చేశాడు. బాబుకి పాలతోకలిపి కోడిగ్రుడ్డు ఇవ్వాలని. మొదట వినగానే సీతకి అసహ్యం వేసింది కాని తరువాత, డాక్టరు చెప్తే మందులా త్రాగటం లేదా ఏమిటి, ఇదీ అంతే అని సరిపెట్టుకుంది—సత్యం అంతటితో వదిలిపెట్టలేదు. భోజనాలవేళ బాబుని తనప్రక్కన కూర్చోపెట్టుకోటం తన కూరలూ అవీ కొంచ కొంచ రుచి చూపించటం మొదలుపెట్టాడు. సీతకి ఒళ్ళు భగ్గుమని మండిపోయినట్లయింది.

'బాబుకి అచ్చంగా అన్నీ నా అలవాట్లే రావాలి—ఇంకోసారి మీరిలాచేస్తే బాగుండదు' అంటూ బాబు ముందు ప్లేటు విసురుగా లాగేయబోయింది. సత్యం ఆ ప్లేటు గట్టిగా పట్టుకొని తెచ్చిపెట్టుకున్న శాంతంతో సమాధానం చెప్పాడు.

'బాబు నా కొడుకు—వాడికి అన్నీ నా అలవాట్లు రావాలి. దీనికి అభ్యంతరపెట్టటానికి నీకేం అధికారం లేదు.'

ఒక్కక్షణం అవాక్కయిపోయింది సీత. హక్కులూ అధికారాలూ అంటూ వాదించి తను నెగ్గలేదు. కాని తన బాబుకి అన్నీ తన అలవాట్లే రావాలనీ, తనలాగే వాడు సత్యం అలవాట్లకీ అభిరుచులకీ దూరంగా వుండాలనీ తను ఎంతగానో కోరుకుంది. తల్లిగా తనకి ఆమాత్రం కోరుకునే అధికారం లేదా — అందర్నీ వదులుకు వచ్చిన తను చివరికి తన కడుపున పుట్టిన బిడ్డనయినా తన అభిరుచులకి అనుగుణంగా పెంచుకోలేదా? సత్యం మాంసాహారం తీసుకుంటాడు



[illegible] గత ప్రేమలో చాలాభాగం హరించిపోయేలా చేసి తన జీవితాన్ని మోడులా తయారు చేసాండే, ఇంక ఈ బాబు కూడ అచ్చం తండ్రిలా తయారయితే తను చూసి భరించగలదా. ఇంక తన మాట సాగనే సాగదా. సత్యం పట్టుదల తనకి తెలియనిది కాదు. అతను పంతంకొద్దీ ఏదైనా ఒకమాట అన్నాడంటే ఇంక అలాగే భీష్మించుకు కూర్చుంటాడు. పట్టూ విడుపూ అనేమాటకి అర్థం కూడ తెలియనట్లు ప్రవర్తిస్తాడు ఒక్కోసారి—బాబు విషయంలో తను తన మాట చెల్లనివ్వడని మనస్సుకి రూఢి అయిపోతున్నా లేని బింకం, గాంభీర్యం తెచ్చుకుని అంది, 'బాబు నా కడుపున పుట్టాడు. వాడికి అన్నీ నా అభిరుచులే వుంటాయి. వాడికి కూరగాయలే ఇష్టం అవుతాయి. బలవంతాన మీ తిళ్ళు అల వాటు చెయ్యకండి.'


ఎంత ఫూల్‌వి? అన్నట్లు చూశాడు సత్యం. 'చిన్నతనం నుండీ మనం ఎలా పెంచితే పిల్లలు వాటికే అలవాటు పడి పోతారు—ముందునుండీ అలవాటు లేక మధ్యలో మాలాంటివాళ్ళ మధ్య మసల వలసి వస్తేనే నీలా గట్టునపడ్డ చేపలా కొట్టుకుంటారు — బాబుకి అలాంటి అవసరం పట్టకుండా ముందునుంచే జాగ్రత్త పడుతున్నాను—బాబు చక్కగా

ఆచారాలో ...

బలమైన ఆహారం తీసుకుని నాలా ఆరోగ్యంగా పుష్టిగా వుండాలి. ఎంత సేపూ బీరకాయ, పొట్లకాయ కూరలు తింటూ నీలా ఈసురోమంటూ వుండ నివ్వను.' —

సత్యం వెటకారం చూస్తూంటే సీతకి ఉక్రోషం ముంచుకు వచ్చింది. 'మీ తిండి తినేవాళ్ళంతా బలంగా ఆరోగ్యంగా వుంటారనా మీ ఉద్దేశ్యం? ఆ లెక్కని వాళ్ళకి జబ్బులే వుండ కూడదు—ప్రపంచ జనాభాలో అధిక భాగం మీలా మాంసాహారం తినేవాళ్ళే అయినా ఆస్పత్రులన్నీ ఇలా రోగులతో నిండిపోతున్నాయేం?'—

'వాళ్ళందరి జబ్బులకీ కారణాలు మరేమయినా కావచ్చు కాని, ఆహారలోపం మాత్రం కాదు—ఒకవేళ అదే కారణం అయితే అలాంటి పుష్టికరమైన ఆహారం తీసుకోగలిగే శక్తి వాళ్ళకి లేకపోవటం ముఖ్యమైన కారణం కావచ్చు—అయినా ఆ గొడవంతా ఇప్పుడెందుకు — ప్రపంచంలో ఎన్ని ఆస్పత్రులు వున్నాయి, ఆ ఆస్పత్రులకి రోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు — ఆ వచ్చిన వాళ్ళల్లో శాకాహారులెంతమంది, మాంసాహారులెంతమంది, అసలు వాళ్ళ రోగాలకి కారణం ఏమిటి, పుష్టి



కరమైనా ఆహారం [illegible] పోవటమా లేక మరేదైనా అన్న ఈ స్టాటిస్టిక్సు నాకు అనవసరం ... బాబుకి నా భోజనం పెట్టే మాట మాత్రం ఖాయం...బాబు నా కొడుకు నా ఇంటి పేరుతో నా కులంపేరుతో అందరూ వాడిని గుర్తిస్తారు. నీకు ఇష్టంవున్నా లేకపోయినా ఇది జరిగి తీరుతుంది—వాడికేవో మీ అలవాట్లు పట్టుబడిపో తున్నాయని నువ్వు బాధపడినా నేను చెయ్యగలిగిందేమీలేదు.'

అతని నిశ్చయం వింటుంటే సీతకి పుట్టెడు దిగులూ దుఃఖమూ ముంచుకు వచ్చాయి—ఇంక అతనితో వాదించి లాభం లేదని ఆమెకి అర్థం అయిపోయింది. 'మరోమార్గం ఏదైనా ఆలోచించాలి' అను కుంది.

అందుకని బాబుకి త్వరగా అన్నం పెట్టేయాలని ప్రయత్నిస్తుంటే సత్యం కూడ ఆవేళ్టికే తయారయివచ్చి కూర్చునే వాడు—ఒకవేళ అతను ఇంట్లో లేకుండా చూసి వాడికి హడావిడిగా భోజనంపెట్టే సినా మళ్ళీ తనప్రక్కన కూర్చోపెట్టు కుని, ఏకూరా అన్నమో రెండుముద్దలు పెట్టి తన పంతం నెగ్గించుకునేవాడు—ఇలా బాబు భోజనం విషయమై ఏపూటా తగూ తప్పేదికాదు, అంత జరిగి చివరికి సత్యం మాటే నెగ్గేది—ఇంక ఇది పని కాదని సీత కొన్నిపూటలు తను భోజనం చెయ్యటం మానేసింది.

'ఏం? సత్యాగ్రహం చేస్తున్నావా? ఇలాంటి నిరాహారదీక్షలకి ఈనాడు విలువ లేదు నా దృష్టిలో...'అనేవాడు సత్యం హేళనగా.

ఏం చెయ్యాలో తోచక ఒక్కొక్కనాడు ఏడుస్తూ కూర్చునేది సీత. 'ఛ—ప్రేమ ప్రేమంటూ కళ్ళు మూసుకుపోయి ఈ పెళ్ళిచేసుకున్నాను — అయినవాళ్ళందరికీ దూరం అయ్యాను—ప్రేమించినవాడు ఏవో ఆదర్శాలు, అభిమానాలు వర్ణిస్తూంటే అదంతా నిజమే అని నమ్మాను—తీరా పెళ్ళిఅయాక ఆ మొగుడుచేసిన వాగ్దా నాలు నిలుపుకోకుండా తన ఇష్టంవచ్చినట్లు వుండటమే కాకుండా చివరికి నా కడుపున పుట్టిన బిడ్డనికూడ నా అభిరుచులకి దూరంచేస్తున్నాడు...నేను అన్నీ చూస్తూ

వహిస్తూ పడివుండటంకన్న చేయగలిగింది ఏమీ లేదా? తగవులతో పోట్లాటలతో ఈ సంసారం గడిపేకన్న బాబుని తీసుకుని నేను వేరే వెళ్లిపోతేనో? అందుకు వారు అంగీకరిస్తారా, నువ్వు పోతేపో, బాబుని మాత్రం ఇవ్వను అంటే నేనేంచేస్తాను... ఇవన్నీ నేను ఆనాడు ఎందుకు ఆలోచించ లేదు? వ్యామోహం అనే ఒక మత్తు నన్ను ఆవరించుకుని ఏ విషయాన్నీ ఆలోచించగలిగే శక్తి నాకు లేకుండా చెయ్యటమే కాకుండా ఎవరైనా చెప్పినా వినేస్థితిలో అర్థంచేసుకునె పరిస్థితిలో లేకుండా చేసింది—లేకపోతే ఆనాడు అమ్మానాన్నగారు అన్నివిధాల అలా చెప్తూంటే నేను పెడ చెవిని పెడతానా, ఇదంతా నేను చేసుకున్నదే' అని ఏవో విధమైన విరక్తిలోనూ అశాంతితోనూ రోజులు గడపడం మొదలు పెట్టింది.

అలా మరోసంవత్సరం గడిచింది—ఏవో ఉదయం సత్యం నిద్రలేవగనే చెప్పింది సీత. 'బాబు రాత్రంతా సరిగ్గా నిద్ర పోలేదు. ఇప్పుడు చూస్తే ఒళ్ళు వెచ్చగా వున్నట్లుంది' అని.

సత్యంకూడ బాబు ఒంటిమీద చెయ్యి వేసి చూసి 'ఔను. జ్వరం వున్నట్లే వుంది' అని డాక్టరుదగ్గరికి తీసుకు వెళ్ళాడు.

నాలుగురోజులు గడిచిపోయాయి. ఈ నాలుగు రోజులూ సత్యం రోజూ శ్రద్ధగా డాక్టరు దగ్గరికివెళ్లి మందు తీసుకొస్తూండేవాడు. డాక్టరుకూడ పిల్లవాడిని జాగ్రత్తగా పరీక్షించి మందులు ఇస్తూండేవాడు. అయితేనేం కాస్తకూడ గుణం కనిపించలేదు—

బాబు కళ్లు తెరవటానికికూడ ఓపిక లేనివాడిలా కళ్లు మూసుకుని మూలుగుతూ మంచం మీద పడుకునివుంటే భార్యాభర్తలు అదివరలో తమ మధ్య రేగిన కలతలనికూడ మరిచిపోయి ఆదుర్దాగా ఒకరి మొహంలోకి ఒకరు చూసుకుంటూ బాబు మంచంప్రక్కనే కాలం గడిపేవారు — ఎన్ని చేస్తేనేం అయిదో నాడు బాబు అందరినీ విడిచి వెళ్లిపోయాడు ...

బాబు పోయాడనే టెలిగ్రాం అందుకుని సత్యం తల్లీతండ్రీ వచ్చారు — కొడుకూ కోడలూతోపాటు కాస్సేపు ఏడ్చి, మరి కొస్సేపు వాళ్ళని ఓదార్చి ఇంటి

[illegible]లో జారిపడిపోయిందా సత్యం తల్లి—


వాళ్ళతో ఏవో ఖబుర్లు చెప్తూ వాళ్ళ బలవంతంమీద భోజనం చేస్తూ సత్యం తన దుఃఖాన్ని కాస్త మరిచి పోగలిగాడు — కాని సీతమాత్రం మళ్ళీ మామూలు మనిషి కాలేకపోయింది. కడుపు శోకంతో పాటు ఆ ఇంట్లో ఏ వస్తువుని చూసినా ఏ మనిషిని చూసినా ఏమిటో విరక్తి లాంటి భావంతో ఆమెలో అణువణువూ నిదురు తిరిగేది — 'తను ఏంచూసి ఈ పెళ్ళి చేసుకుంది? — చివరికి దానివల్ల ఏం సుఖం అనుభవించింది? — నిండు హృదయంతో ఆ వ్యక్తిని ఆరాధించి అభిమానించి సంతోషంగా సంసారం చేసినది పెళ్ళిఅయిన కొత్తలో కొద్దిరోజులు మాత్రమే—ఆ తరువాత భర్తలో మార్పు వచ్చింది అని గ్రహించినా అప్పటికే తను తల్లి కాబోతున్నానని తెలుసుకనక పుట్ట బోయే బిడ్డ భవిష్యత్తుకోసం ఆ అయిష్టాన్ని ఎలాగో సహించింది — ఆ తరువాత తన బాబుకూడ తన కోరికలకీ అభిరుచులకీ వ్యతిరేకంగా పెరుగుతున్నా డని బాధకలిగినా వాడిని వదలలేక వాడి మీద మమకారాన్ని చంపుకోలేక ఈ సంసారంలో ఎంతో అశాంతినీ అసంతృప్తినీ భరిస్తూ వచ్చింది — ఇవాళ బాబు ఆ బంధాన్ని తెంచుకుని భగవంతుడి దగ్గరికి వెళ్ళిపోయాడు — మిగిలినది భర్త కూడా—ఆ భర్తకి తనతోడిదే లోకంకాదు —తనకోసం తన ప్రేమకోసం ఈ అమాయకురాలు ఎన్నింటినో పోగొట్టుకుంది అనే ధ్యాస లేదు—అతనికి తన వాళ్ళంతా

ఆచారాలో...

వున్నారు. తను కోరినరీతిగా జీవిస్తున్నాడు. ఇంక ఇలాంటి సంసారంలో తను ఎందుకోసం పడివుండాలి? ఊహు—అది తన వల్లకాదు. తను కోరుకున్నది ఇలాంటి జీవితంకాదు — ఒక మనిషి అలవాట్లని అసహ్యించుకుంటూ ఆ మనిషితో అనుబంధాన్ని పెంచుకోటం తనవశం కాదు... వెళ్ళిపోవాలి— ఈ మనుష్యులకి దూరంగా వెళ్ళిపోవాలి—ఈ ఇంట్లో, ఈ వ్యక్తితో నేను సంసారం చెయ్యలేను...అని అనేకసార్లు మథనపడి చివరికి ఓ నిశ్చయానికి వచ్చి అప్పటికప్పుడే వుమెన్సు హాస్టలుకి వెళ్ళి గది మాట్లాడుకు వచ్చింది. తరువాత ఇంటికివచ్చి తన నిశ్చయం అందరికీచెప్పి సామాను తీసుకు వెళ్ళిపోయింది — సత్యంకూడ బలవంత పెట్టలేదు.

ఇది జరిగి నాలుగు సంవత్సరాలపైన అయింది. సత్యంవాళ్ళ మామయ్యకూతుర్ని పెళ్ళిచేసుకుని సుఖంగా వున్నాడు. సీత ఉద్యోగం చేసుకుంటూ ఆ హాస్టల్లో అలాగే ఒంటరి జీవితం గడుపుతోంది.

జరిగిందంతా తెలుసుకుని కూతురి పట్ల జాలితో పాతకోపం మరిచిపోయి సీత తల్లీ తండ్రీ బంధువులూ ఎప్పుడైనా వెళ్ళి ఆమెని పలకరించినా సీత మాత్రం ఎంతో ముభావంగానే వుంటుంది తప్ప ఎవరితోనూ సంతోషంగా కలిసి మెలిసి వుండదు. 'జీవితంలో నేను ఓడిపోయాను...అందరూ కథలా వింతగా



చెప్పుకునే అంశం అయిపోయింది నా జీవితం' అనుకుంటూ ఏదో అశాంతిగా రోజులు గడిపేస్తోందే తప్ప ఇదివరకటి మనిషి కాలేకపోతోంది ఇప్పటిదాకా.

'ఇదీ కథ—వర్ణాంతర వివాహాలని నేను నిరసిస్తున్నాననీ, ఏవేవో చెప్పి నువ్వు నిర్ణయం మార్చుకునేలా చెయ్యాలని నేననుకుంటున్నాననీ నువ్వు అనుకోకు. అలాంటి పెళ్ళిళ్ళు చేసుకుని సుఖంగా వున్నవాళ్ళూ వున్నారు— నాలుగురోజుల్లో ఆ వ్యామోహపు మత్తు వదిలిపోయి ప్రేమనీ, సంసారాన్నీ మూన్నాళ్ళ ముచ్చటగా చేసుకుని ఆ తరువాత ఎవరికివారే యమునాతీరే అన్నట్లుగా అయిపోయిన వాళ్ళూ వున్నారు అది వారివారికి ఎదురయిన పరిస్థితులనిబట్టి, ఆయా సమయాలలో వారు ప్రవర్తించే తీరుని బట్టీ వుంటుంది ... నాకు తెలిసింది చెప్పానంతే' అన్నాడు వాసు.

'స్నేహితుడిగా ఈమాత్రం చెప్పగలిగే హక్కు నీకు వుంది—దానికి నేనేమీ అనుకోను...ఇంక కళ్యాణి చరిత్ర అంతా విని నేను ఒక నిర్ణయానికి వచ్చాను—మాకు ఎలాంటి పరిస్థితులు ఎదురయినా తట్టుకుని నిలబడతాము—నన్నుమరి వెనక్కి లాగటానికి ప్రయత్నించకు...చేతనయితే, ఇష్టంవుంటే ఏమైనా సహాయం చెయ్యి.' అన్నాడు మురళీ.

'ఓ తప్పకుండా— మీ పెళ్ళికి నేనే పెద్దని. సరేనా' అన్నాడు వాసు ఆప్యాయంగా మురళీ చెయ్యి అందుకుంటూ.

'ఓ—థ్యాంక్సు' అన్నాడు మురళీ.

'నాకు చాలా సంతోషంగా వుంది—నా స్నేహితుడు ఒక మంచిపని చేస్తున్నాడని గర్వంగా వుంది' తనచేతిలోవున్న మురళీ చేతిని అభిమానంగా నొక్కుతూ అన్నాడు వాసు. అంతలోనే ఏదోస్ఫురించింది 'పోనీ, ఇలా పెళ్ళిచేసుకుంటున్నట్లు మీ వాళ్ళకి వుత్తరం వ్రాస్తేనో' అన్నాడు సాలోచనగా సంశయంగా మురళీ కళ్ళలోకి చూస్తూ.

'ఊహూ వద్దు నాకిష్టంలేదు పెళ్ళి జరిగిపోయాక వ్రాస్తాను' వెళ్ళటానికి ఉద్యుక్తుడవుతూ లేచి నిలబడ్డాడు మురళీ.

'సరే—విష్ యూ గుడ్‌లక్' అంటూ స్నేహితుడిని సాగనంపాడు వాసు.

([illegible])

ఆంధ్రసచిత్రవారపత్రిక

కొత్తరకం పోటీ!

1970 దీపావళి కథలపోటీ!!

రు. 5000 బహుమతులు

ఇంకా ఇతర ప్రత్యేక బహుమతులు!!

ఈ ఏడు దీపావళి కథలపోటీని సరికొత్తరకంగా నడపటానికి నిశ్చయించుకున్నాము!

ప్రతి సంవత్సరం మూడు కథలకి మూడు బహుమతులు ఇస్తున్నాము.

ఏ కథలు ఉత్తమమయినవో మేమే నిర్ణయిస్తున్నాము.

ఈ ఏడు ఈ పద్ధతులని మార్చివేస్తున్నాము! ఈ ఏడు దీపావళి కథలపోటీకి వచ్చిన కథలలో పదింటిని (10ని) ఉత్తమ కథలుగా ఎన్నుకుంటాము ఈ కథలలో ఒక్కొక్కదానికి రు 500 బహుమతిచొప్పున ఇస్తాము. ఈ బహుమతుల పంపిణీ,బాలట్ నిర్వహణకి ముందే జరుగుతుంది. ఉత్తమకథలుగా ఎన్నికయిన 10 కథలనీ దీపావళి ప్రత్యేకసంచికలో మొదలుపెట్టి వరుసగా ప్రచురిస్తాము. వీలునిబట్టి సంచికకి మూడు నాలుగు కథలు వేస్తాము ఈ 10 కథలు ప్రచురించే వరుసని లాటరీద్వారా నిర్ణయిస్తాము. అంటే ఒక కథ ముందు పడినంత మాత్రాన అది తర్వాతపడిన కథలకన్నా ఉత్తమమయినదనే సూచన ఉండటానికి అవకాశం ఉండదన్నమాట.

పాఠకుల నిర్ణయం : బాలట్

పయిన చెప్పిన విధంగా అచ్చుఅయిన 10 కథలలో ఏవి ఉత్తమమయినవో పాఠకులే నిర్ణయించటానికి ఒక బాలట్‌ని ఏర్పాటుచేస్తాము. పాఠకులకి ఈ బాలట్ ఆసక్తికరంగా ఉండేందుకు, బాలట్—పోటీని ఒకదానిని కూడా వెలకొల్పుతాము. ఈ పోటీ వివరాలు బాలట్ ప్రకటనతోబాటు, 10 కథల ప్రచురణ పూర్తి అయిన తర్వాత, ప్రచురిస్తాము! పాఠకుల ఎన్నికప్రకారం మొదటి మూడు ఉత్తమకథలుగా నిర్ణయింపబడ్డ కథలకి మళ్లీ ప్రత్యేక బహుమతులని ఏర్పాటు చేస్తాము. ఈ బహుమతుల వివరాలు బాలట్ ఫలితాలతోబాటు వెల్లడిస్తాము. రచయితలందరూ మాతో సహకరించి ఎప్పటిలాగే ఈ సంవత్సరం దీపావళి కథలపోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. కథలు ఇంతకుపూర్వం ఎందు ప్రచురణకాని స్వంతరచనలై ఉండాలి ప్రతికథతోనూ రచయిత అది తన స్వంతరచనేనని, దేనికీ అనువాదం కానీ, అనుసరణకానీ కాదని హామీ రాసి పంపాలి ఈ హామీలు వేరే కాగితంమీద కాకుండా కథ వ్రాతప్రతిమీదే రాసి ఉండాలి.

2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాతప్రతిమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒకవైపుమాత్రమే సిరాతో రాయాలి. రచయిత పేరు, పూర్తి చిరునామాకూడా వ్రాతప్రతిమీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరఠావు (ఎక్సర్సయిజు నోట్‌బుక్‌కి రెండురెట్లు) పేజీలకి మించరాదు.

4. కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్ మదరాసు—1'కి పంపాలి

5. పోటీ గడువుతేదీ 31-8-'70. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచిక'గా వెలువడే 30—10—70 తేదీగల ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రారంభించి వరుసగా ప్రచురిస్తాము

7. 10 ఉత్తమ కథల ఎన్నికకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికీ వీలు ఉండదు.

8. బాలట్‌తోబాటు ఎటువంటి పోటీ వెలకొల్పబడినా ఆ పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలన్నీ ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకునివే. ఈ విషయమై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపటానికీ వీలు ఉండదు.

9. కథల వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటానికి సాధ్యంకాదు. (అందుచేత కథలపోటీలో పాల్గొనేవారు తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంప నవసరంలేదు.)

10. పోటీలకి సంబంధించిన ఏ విషయం గురించి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించేముందు తెలుపుతాము.

స్మారక చిహ్నం

బలివాడ కాంతారావు



ఇది నలుగురు ధైర్యవంతుల కథ.

వాళ్లను ధైర్యవంతులని యెందుకన్నానంటే వాళ్లే తమ సాహస కార్యాలను ఒక్కొక్కరు చెప్పుకుని మిగతా ముగ్గురి కరతాళ ధ్వనులు అందుకున్నారు.

బన్సీలాల్ పించను తీసుకుని ఒక్క యేడాది నిండలేదు. ఇప్పటికీ వాసన నూనె మాత్రం అలవాటుకొద్దీ రాస్తుంటాడు. అప్పుడు యెండలో బట్టబుర్ర అద్దంలా మెరుస్తుంది. అతను చెప్పిన కథ కాని కథ యిది.

'నా యవ్వనంలో జాతి ఆడవాళ్లను కూడా వశపరచుకునే సమ్మోహనం నాలో వుండేదనేవారు. సినిమాకి, హీరోగా వెళ్లిపొమ్మని బలవంతం. ఏంటో నాకు ఆ ధ్యాసే కలగలేదు. ఒకసారి యేమయ్యిందో తెలుసా? మా పొరుగావిడ అప్సరస.

ఎన్ని సినిమాల్లో హీరోనైతే యింత అందమైన ఆడదాని పరిచయం అవుతుంది? ఆవిడ మొగుడున్నాడే—

ఓ క్షణం ఆమెను వదిలేవాడు కాడు. బోనులో ఆడపులిని పెట్టి తాళంవేస్తే అది ఆకామవు కళ్లతో చూడటం మానుతుందా? ఆమెకోతిన అందం, బలం నాదగ్గర వుంది. ఆ యినపగాజాలను కొరికి ఒక అర్ధరాత్రి నాచెంత చేరింది. ఆడది యెంతకైనా సాహసిస్తుందని అనుకునే సరికి ఆమె మొగుడన్న వెధవ నాయింటి మీద వద్దాడు. మెల్లగా తలుపు తట్టాడు. ఆవిడని మంచంకింద దాచేసి తలుపు తీసాను. వాడిచేత కత్తి నాచేత యేమీ లేదు. అప్పుడు నిజంగా స్టంటు పిక్చర్లో హీరోనే అయ్యాను. ఆముష్టి యుద్ధంలో వాడికత్తి లాక్కుని ఒళ్ళు పచ్చడిచేసి వదిలాను. చివరకు యేడ్చుకుంటూ లేక లేసాడు. ఇరుగుపొరుగు లేచి మూగారు. అప్పటికే నాప్రేయసి యేమీ యెరగనట్లు వాళ్ల యింట్లోకెళ్లి బబ్బుంది. నలుగురూ అనుమానం పిశాచం అంటు కుందని వాడినే తిట్టారు.'

ఇది తనుచెప్పిన లెక్కలేనన్ని తన జీవిత చిత్రాలలో ఒకటి. పురుషోత్తమ్ దాసు వందల గెడ్డాం పెంచాడని సాధు రాం కాదు. అతను స్వవిషయం చెప్పి నప్పుడు మిగతా ముగ్గురి శరీరాలు పుల కించాయి. ఆతను వనవేట అనుభవాలు చెప్పాడు. ఒకచేత్తో ఉద్యోగరీత్యా కలం రెండవచేత్తో నరదకు తుపాకితో బతికి రెండేళ్లక్రితమే ఉత్తరప్రదేశ్ సర్కారు వారి పింఛనువారుగా నమోజా కాబడ్డాడు. అతను వేటగాడన్న నిదర్శనం ఆని యింటికి వెళ్తే తెలుస్తుంది ఒక పెద్ద పులి డ్రాయింగు రూములో నిల్చొని వుంటుంది. ఎవరు యింటికి వచ్చినా దాన్ని ఎలా చంపాడో వర్ణించి మరీ చెప్తాడు. ఆ రాత్రి చెట్టుమీద దిగువ కొమ్మమీద కూర్చుంటే ఆపులి తనను అందుకో డానికి తుప్ప సందులోంచి ఒక్క ఎగురు ఎగిరిందట. ఒక్కసారి క్రింద పడ్డాడట. పులి గొంతుక్కి తుపాకీ బిగించి చంపగల సాహసం ఎవరికుంటుంది? ఈ ప్రశ్న ఈ కథ చెప్పిన ప్రతివానికి వేస్తూనే వుంటాడు. అతని యింటి నిండా పులిచర్మాలు, దుప్పి చర్మాలు యెన్నో కనిపిస్తాయి. అలా అని అతను యింట్లో వాటిమీద కూర్చొని యోగాభ్యాసం చేస్తున్నాడని అనుకోగలరు; ఆ చర్మాలు తలపులకూ, కుర్చీలకు, జోళ్లకు, చివరకు పుస్తకాలకు బైండ్లు చేయ డానికి కూడా వాడుకున్నాడు.

ఇక మూడో ఆయన చాలా సన్నంగా గాలేస్తే పడిపోయేటట్లుంటాడు. మిత భాషి. అనా ఒక్కోసారి స్వంతం చెప్పుకో వలసివస్తే గొంతుక బాగా పెగిలి ఒంటిలా మెడ యెత్తి సకిలిస్తాడు. అతను చూపిం చిన ధైర్యం అంతా క్రియా రూపంలోనే చూపించాడు. 'సెంట్రల్ సెక్రటేరియేట్'లో ఆఫీసరుగా వున్న రోజుల్లో అతను రాసిన డ్రాఫ్టులు అగ్గాలు కట్టి వుంచవలసిన వట. అందులో ఒర్పు వుండట ఎలా అతను వెన్ను పూసను వంచకుండా అంత పెద్ద మినిష్టర్లను, ఎంపీలను యెదిరించ గలిగిందీ చెప్తుంటే—మధ్యన నాలుగోవాడు దళసరి కళ్లద్దాలతో క్రాఫింగుతోనున్న పొట్టిమనిషి—అడ్డొచ్చి తన సాహసాలను యేకరు పెట్టబోతే— వాళ్లకంటికి ఒక వ్యక్తి కనిపించాడు. వాడిదీ వీళ్ల వయస్సులానే వుంది. బహుశః వాడూ వీళ్లలా పింఛను పుచ్చుకున్నవాడేమో? ఆ బొమ్మమనిషి, తలనిండుగ జుత్తు, ముఖంలో స్ఫుటంగా అంటుకున్న కళ్ల ద్దాలు. కళ్లీలాల్చీ, పైమీద కండువా, నుదిటిమీద మెడమీద గంధం, చెవిలో పువ్వు. కుడిచేతిలో పుస్తకం రుద్రాక్ష మాల—ఎడమ చేతిలో కర్ర.

ఇతనిగురించి చెప్పేముందు ఆ నలు గురు పింఛను మిత్రులు యెక్కడివారు; యెక్కడి కొచ్చారు. యెక్కడ కలుసు కున్నారు కొంత వరకైనా తెలుసుకునే అవసరం వుంది.

వీళ్ల నలుగురిపేర్లు — బన్సీలాల్, పురుషోత్తమ్‌దాస్, మదన్‌మోహన్, ఓం ప్రకాష్—వివిధ ఉద్యోగాలు చేసి పింఛను పుచ్చుకుని యిల్లుకట్టుకుని న్యూఢిల్లీలో నివాసం యేర్పరచుకున్న అదృష్ట వంతులు—సాహస వంతులు. వీళ్ళు నలు గురూ రాజేంద్రనగర్లో వుంటున్నారు. ఏప్రిల్‌నెలలో ఉదయం షికారుకు వెళ్లే సమయంలో ఒకరి కొకరికి పరిచయం యేర్పడి చివరకు ఈ నలుగురూ ఒక పార్టీగా యేర్పడ్డారు. ఎవరు ముందు వచ్చినా శంకర్‌రోడ్డు మీద గుండ్రని పార్కులో మిగతావారి గురించి ఆగుట సిందే. నలుగురూ అక్కడ కూడి రింగు రోడ్డుమీంచి బుద్ధజయంతి స్మారకోద్యాన వనంకు కబుర్లు చెప్పుకుంటూ నడచు కుంటూ వెళ్లి తిరిగి రావటం రోజూ రివాజు. ఒక్కోరోజు యెవరో ఒకరు గైరు హాజరైతే మిగతావాళ్లు కాస్సేపు చూసి ఉద్యానవనం వేపు నడవటం జరుగు తుంటుంది.

అసలే గుట్టమీద చిన్న అడవి. ఆ అడవి పచ్చదనంలో అమర్చిన ఉద్యాన వనమది. ఎదిగినచెట్లు కొన్ని విరబూసి వుంటే ఆ దిగువ పచ్చని తివాసులు పరచినట్లు గడ్డి. ఎగిరేపూలు ఈ తివాసీ లపై ముద్దులు కురిపించుకుంటూ కద లక, వాటిమీదనే ముసలితనాన్ని ఆహ్వా నించుతున్నాయ్. నీరు లేకపోయినా కాల వల్లో లేత మొగిరేకుల మృదుత్వం కనిపిస్తోంది. అక్కడక్కడ మెత్తని మన్న పువ్వుల చీరను పోగొట్టుకున్న మగువలా దిగులుగా కనిపిస్తోంది. మళ్లీ ఆ పూలు నిండిన మొక్కలు, ఈ మండు టెండలను, ముంచెత్తే వర్షాలు వస్తేగానీ ఆమట్టిని కప్పి సింగారించవు. బిగాఫీల్లా తలెత్తు కున్న పోకచెట్లు, ఎండను ధిక్క రించిన ముళ్ల డొంకల పచ్చతనం, మూతులు మూడ్చుకొని ఖర్జూరపుచెట్లు. ఒకనాడు ఒళ్లంతా యెర్రపూల కళ్లు చేసుకుని తనచుట్టూ పూలతో పరచు కున్న యెర్ర తివాసీని చూస్తూ మురిసి పోయిన మోదుగచెట్లు — పచ్చని ఆకుల సింగారమైనా లేపోయినా — ఆశతో బతుకుతున్న మనుషుల్లా 'యెలా నిల్చు న్నాయో నిటారుగా! ఉద్యాన వనంలో ఈ నలుగురూ జీతము రూపాలు సాధించిన వి చెప్పుకోవటమే కాదు, తమకంటికి ఈ ఉద్యానవనంలో కనిపించిన వాటి నన్నీ టనీ తమ అనుభవాలతో అభిరుచులతో తూయటానికి ప్రయత్నిస్తున్నారు.

'మా రోజుల్లోనా? ప్రేమ కామం కాలేదు. చూడు ఆ జంట. ఒళ్లంతా చూపించేస్తోంది. మరి ఆ మగాడు అలా కోతిలా గెంతకుండా, కుక్కలా అరవ కుండా వుండగలడూ.'

'చూడు ఆ స్టూడెంటు—ఈపార్కులో

చదవటానికి వచ్చి యెటు చూస్తున్నాడో? ఆ బైటుపాటు—ఆనడక— ఆ జుత్తు. శుభ్రంగా పూర్వకాలం ముని ఆశ్రమాల్లో విద్యకు చేరిన వాళ్ళలా గుండు చెయ్యించి వదిలే—ఆ చదువు అబ్బుతుంది గానీ— ఈ విజిల్సు—రాకెన్‌రోల్—మన రోజుల్లో యింత యిన్‌డిసిప్లిన్ వుండేదికాదు— ఈరోజు విద్యార్థి అర్థంచే దేమిటి? గురువుగారికి యెలా వంగనామాలు పెడ్దామా అని చూస్తుంటే?'

'చూడు—తెల్లారింది తిండికి. అప్పుడే పిక్‌నిక్. ఆ ట్రాన్సిస్టర్ — చెవులు బద్దలై పోతుంది—అది సంగీతమా చావు కేకలా? తీపి తీపి మిఠాయికి తెల్లారింవా? అసలే అలా బలిసిపోయి కదల్లేక పోతుంటే......'

ఇలా మచ్చుకు కొన్ని వాళ్ళుచూసిన దృశ్యాలమీద యిచ్చిన అభిప్రాయాలు. ఈవేళ ఈ కొత్త వ్యక్తి యిదివరకు చూసిన వ్యక్తులకు భిన్నంగా వున్నాడు. అతనిపేరు అడగటం వాళ్ళకిష్టం లేదు. వాడివాటంచూసి ఒకసారి యేదో, అను కున్నారు. వాడ్ని మరచిపోవాలని ప్రయత్నించినా మళ్ళీ రోజూ యెదురౌతున్నాడు; వారం రోజుల్లో తను భగవతం చదువుతుంటే చుట్టూ నలుగురు' చేరే పరిస్థితి వచ్చింది. ఆ వచ్చినవాళ్ళు ముసలివాళ్ళే.

స్మారక చిహ్నం

వాళ్ళంతా వాళ్ల నలుగురికి ముసలి నక్కల్లా కనిపించారు. మధ్య మధ్య 'హేభగవాన్ — కరుణించుమమ్మ' అని వాళ్ళు అంటుంటే వాళ్ళకు వినటానికి కఠినంగా వుంది.

'ఇదంతా స్టంట్—ఆ భాగవతం చదువుతున్నవాడు, జీవితంలో యెవర్నో ఖూనీ చేసి పట్టుబడక పోయుంటాడు'

'అసలు—ఈ పటాటోపమంతా యెందుకు? ఈ వేషాలెందుకు? కనపడని వాడ్ని దేముడని కనిపించాడనుకుని మురిసిపోయి— అతనికి భయపడి పిరికివాళ్ళయి ప్రార్థించి ముక్తి పొందాలనటం—ఇంతకంటె మనిషి మానవుని మేధస్సుకు చేసే అపచారం యింకొకటి ఉందా?'

'ఇదంతా పుట్టి చాదస్తం. సాహసం వున్న మనిషే దేముడు. సాహసమున్న మనిషిని సాహసంలేని మనుషులు కొలిస్తే వాడే వీరుడై వీళ్లను వుద్ధరిస్తాడు.'

'అయ్యో! మన పురోగతికి మతం చేసినంత ద్రోహం యింకేదీ చెయ్యలేదండీ! మతం, మాయ అన్నపదం సృష్టించి ఆమాయను జయించగలవాడొక్కడే దేవుడే అనీ, మాయతో నిండిన మనుషుల్లారా! దేవుడే మీకు శరణ్యం అన్నారు. అలా అని మనిషిని మాయను జయించలేని పిరికివాళ్ళను చేసేసారు.'

ఈపేరు తెలియని వ్యక్తి వాళ్ళల్లో యింత ఆలోచనా పటిమను, వాదించే శక్తినీ రోజుకు రోజూ వృద్ధిచేస్తున్నాడు. అతను రోజూ వస్తున్నాడు. రోజూ అతనికి దూరంగా పోవడానికి వీళ్ళు ప్రయత్నిస్తుంటే యేదో ఒకవిధంగా ఆ త్రోవ లోనే తిరగటం జరుగుతోంది. ఒకనాడు గజేంద్రుడి ఘోష, ఇంకోనాడు ప్రహ్లాదునికి తండ్రి బాధలుపెట్టే అతను చేసిన దేవుని పొగడ్త; ఇంకోనాడు వామనుని చరిత్ర—ప్రహ్లాదుని బాధలు వాళ్ళకే వచ్చినట్లు ఆ చుట్టూ చేరిన వాళ్ళు విచారిస్తుంటే, ముసలిపై కోపాన్ని చూపిస్తుంటే...వీళ్ళ నలుగురికీ తమాషాగా వుంది. తిరిగి వచ్చేటప్పుడు వేళాకోళంగా మాట్లాడుకోవడం ప్రారంభించారు. ఆదివారం ఉదయం ముగ్గురే కూడరు. బన్సీలాల్ వాళ్ల మాటల్లో మెసిలాడు.

'బహుశః రాత్రి ఒక చుక్క హెచ్చు వేసుకున్నాడేమో? లేవలేక పోయుంటాడు'

'తాగుతాడా?'

'పిల్లా జెల్లా — ఎవరని? వాడూ పెళ్ళామేగా? గడించింది యెలా ఖర్చు అవుతుంది?'


'అసలే పుట్టలేదా?'

'నానా తిరుగుళ్ళా తిరిగాడట. ఆ పెళ్ళానికి యెప్పుడూ యేదో ఒక జబ్బే?

'అయితే వాడుచెప్పిన సాహసం— ఆ అప్పరస సంగతి నిజమేనా?'

'వాడి బొంద. ఆ రోజుల్లో నేనూ లక్నోలోనే వున్నాను. వీడే ఆ కథానాయకుడని ఈ మధ్య తెలిసింది. ఒక తురక అమ్మాయి. పాత నవాబులపిల్ల. సమ్మోహనమైనదే కాస్త ఆధునికంగా వుండేవారు. ఆ అమ్మాయికి బురఖా వుండేది కాదు. మెల్లగా వాళ్ళయింటి దాసీ దానితో పరిచయం చేసుకుని ప్రేమాయణంకు తొలి మజిలీగా వుత్తరాలు రాస్తే ఆ అమ్మాయి అన్న చేతికిచ్చేసింది. శుభ్రంగా ఒళ్ళు చీరేసి మరీ వదిలి పెట్టాడు. అదీ వీడి సాహసం...'

మిగతా యిద్దరూ ఫక్కున నవ్వారు.



ఆ తరువాత ముగ్గురూ మౌనంగా నడిచారు. ఒకరివొకరు చూసుకున్నారు. ఒకరినొకరు అనుమానించినట్లు తలలు వంచుకున్నారు. ఒకవిధమైన సిగ్గు ముగ్గురిలో చొచ్చుకుంది. ఏదో భయం ఆవరించింది. ఆ భయం విచారంగా మారింది. ఇదివరకు ఒక్కొక్కరు చెప్పుకున్న సాహస కృత్యాలు మౌనంగా నెమరు వేసుకుంటున్నారు. తాము యేం చెప్పిందీ, అందులో నిజం యెంత వుందో, చెప్పిన అబద్ధాలను నిజాలుగా యెలా సమర్థించుకోవాలో—తికమకపడి తిరిగి వచ్చినప్పుడైనా మౌనంగానే నడిచారు. నివ్వు చెప్పింది అబద్ధం నివ్వు చెప్పింది అబద్ధం అని ముగ్గురూ పోట్లాడుకుని మాట్లాడుకోవటం మానినట్లు నడిచారు. రింగురోడ్డుమీద విమానంలా నడిపే బస్సు డ్రైవర్నుగానీ, స్కూటరు మీద ప్రియుడ్ని పట్టి నలిపేసి ఎర్రని నైలాను చీరను జండాలా యెగురనిచ్చే సుందరి పొంగునుగానీ, జట్కాసాయబు ఒక్కకారూ తన గుర్రాన్ని దాటకుండా వెళ్లకూడదని పట్టిన పంతాన్నిగానీ... దేనిమీదా అభిప్రాయాన్ని వెళ్లబుచ్చలేదు.

మరుచటిరోజు వుదయం మళ్లీ ఆ ముగ్గురే కలుసుకున్నారు. ముగ్గురికీ యేదో ఆపద పిడుగులా వచ్చి పడ్డట్లు వాళ్ల ముఖాలు చెప్తున్నాయ్. ఒక్కటే స్పుటంగా కనిపిస్తోంది—భయం—వాళ్ల మౌనంలో, కదలికలో—యెక్కడా భయం తాండవిస్తోంది. ఇన్నాళ్లు జీవితాన్ని వచ్చని వాతావరణంలో, జీవితావసరాలన్నీ పుష్కలంగా దొరికిన చోటునించి, సుఖం పల్లకీ మించి కూర్చొని చూసినట్లుండేది. క్షణాల్లో ఒక యెడారిలో, మండు టెండలో గొంతుకార్చుక పోయినా, బుక్కెడు నీరు దొరికేదారి కనిపించని ప్రదేశంనించి జీవితాన్ని అనుభవిస్తున్నట్లుంది. ఇదివరకు వాళ్లకు యింత దూరం చక్కని రోడ్డుమీద కారుమీద ప్రయాణం చేసినట్లే వుండేది. నడవటం అంటే రోత, శ్రమ అనుకుని కారుమీద కులాసాగా ఒంటరిగా ప్రయాణం చేసిన ఆ మనుష్యులకు దగ్గరలోనే యెటువంటి వార్నింగ్ లేకుండా రోడ్డుచివర చీకటి అగాధం వుంటుని ఆనాడ తెలిసి కున్నట్లు నడుస్తున్నారు. కాదు దిగలేరు. దిగినా నడవలేరు. నిలవలేరు. తొలిసారి వాళ్లు రెండుగా చీలి ఒకభాగం వేపు యింకోభాగం చూస్తూ ప్రశ్నలు వేసుకుంటున్నట్లు భ్రమ పడ్డారు.

ఈ భ్రమ, ఈ భయం నాలుగో వ్యక్తి నీడను చూస్తున్నామన్న అనుమానంవలన వచ్చింది. అతను అంత దనువుగా, ఆప్యాయతగ పలకరించే అతనితలపు అంటే అంత భయం వేస్తోంది. ఏరోజైతే అతని నిజరూపాన్ని తెలుసుకున్నారో ఆరోజు ముందురాత్రి చప్పున గుండె జబ్బుతో చచ్చిన బన్సీలాల్ దయ్యమై జడిపిస్తున్నట్లు...

ఏదో వైరాగ్యం ఈ ముగ్గురిలో చొచ్చుకుంది. మెల్లగా బుద్ధజయంతి పార్కుకు వెళ్లారు. ఈ ఉద్యానవనం

స్మారక చిహ్నం

ఉద్యానవన జ్ఞాపకార్థం కట్టబడిందిగా అపహ్యమైన ఈ యెముకల గూడుకు అంటుకున్న మాంసం కండల్లా మనుషుల్లో మమకారం అంటుకుని విజృంభించి ప్రాపంచిక సౌఖ్యాలతో. క్రౌర్యం, కుచ్చిత బుద్ధి, కపటనాటకాలతో జీవితం గడిపే యీ మాయా మోహితులకు—ముక్తి ప్రసాదించాలని పాటుపడిన వ్యక్తి జ్ఞాపకార్థం ఈ వుద్యానవనం కట్టబడింది. నిత్యం చీకటిలో నివశించే మానవాళికి వెలుగు చూపించాలన్న తాపత్రయంతో సర్వస్వం త్యాగంచేసిన మహానుభావుని గుర్తుకు తెచ్చుకోవాలని శేవదీసిన స్మారకచిహ్నం యిది. పుట్టుక చావులమధ్య, మనిషి చేసిన ఆలోచన, ఆడినమాట, చేసినపనీ, క్రోడీకరించి ఫలితాన్ని కర్మపరంచేసే వెలుగుందని మనుషులకు గుర్తుకు తెచ్చిన బుద్ధుని పేర వెలసిన పచ్చని వనమిది.

ఇలాంటి వెలుగుకు చిహ్నంగా వెలసిన పచ్చనిచెట్లూ, గడ్డి పరదాలు, పూల పొదలూ, తియ్యని నీటికాలవల మధ్య నీతికి కట్టుబడని ప్రేమ వికారాలూ, ఉద్రేకాలను రెచ్చకొట్టే అవయవాల ప్రదర్శనలు, సర్వస్వం కడుపుతోనే వుందని గుర్తుకు తెచ్చే తిళ్ళు, శరీరాలను మోయలేని మనుషుల మమకారం—కొందరు మానవరూపాలతోనున్న జలగలు, అంబోతులూ, పేలు, నల్లులు, ఇల్లులూ, ఊసరవెల్లులూ, విషసర్పాలు, వీధికుక్కలూ నక్కలూ, నలుసులూ, అపకారంచేసే సూక్ష్మజీవులూ — ఇన్ని అన్నీ, ఏన్నెన్నిరకాల వ్యక్తుల మాయకు ఆలవాలమైందీ వెలుగుకు కట్టిన స్మారక చిహ్నం.

ఈ మాయోద్యాన వనంలో ఒకమూల భాగవతం చదువుతున్న వ్యక్తి ప్రహ్లాదుని గురించి చదువుతూ ఆపి, చుట్టూ మూగిన ముసలివాళ్ళతో చెప్తున్నాడు.

'మనం చాల ధైర్యమైన వాళ్ళమను కుంటాం—నిజమే, కాని'

ఈమాట వినగానే యీ ముగ్గురూ సంశయిస్తూనే ఒకరి తరవాత ఒకరు ఆ జనంలో కూర్చున్నారు. ఎవరో చిన్న ప్రశ్నలు వేస్తున్నారు. అతను పెద్ద సమాధానాలిస్తున్నాడు.

'మా మిత్రుడొకడు, మీదపడ్డ పులితో పెనుగులాడి చంపాడు. ఎంత ధైర్యం? ఆ ధైర్యం, సాహసం భయంవలన వచ్చింది. అంత ధైర్యం తెచ్చుకోకపోతే అతనికి చావు తప్పదు. మనుషుల కష్టాలు చూసి ముక్తిమార్గం చూపిద్దామన్న ప్రేమతో ఐశ్వర్యాన్ని, రాచరికాన్ని భార్యాబిడ్డలను వదలి బుద్ధుడు వెళ్ళాడు. ఈ ధైర్యం,సాహసం ప్రేమవలన వచ్చింది. ఏ ధైర్యం మీకు కావాలి?'

'ప్రహ్లాదుడు ప్రార్థించగానే దేముడు రక్షిస్తాడు. అసలు దేముడున్నాడా?'

ఈ ప్రశ్న పురుషోత్తమదాస్ వేసాడు.

'మంచి ప్రశ్నవేసారు. ప్రహ్లాదుని యెదర యిద్దరున్నారు, ఒకడు మనిషి పొందగలిగే అన్ని అధికారాలుగల హిరణ్యకశిపుడు. రెండోవాడు ప్రేమ, సత్యం దయ, ధర్మాలతో నిత్యం వెలుగుతున్న మహాసుందరుడు—మహావిష్ణువు. మనిషి యెవరికో దేనికో భయపడుతూనే అన్ని పనులూ చేస్తుంటాడు. హిరణ్యకశిపుని లాంటి లోటుపాట్లున్న మనిషికి భయపడే బదులు, లోటుపాట్లులేని వూహించిన వెలుగును భక్తితో ప్రహ్లాదుడు కీర్తించడం మంచిదికదా? ఈ దేవుని కీర్తించటం అన్నది నిజానికి మనిషి ఉత్తమ విలువలకు చేసే కీర్తన, అది మనిషికి అచంచలమైన విశ్వాసం యిస్తుంది. ఆ విశ్వాసమే ప్రహ్లాదుని రక్షించింది.'

మూడురోజులు వరసగా ముగ్గురూ కలసి భాగవతం విన్నారు. ఇంతవరకూ వాళ్ళకు చెప్పటమేగనీ వినటం అలవాటు లేదు. ఏ ఒక్క విషయంమీద గురికూడ లేదు. ఎదుటివాళ్ళ సాధన, ప్రగతి, ఉన్నతి వాళ్ళకు రుచించదు. ఈ మూడు రోజులూ, శ్మశాన వైరాగ్యంతో బంధింపబడిన కాళ్ళు నాలుగోరోజుకు విడిపోయాయి. ఆ భాగవతం చదివే కళ్ళద్దాల మనిషి దరిదాపుల్లోనికి వెళ్ళటం మానేసారు. మిత్రుడు బన్సీలాల్ ఆకారం మరచి పోతున్నారు. అతని నీడేకాదు, వాళ్ళనీడలే చూసుకోవటం లేదు. ఈ లోకంలో కన్నుల పండుపచేసే అందం, మనిషిని ఆహ్లాదపరచే ఆలోచనలు చేసుకునే స్వేచ్ఛవుండగా నల్లనినీడల వేపు, లోనున్న అగాధాల అట్టడుగున అణుశక్తిలా వెలిగే వెలుగువేపు చూడాలనే తాపత్రయ మెందుకు? శ్రమదేనికి?

ఇన్నిరోజులూ వాళ్ళు పొందలేమన్న విస్పృహవల్లనే కనిపిస్తున్న కొత్తను ఘాటుగా విమర్శిస్తున్నారు. నిజానికి వాళ్ళకోరికలు యిప్పుడే విజృంభిస్తున్నాయ్. వాళ్ళేస్కూటరుమీద యేభైమైళ్ళ స్పీడులో పోగలిగితే—ఆ వెనుక సీటులో నవనవలాడే యౌవ్వని గట్టిగా వాళ్ళను అదిమిపట్టుకుని యెర్రని సిఫానుచీర పమిటచెంగు జెండాలా యెగురవేస్తే — ఓపురికార్డరు అందిస్తున్న పాశ్చాత్య సంగీతానికి లయగా గెంతుతున్న సుందరీమణులతోపాటు తాము ట్విస్టు చెయ్యగలిగితే—ఆ చక్కని వైట్‌పేంట్లు—పాయింటెడ్ షూలతో పాటు, ఆ నల్లని జుత్తు—నవనవలాడే సొగసుతో—ఆ ప్రేమ పిలుపులు, ఆ కిలకిలలు, ఆ కామం నిండిన కళ్ళు... యివ్వన్నీ అనుభవించడానికి మళ్ళీ మళ్ళీ యౌవ్వనం అంకురిస్తే యెంత బావుణ్ను! ఎంత హాయిగా వుణ్ను?

ఈ మధ్యనే మనిషి నాటకంలో చివరి అంకం యేమిటో బన్సీలాల్ చావు గుర్తుకు తెచ్చింది కాబట్టి — యింకో కోర్కె—ప్రగాఢమైన కోర్కె కలిగింది యీ ముగ్గురికీ - తాము పోయాక తమకు స్మారక చిహ్నంగా వోపచ్చని అందమైన బుద్ధా పార్కు, లేక అద్భుతంగా నిల్చున్న యిండియాగేటో లేస్తే...ఎంత అదృష్టం! తాము బ్రతికి పొందిన అదృష్టం కొండ అయితే, అదో హిమాలయ శిఖరం! మానవాళి సుఖశాంతులకోసం ఒక వ్యక్తి చేసిన త్యాగం జీవవాహినియై ఈ బుద్ధ పార్కులో ఈ వచ్చదనాన్ని పూల అందాన్ని సృష్టించిందనీ, నిత్యం నిలిచిపోతుందనీ—ఈ మట్టిలో మెసలిన వీరపుత్రుల వేడిరక్తం యింకి పోకుండా యిండియాగేటులో చెక్కిన పేర్లలో నిత్యం చిమ్ముతుంటుందనీ...బహుశః కావాలనే అల్లా అనుకోలేదు వీళ్ళు ముగ్గురూ!

మనుషుల కోరికలు కొలవలేని శిఖరాలు. సంఘానికి కరుణతో ప్రేమతో యేమీ యివ్వని వ్యక్తులే సంఘం యిచ్చిన సుఖంతో, కోరికల కోటలు కట్టుకుంటారు. ఈ ఆకాశహర్మ్యలు, పేక మేడలు—అవీ కూలిపోతాయి— ఆ మనుషులూ నామరూపాలు లేకుండా పోతుంటారు. ●


తరతరాలుగా ప్రజలు జలుబుతో మహా బాధపడ్డారు




నిన్న ఎంతటి వారికయినా దొరకనిది, నేడు అందరికీ అంతటా దొరుకుతోంది. ఈ రోజుల్లో జలుబుభారం తొందరగా పోడానికి విక్స్ వేపొరబ్ రాస్తున్నారు.

విక్స్ వేపొరబ్ ముక్కుదిబ్బడను పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. జలుబు భారం తీర్చి హాయినిస్తుంది.

విక్స్ వేపొరబ్ లో గొప్పగుణం: జలుబు బాధ వస్తే, ముక్కు-గొంతు, గుండె, వీపు మీద రాయండి. ముక్కు-దిబ్బడ ఎంత తొందరగా పోయి జలుబు బాధ తగ్గిపోతుందో ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు భారం తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:

1) 
బయట-చర్మం మీద

2) 
లోపం. ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది, హాయినిస్తుంది.
2. లోపం-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కు-దిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బిరుసుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక

త్వరగా, మంచిఫలితం కోసం, తగినంత విక్స్ వేపొరబ్ రాయండి. అంటే 19. గ్రా. సీసా. పిల్లలకు 7,8 సార్లు వస్తుంది; పెద్దలకు 3,4 సార్లు.



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.

12. గ్రాముల పెద్దడబ్బా





విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

574

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

కె. ఎస్. హెచ్, పుత్తూరు

అక్కయ్యా ప్రపంచంలో నమ్మకం అనేది ఉందా? అది ఎట్లా ఏర్పడుతుంది?

నమ్మకం లేకుండా ప్రపంచం లేదు చెల్లెలా, అది.. ఇచ్చి పుచ్చుకోడాలతో ఏర్పడుతుంది.

టి. ఆర్, విజయనగరం

మంచి అన్నానికి మంచికూర దొరకదు... మంచివాళ్ళకి మంచి స్నేహం కుదరదు...

మంచి అన్నంలో ఉప్పూ పచ్చిమిరపకాయా ఉన్నా చాలు— వల్చుకుందుకు!

సి హెచ్. ఎ. ఆర్, కొయ్యలగూడెం

వీక్లీలు, నవలలు చదివితే జ్ఞానం వస్తుందా అంటారు నా స్నేహితులు. వాళ్ళకెలా జవాబు చెప్పాలి!

"రాదు. కాని సరదాకి చదువుతాను" అని.

జి. పి, మచిలీపట్నం

కొందరు స్త్రీలు అందర్నీ పలకరిస్తూ, యోగక్షేమాలు కనుక్కుంటూ చాటుగా పేర్లుపెట్టి పరిహాసం చేస్తున్నారు.

చాటుగానే ఎందుకు— మీరు పబ్లిక్‌గానే పేర్లు పెట్టండి— అదొక్కటే మందు.

పి. ఎస్, నెల్లూరు

ప్రపంచంలోకెల్లా అందమైనది ఏది?

ప్రకృతి.

ప్రపంచంలో ఎప్పుడు చూసినా నిత్య నూతనంగా కనబడేది ఏది?

ప్రకృతే!

సుమన్, తెనాలి

నమస్తే. దయచేసి ఆరుద్రగారి అడ్రస్ చెప్తారా? ప్లీజ్'

ఆడపిల్లవి మా వారి అడ్రెసెందుకు? అందులోనూ— ఆంధ్రాపారిస్ నుంచి రాస్తున్నావ్?!

వి. ఎస్, పాలకొండ

నక్సలైట్లపై మీ అభిప్రాయం ఏమిటి?

దారితప్పిన తమ్ముళ్ళని!

డి. ఎస్. ఎస్, సూళ్ళూరుపేట

తేనెకంటె తియ్యగా, చిలిపిగా హుందాగా ఉండే మీ జవాబులు చదువుతుండే నా మనస్సు ఏదో ఏదో స్వప్నలోకాల్లో విహరిస్తుంది సుమండీ, ఇది మీకు ఏ దేవునివరం సెలవిస్తారా?

నయం ఆడపిల్లవి కనుక సరిపోయింది!...వరప్రసాదం కాదీ కళ చిట్టితల్లీ— కృషి ఫలితం.

కె. వి. ఆర్, బరంపురం

ప్రస్తుతం చాలామంది స్త్రీలు టైట్, అసభ్యకరమైన దుస్తులు వేస్తున్నారు...

మీరింకా నాలుగేళ్ళ నాటి కబుర్లు చెప్తున్నారు. ఇప్పుడు టైట్ డ్రెస్సులు ఫేషన్ కాదు. షల్వార్ కమీజులు కూడా పోయి—లుంగీ స్లాక్‌లు వచ్చాయి.

కె. ఆర్. ఆర్, కొట్ల

మీరిచ్చే జవాబులు చదువుతుండే ఎండాకాలం పోయి వానకాలం వచ్చినట్టు అనిపిస్తుంది.

చంపేశావ్ బ్రదర్! చాలామందికి వానలంటే అసహ్యం కదా?!

వి. ఆర్. కె, నిడుబ్రోలు

మనిషి కష్టాల్లో ఉన్నాడని తెలిసి కూడా మాటలతో బాధ పెట్టేవారిని ఏమనాలి?

మీ వరస బాగుంది. కష్టాల్లో ఉన్నది మనంగాని మాట అనే వారు గాదుగా?

జి. ఎస్. ఆర్, పిఠాపురం

మీకు కోపం ఎక్కువ అని విన్నాను. నిజమేనా?

కోపం లేదు. కొంచెం ఆవేశం పాలు ఎక్కువ. అదీ రెచ్చకొడితేనే.

ఆర్. ఓ, ఆలూరు

కన్నెపిల్లలంటే ఎందుకంత చులకన? అదే పెళ్ళి అయిన స్త్రీలు ఎంతెంతో చేస్తున్నప్పటికీ వారిని ఎవరూ గుర్తించరు, భర్త అను ముసుగు ఉందనా?

అవమ్మా వోంకారమ్మా! ఎవరు చేసినా తప్పుతప్పే భర్త ముసుగులో చేస్తే మరీతప్పు....... ధైర్యం ఉంటే— కన్నెపిల్లవో కన్నతల్లివో— కానియ్— నువ్వు చేయదలచిన పని...... దానికోసం ఎవరో చేస్తుంటే— ఎవరో ఏమీ అనరేం అన్న గోల దేనికి?!

ఎమ్. బి. హెచ్, తలగడదీవి

మీ కెప్పుడైనా లాటరీ వచ్చిందా? వస్తే ఏం చేస్తారు?

వస్తే మీలాగా కొడ్డై కూస్తాననుకున్నారా?.... వస్తే ఇంతసేపు ఉంటుందనుకున్నారా?!

రజనీప్రియ, బరంపురం

ప్రేమ అనే పదానికి నిర్వచనం ఏమిటి? 'ఏమండీ మిమ్మల్ని ప్రేమిస్తున్నాను' అనువాక్యం తరచు వింటున్నాను...

దైవస్వరూపాన్ని ఎలా నిర్వచించలేమో ప్రేమనీ అంతే. ఇంక ప్రేమించుకున్నవారెవరూ 'నిన్ను ప్రేమిస్తున్నాను' అన్నట్టు నే వినలేదు— 'నిన్ను చూస్తే ఇదిగా ఉంది' 'నువ్వంటే నా కిష్టం' నువ్వు లేకుంటే ఏదోలా ఉందనే అనేక నిర్వచనాలు విన్నాము గాని 'నన్ను ప్రేమించు మోహన్' అంటే 'నిన్నే ప్రేమిస్తున్నా సుశీ' అన్నది ఒక్క రచనలలోనే కన్పించే వాక్యాలు— జీవితంలో అవి అలా ఉండవు.

ఎస్. ఏ. ఆర్, తాడేపల్లిగూడెం

భర్త చేతికింద భార్య ఉండాలా? భార్య చేతికింద భర్త ఉండాలా?

ఏం ఒకరిచేయి ఒకరిచేతిలో ఉండకూడదా ఏం?

కె. ఎస్. ఆర్, అర్లగడ్డ

అక్కయ్యా మీరు బావగారినెలా సంబోధిస్తారు? బావగారు మిమ్మల నెలా పిలుస్తారు?

మేం పిలుచుకోం!!

సౌమ్యశ్రీ, హైద్రాబాదు

ఆనందానికి సుఖానికి తేడా ఏమిటి?

ఆనందం మానసికం. సుఖం అనుభవైకవేద్యం.

పి. ఎల్, శ్రీకాకుళం

ఇంగ్లీషు లిటరేచరులో 'పి. జి. ఉడ్ హవుస్' అనే పదం ఉంది. అర్థం ఏమిటో చెప్తారా?

"కర్ర ఇల్లు" అని అర్థం చెప్పుకోలేదు కదా చిట్టితల్లీ!! పిజి ఉడ్‌హవుస్ పదం కాదు. ఒక రచయిత పేరు. ఆంగ్లసాహితీ రంగంలో కాలక్షేపం బఠాణీల్లాంటి రచనలు సృష్టించిన హాస్య రచయిత —ఉడ్‌హవుస్.

పి. ఆర్. ఆర్, ఉయ్యూరు

మీరేమైనా తెలుగు సాహిత్యంపై రిసెర్చి గట్రా చేస్తూంటే పత్రికాముఖంగా తెలుపకలరు


గత నాలుగేళ్ళుగా తాళ్ళపాక కవులపదప్రయోగాలు సేకరించుతున్నాను. దానినే అనంతకృష్ణశర్మ గారి ఆశీర్వచనాలతో, సాహిత్య అకాడమీ తరపున ప్రచురిస్తున్నాను. గ్రంథం డిసెంబరు నాటికి పూర్తి అయి వెల్గు చూస్తుంది.



మంచిరోజాకదా పాదపూజ చేద్దామని 'అత్తగార్ూ కాళ్ళిలా పడేయిండి' అన్నాను. 'అదేం శోద్దెమే లక్ష్మి' అంటూ అటు అత్తగారూ విస్తుపోయారు, ఇటు పిల్లలూ 'ఏంటి మమ్మీ పిచ్చిగ' అంటూ కేకలేశారు. ఇంతకీ నేంచేసిన తప్పేమిటో నా కర్థం కాలేదు ఏదైనా కొత్తపని మొదలుపెట్టడానికి ఏదైనా ఒక మంచిరోజు చూసుకోవాలి. అందుకు వినాయక పూజతో పాటే అత్తమామల పాదపూజ కూడా ప్రారంభిద్దాం అనుకున్నాను. నా సదుద్దేశ్యాన్నిలా అపార్థం చేసుకుని ఇంట్లో పెద్దలూ పిన్నలూ కేకలు వేసేసరికి మనస్సు చివుక్కుమంది. అంతే. 'మీ వినాయకుడి పాలవెల్లి చీరె కట్టుకొని నవగ బద్దలిస్తే బాగుంటుం... చెప్పడానికి నాకేం పట్టింది. 'తింటే తింటారు లేకపోతే పోతారు' అనుకున్నాను.

పూజమంత్రాలు వింటూ పడుకున్నాను. నాకే నవ్వొచ్చింది. ఏదో పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు మా చిన్ని అత్తమామల పాదపూజ చేస్తుందని విని నేనూ ప్రారంభించ పోయినందుకు నాకే సిగ్గేసింది... అది అంతే. కొందరు కొన్నిపనులు చేయబోతే హాస్యాస్పదంగానే ఉంటుంది. ఎప్పుడూ సూటిగా మాట్లాడేవాళ్ళు కొంచెం డొంకతిరుగుడుగా మాట్లాడితే ఏమనుకోవాలి? ఒంట్లో బాగులేదనుకోవాలి. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ బోళాగా ఉండేవాళ్ళు అతి సీరియస్‌గా ఉంటే ఏమనుకోవాలి? ఒంట్లో బాగులేదనుకోవాలి! అసలెప్పుడూ మాట్లాడని వాళ్ళు తగుదునమ్మా అని సలహాకి వస్తే ఏమనుకోవాలి? కొంప మునిగిందనుకోవాలి! అంతేగా?

పూజలు ముగించి కజ్జికాయిల్లాంటివి పళ్ళెంలో పెట్టుకుని గదిలోకి ప్రవేశించారు పిల్లలు. 'మమ్మీ ప్రసాదం' అంది పెద్దది. దేవుడి ప్రసాదం వద్దనకూడదని 'తింటాలే' అనేశాను. 'అమ్మయ్య' అని నిట్టూర్చింది పెద్దది. ఒళ్ళు మండింది నాకు. రోజూ ఒళ్ళు హూనం చేసుకుని చాకిరీ చేసే నాకు అలసట ఉండదని కబోలు వాళ్ళ ఉద్దేశ్యం. 'ఏంమ్మా పూజచేసి అలసిపోయావా?' అన్నా— చేతనైనంత వ్యంగ్యంగా, 'మరి. అన్నీ



కొండి నాకూ మీకూ డిల్లా' అనేసి గదిలోకి వెళ్ళిపోయాను. అదే మా పడకగదీ, అలకపాన్పూ పిల్లల ఆటగదీ... అన్నీను.

పెద్దాళ్ళకి కోపం వస్తే పిల్లలకేం లెఖ్ఖా? పత్రమా? వాళ్ళు సరదాగా తోరణాలు కట్టి అందంగా పాలవెల్లి అలంకరించారు. పోటీలుపడి పత్రి కోసి పళ్ళెల్లో అమర్చుకుని పూజకి కూర్చున్నారు! ఓ పక్క నాకు ఉడుకుమోత్తనంగా ఉంది— నన్ను బ్రతిమాలి వచ్చి కూర్చో మమ్మీ అని అడగనందుకు. ఓ పక్క పౌరుషం. అంచేత గదిలో హాయిగా ఫాను వేసుకుని పడుకున్నాను. 'హాయిగా కజ్జికాయలు చేసేసి ఉంటారు అత్తగారు' అనుకున్నాను. ఉండ్రాళ్ళలోకి ఆవిడ ఎప్పుడూ పెసరబద్దలు వేస్తారు,

మేమే చేసుకున్నాం. నువ్వలా అన్నావని నానమ్మ వెళ్ళిపోయింది. కజ్జికాయిల్లోకి ఉప్పేయ్యరురా అన్నా వినకుండా చిటికెడు ఉప్పు వేశాడు అన్నయ్య. పూజ ముగించేసరికి తల ప్రాణం తోక్కి వచ్చిందనుకో.' సాగతీసింది పెద్ద ఆరిందాలాగా, 'పండగ పూటా వెళ్ళిపోయారా?' అన్నాను. 'మరేం చేస్తారేం? అత్తగారా కాళ్ళు పట్టుకుంటారా?' అన్నట్టు పొద్దుటే లేచి—పాదపూజ చేస్తానంటే?' కోపంగా అడిగింది. 'నేను నిజంగానే చేద్దామనుకున్నానే. నా చిన్ననాటి స్నేహితురాలు చిన్ని రోజూ పొద్దుటే లేవగానే స్నానం చేసి అత్తమామలని నిల్చోపెట్టి పాదపూజ చేసుందిట. పోనీ రాకరాక వచ్చారు



నేనూ చేద్దాం ముచ్చట పడతారని అనుకున్నానే.' అన్నాను. అప్పటికే నాకు కంఠం ఒణకడం, కళ్ళు నీటితో నిండడం జరిగిపోయింది. 'ఛీ అలా వోల్డుఫాషన్డ్‌గా ఏడవకు' అని కసిరింది నా కూతురు. 'పిల్లలు పెద్దాళ్ళయ్యాక ఏడవడానికి కూడా హక్కులేదా?' గట్టిగా అరిచాను. 'లే...దూ' అంటూ గదిలోంచి పరుగెత్తింది. నేనూ నా కోపం మరిచి దాన్ని తరుముకు వెళ్ళాను. 'మమ్మీ కోపం పోయింది రండర్రా' అంటూ అందర్నీ కేకేస్తూంది— అంత హడావిడిగా పరుగెత్తిన నా కూతురు......అప్పణ్ణుంచీ నాకున్న సహస్ర నిక్‌నేములలో 'పాదపూజ' కూడా ఒకటై కూర్చుంది. మావారు నే చేయబోయిన షుభకార్యానికి చిదానందమూర్తిలా చిరునవ్వొకటి ప్రసరించి వూరుకున్నారు. ఏం మగవాళ్ళో...



దేశంలోకి కొత్తరకం మనుషులు వచ్చిపడ్డారు. వాళ్ళు వక్షలైట్లూ కారు, నాగజాతివారూ కాదు. ఇదొక తెగ. వీళ్ళను హిప్పీలు అంటారు ఈ తెగ అమెరికా సంయుక్త రాష్ట్రాలనుంచి దిగుమతి అయింది. హిప్పీలలో చాలామంది న్యూయార్కు, శాన్‌ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియోనుంచి వచ్చినవాళ్ళు. మద్రాసు నగరంలో ఎక్కువగా కనిపిస్తారు. మద్రాసులోనే కాదు, దేశంలోని ఏ ప్రధాన నగరంలో అయినా వీళ్ళను చూడవచ్చును.

వందమందిలో వీళ్ళు ఇద్దరు ముగ్గురున్నా 'హిప్పీ'లని చప్పున గుర్తుపట్టగలుగుతాం. ఎందుకనంటే వాళ్ళ స్వరూపం, వేషం ఒక ప్రత్యేకతను సంతరించుకుని ఉంటవి. మగవాళ్ళు లాల్చీ (గురూస్టయిల్) టైట్ పాంట్స్ ధరిస్తారు. జుట్టు బాగా పెంచేస్తారు. గిరజాలజుట్టు అంటామే, అలా. తమ్మిలు (సైడ్‌బాండ్స్) చెవుల కిందివరకూ ఉంటవి. కొందరు గెడ్డాలు, మీసాలు కూడా పెంచుకుంటారు. ఆడవాళ్ళు కూడా లాల్చీలు (అదే స్టయిల్‌కి చెందినవి) వేసుకుంటారు. కొందరు టైట్ పాంట్స్, మరికొందరు జీన్స్ వేసుకుంటారు. మెళ్లో ఒకదండ—రుద్రాక్షర మాల లాంటిది ధరిస్తారు. వీళ్ళు ధరించే దుస్తుల రంగులు ప్రత్యేకంగా, కొట్ట వచ్చినట్టుగా కనిపిస్తవి. ఆడవాళ్ళు



జుట్టు—ముడిగాని, జడగాని వేసుకోరు. వదులుగా అలా పొడుగ్గా వదిలేస్తారు. వెనకనుంచి చూస్తే హిప్పీలలో ఆడ మగ తారతమ్యం తెలీనంతగా ఉంటారు.

మద్రాసు నగరంలో వీళ్ళు పూర్వం అంత ఎక్కువగా కనిపించేవారు కారు. ఇద్దరు ముగ్గురేసి చొప్పున ఎక్కడైనా తారసపడుతూండేవారు. ఇపుడు ఊళ్లో ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు.

అందమైన పరిసరాలే నిలయాలు

పచ్చనిచెట్లు, పచ్చిక ఉన్నచోట్లా, సముద్రపు టొడ్డున యిసుక తిన్నెల మీదా హిప్పీలు ఉంటారు. అవి వారి నిలయాలు, నివాసాలు. అందమైన పరిసరాల్లో ఉండాలని వాళ్ళ కోరికట! డ్రైవిన్ రెస్టారెంట్స్‌లో, థియేటర్స్ సమీపాన కూడా వీళ్ళు కనిపిస్తారు గాని, ఎక్కువసేపు అక్కడ ఉండరు. చక్కని ప్రకృతి ఉన్నచోట గడిపినంతసేపు మరెక్కడా వాళ్ళు గడపలేరు.

పూలశక్తిమీద నమ్మకం

నాకు తెలిసిన ఒకమ్మాయిని 'మీరు దేవుణ్ణి నమ్ముతారా?' అని అడిగాను.

'నేను పూలశక్తిని పూజిస్తాను. దేవుడి సంగతి నాకు తెలీదు' అంది. 'పూలశక్తి ఏమిటి?' అడిగాను ఆశ్చర్య పడుతూ, 'చక్కగా మాట్లాడితే అందం, అందంగా మాట్లాడితే ఆకర్షణ. ప్రపంచంలో ఎవరిదగ్గరా శాశ్వతంగా నిలవని అందం, ఆకర్షణ—అనువిత్యం పూల దగ్గర బ్రతుకుతవి. అందుకే నేను ఆ పూలశక్తిని ఆరాధిస్తాను' అన్నది. ఆ ధోరణి విపరీతంగాను చాలా కొత్తగాను అనిపించింది.

సిగరెట్ తాగనివాళ్లంటే చులకన

ఒకసారి మహాబలిపురం వెళ్లాం. ఊరికి యివతల దారిలో ఒక తూము (కల్వర్ట్) మీద ఒక హిప్పీ కూచునుంది. దగ్గరికి వెళ్ళి పలుకరించాం 'ఎక్కడినుంచి వచ్చార'ని. 'కాలిఫోర్నియా' అంది, సిగరెట్టు కాలుస్తున్నది. ఏదో మత్తు వాసన వస్తున్నది. సిగరెట్టు ఒక సంచీలోంచి తీసి యిస్తూ 'తీసుకోండి' అంది. 'మత్తుగా ఉండే గంజాయి టైపు సిగరెట్లు నేను కాల్చను' అన్నాడు నా ఫ్రెండ్. 'హాహా యునో ది మజా ఆఫ్ గంజాయ్'అని నవ్వి 'మీరు తీసుకోండి' అని ఇంకో స్నేహితుడికి ఇవ్వబోయింది. 'నే నసలు సిగరెట్ తాగను' అన్నాడతను. 'హా! హి వోంట్ స్మోక్ మాన్!' అంటూ ఆమెకు కొద్ది దూరంలో వున్నవాళ్ళ వాళ్లందర్నీ పిలిచి చెప్పింది—ఏదో వింత జంతువును చూసినట్లే వుంది ఆమె చూపు. కాఫీ తాగుతారా?' అనడిగితే 'కాఫీ...ఐ హేట్ కాఫీ!' అంది.

ఎవరి పిచ్చి వాళ్ళ కానందం!

ఇక స్వభావానికివస్తే—వాళ్ళు ఎవరికీ అపకారం చేయరు. ఘర్షణలు, కొట్లాటలు వాళ్ళకి సరిపడవు. పక్కవాళ్ళతో చక్కగా మాట్లాడతారు. వాళ్ళమనసుకి ఏది నచ్చితే అది చేస్తారు. వాళ్ళ దొక ప్రత్యేక లోకం; పిచ్చిలోకం. ఎవరి పిచ్చి వాళ్ళకానందం అన్నట్లు—వాళ్ళ లోకమే వాళ్ళకానందం. హిప్పీలు సౌమ్యంగా కనిపించినా, అందంగా మాట్లాడినా—వాళ్ళ ఆంతర్యాలలో భోగలాలసత బాగా ఉన్నట్లు గోచరిస్తుంది, అనుభవించడం, అనం

తిండదం వాళ్ళ ధ్యేయాల్లో [illegible]
మవకి—కొందర్ని చూస్తే
'ఐతే పిళ్ళు యిలా తిరగటమేనా; పనిపాటలు ఏమీ ఉండవా?'అని అడిగితే—'బాగా ఉన్నవాళ్ళే హిప్పీలు. కొంత మందికి అక్కణ్ణించి ఇంటిదగ్గిరి వాళ్ళు డబ్బు పంపిస్తారు. మరికొందరు సంపా యించేసి ఉన్నవాళ్ళు; ఇంకొందరు సంపా యిస్తూ సెలవుమీద తిరిగేవాళ్ళు.' అని చెప్పవలసి ఉంటుంది.

* * *

ఈ హిప్పీల ప్రభావం మన దేశీయులు చాలామంది మీద నేడు ముద్ర వేసుకున్నది. ముఖ్యంగా యువజనం. విద్యార్థినీ విద్యా ర్థులపైన చాలా ఎక్కువగా ఉందిపుడు. పిళ్ళూ—హిప్పీల్లా దుస్తులు, జుట్లు వేసుకుంటున్నారు. అలా తయారవు తున్నారు. మనది కర్మభూమి. కర్మ సిద్ధాంతంమీద బ్రతుకుతున్న మన విలు వలు, సంస్కృతి సాంప్రదాయం పాడవ కుండా— వేషంవరకే అనుకరిస్తే ఫరవా లేదు; వాళ్ళస్వభావాలు అలవరచుకుంటేనే ప్రమాదం! ●



ఆకాశవాణి కబుర్లు

యువభారతి ద్వారా యువతరాన్ని ఆకట్టుకోవాలని ఆకాశవాణి సంకల్పం. యువకులకు అవకాశమిచ్చిన ఆకాశ వాణిని అభినందించకుండా ఎలా వుండ గలం?

అవకాశం ఇవ్వడంవరకు బాగానే వుంది. యువతరం భావాలు ఆకాశ వాణి పరిహద్దులకు పరిమితం చేయ నంతవరకు ఈ విధానం వింతయినా హర్షించతగింది. కాని, నడుస్తున్న చరిత్ర ఎవరికీ తెలియంది కాదు.

నేటి యువతరం భావాలు ఎలా వుంటున్నాయి? ఎలా వుంటాయి? ఆకాశవాణిలో వినవచ్చే ప్రసంగాలు మాదిరిగానా? యువతీ యువకుల వాస్తవిక భావాలకి ఆకాశవాణి చోటివ్వగలుగుతుందా?

నేటి యువతరం విప్లవాలకి తిరుగుబాట్లు చేస్తున్నది, వాళ్ళని అదుపులో పెట్టి సన్మార్గంలోకి మళ్ళించడానికే కద ఈ యువభారతి! అనే ప్రశ్న వుద యించవచ్చు. అదీ నిజమే!

పోనీ; ఆకాశవాణి యువతరాన్ని తీర్చిదిద్దే పాఠశాలగనే భావించుదాం. యువకులకోసం కేటాయించిన కార్య క్రమాలలో ఎంతమంది యువకులకు ఎలాంటి ప్రాతినిధ్యం లభిస్తున్నది? ఈ కార్యక్రమం యువకులు వినడా నికి అనుకూలమైన సమయంలోనే ప్రసారమవుతున్నదా?—ఇవి ఆలోచించ వలసిన విషయాలు.

యువకులకు వాక్ స్వాతంత్ర్యం లేని ఈ యువభారతి లక్ష్యం ఏమిటి? ఎంటర్‌టైన్‌మెంట్ కోసం కార్య క్రమాలు వుండనే వున్నాయి. ఇదీ అందుకోసమే అనుకుంటే ప్రత్యేకత ఎక్కడ నిలిచినట్టు?

ఉదాహరణకి—ఆగస్టు 15 స్వాతం త్ర్య దినోత్సవంనాడు యువభారతి కార్యక్రమంలో చాలమంది యువకులే (విద్యార్థులు?) పాల్గొన్నారు. విన్న వాళ్ళకి అవి ఆ యువకుల స్వంత భావాలులా అనిపించవు. డిక్టేషన్ తీసుకున్న నోట్సులు చదువుతున్న ట్టుగా అనిపించాయి. కొన్ని అర్థం తెలియని నోరు తిరగని మాటల్ని ప్రయోగించి ఉపన్యాసా లిప్పించేకంటే నేటి యువతరం ఎదుర్కొంటున్న సమస్య లేమిటో తెలుసుకుని, వారి స్వంత భావాలకి కొంతవరకయినా స్వతంత్రమిచ్చి—వారి స్థాయికి తగ్గ కార్యక్రమాలని నిర్వహించినప్పుడు లక్ష్యం నెరవేరకపోదు.

—ఆకాశరాజు



ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

పారిపోయినా దారుణ ఫలితం

ఊరువాళించినా వినక, గుండలారుకు చెందిన మునిరత్నంనాయుడు శంకరనాయుడు అనే అతని సహాయం తీసుకుని, మిత్తవత్తన్ అనే గ్రామానికి వో అర్ధరాత్రి వెళ్లి తన ప్రియురాలు ఆదియమ్మను కలుసుకున్నాడట. శంకరనాయుడు వీధిరుగు మీద పడుకున్నాడట. కాస్సేపటికి, 'అదిగో మునిరత్నం నాయుడు— పట్టోండ్వాడిన్నట్టోండి' అనే కేకలు వినిపించేసరికి భయంతో శంకరనాయుడు చీకట్లో పరిగెత్తాడట. కానీ వెంటపడ్డవాళ్ళు యీయన్ని పట్టుకుని, తాళ్ళతో కట్టేసి, నిలువ కిరసనాయిలు పోసి, నిప్పంటించారట— పరిపాటిది.. అన్నట్టుందిది.

కాల్చిన పగ

వరంగల్‌కు చెందిన చిన్నరామనచర్ల అనే గ్రామంలో హరిజనులకు చెందిన 44 ఇళ్ళను ఆ గ్రామవాసులు తగుల బెట్టారట. దీనికి పగ కారణమని తెలిసిందట— లేక అభిమానమేలా అవుతుంది.!

సీత శాపం - నగ్నస్త్రీలు

అడవాసు దండకారణ్యం దాటుతుండగా, ఆసుందర ప్రదేశంలో స్నానం చేయబుద్ధి వేసిందట సీతాదేవికి. కోర్కె తీర్చుకునే సమ్మతి శ్రీరాముని వద్ద తీసుకుని, వో కొలనులో స్నానం చేయబోతుండగా వో గోండ్‌జాతి స్త్రీ సీతాదేవిని చూసిఫక్కున నవ్విందట. దాంతో సీతాదేవికి కోపంవచ్చి, ''నన్ను చూసినవ్వావు గనుక, నీజాతి స్త్రీలు బట్టలు ధరిస్తే చనిపోతారు'' అని శపించిందట. తదాదిగా గోండ్‌జాతిస్త్రీలు యినాటి వరకూ నగ్నంగా వుంటున్నారట. ఈవిషయం ఒరిస్సా ముఖ్యమంత్రి వెల్లడించారట.



వింత వివాహం

కౌలాలంపూరులో వింతపెళ్ళి జరిగిందట. మేడమ్ టాన్ హంగ్ అనే ఒక చైనాఆమెకు వో కల వచ్చి, ఆ కలలో 28 ఏళ్ళ క్రితం మూడు నెలల పసిగుడ్డుగా చనిపోయిన తన కూతరు చాంగ్ సాలిన్ కనుపించి, 'తన లోకంలో' తనొకతన్ని ప్రేమించినట్టూ అతన్ని పెళ్ళాడ దల్చుకున్నట్టూ తల్లికి నివేదించిందిట. ఇదలా వుండగా ఆమె ఇంటికి ఉరీగినేటిట్ అనే అతను వచ్చి 28 ఏళ్ళ నాడు చనిపోయిన తన కొడుకు 'ఆ లోకంలో ఒకామెను వివాహం చేసుకో దల్చుకున్నట్టు ప్రకటించాడటని చెప్పాడట. దాంతో కీర్తిశేషులైన ఆ జంట వివాహాన్ని వారామోదించి, చైనాసాంప్రదాయం ప్రకారం సెనాగ్‌లో 4 తేదీ ఘనంగా వివాహం జరిపించారట. వారి సాంప్రదాయ ప్రకారం వధూవరుల బొమ్మలు, పేపరు ముక్కలు పెట్టి చిట్టచివరి అంకంగా తగుల పెట్టారటా పెళ్ళిలో.... అహా! అమర ప్రేమవగా యిదే కాబోలు....మేలి!

భూమి తగాదాలో దారుణం

ధర్మపురికి చెందిన సామత్తానకుప్పమ్ అనే గ్రామంలో ఇరుళప్పన్ అనే అతను, పొన్నువేలు అనే అతను భూమి విషయంలో తగాదా పడుతుండగా పొన్నువేలు భార్య రాజామణి వచ్చి ఇరుళప్పన్ని దుమ్మెత్తిపోసిందట. ఆవేశంలో ఆ ఇరుళప్పన్ వటకా కత్తిదూసి, రాజామణిని గుండెల్లోనూ, పొత్తికడుపులోనూ పొడిచి, చంపి— పారిపోయాడట.

కుర్రాళ్ళ కుక్క చావు

వీధికుక్కల ఖోరు, పోరు భరించలేక మైసూరు రాష్ట్రానికి చెందిన అనెగిరి అనే వూరు పంచాయతీ అధికారులో గమ్మత్తయిన లోచన చేశారట. విషం కలిపిన పుష్మ అపూలక్కి అన్ని రోడ్ల మీదా, సందు గొందుల్లోనూ గప్‌చిప్పుగ పెట్టేశారట. ఆ పుష్మతిన్న కుక్కలు కాకులు, గద్దలు తదితర జీవకోటిగాక, విషయం తెలీక ఆకలితో తిన్న ఇద్దరు కుర్రాళ్ళు కూడా చనిపోయారట.


నష్టజాతకుడు

పొలం అమ్మి అప్పులు తీర్చి, మిగిలిన రెండు వేలతో వ్యాపారం పెడితే ఆవ్యాపారంలోనూనష్టం వచ్చిందట ముత్తుస్వామినాయుడు అనే అతనికి. దాంతో అతను తన భార్యను, యస్సెల్సీపాసయిన తన కొడుకునూ ఆఖరి ఆడపిల్లనుపెద్దల్లుడింటికి [కల్లనై] పంపి, ఆరాత్రి యస్సెల్సీ పాసయిన కూతుర్ని, వో పిల్లాడినీ సినిమాకి పంపి,మిగిలిన ముగ్గురు పిల్లలకూ పాలిటాల్ అనే విషం పాలలో కలిపి త్రాగించి, తనూ త్రాగారట. సినిమా నుంచి పిల్లలకిచ్చి యీ ఘోరాన్ని చూసి విలవిల్లాడిపోయారట. మెట్టు పాళాయంలో జరిగింది.

నూతినీళ్ల వైద్యం

లక్నోకు 80 కిలో మీటర్ల దూరంలో వున్న దర్యాబాద్ అనే వూళ్లో వోపాడు పడిన నూతిలో వున్నట్టుండి జలపుట్టిందట. ఆనుయ్యి అంతక్రితం అక్రమ సంబంధ ఫలిత సంతానాలను [శిశువుల శవాలు] అందులో పడెయ్యడానికుపయోగపడేదట. కొన్నాళ్ళ క్రితం ఆ ప్రాంతంలో ఎవరో మహనీయులు ఏడు రకాల చెట్లు నాటారని, వాటి వేళ్ళు యీ నాడు నూతిలోకి వచ్చాయని, వాటి మీద పారే నీరు చాలా శక్తి కలదనీ పుకార్లు వచ్చేశాయట. ఆనీరు త్రాగితే చర్మ సంబంధమైన అన్నిరోగాలూ, పోతున్నాయని, అనేశారట. దాంతో వూరంతా లక్షలమంది ప్రజలతో కిటకిటలాడనారంభించిందట. అక్కడనుంచి అనీరు విపరీతమైన ధరలో అమ్మేస్తున్నారట. ఆవూరికి వచ్చే రైళ్ళ టాపులమీద కూడా జనమేనట. కానీ, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆ నీటిని పరీక్షించి ఈ నీరు తాగితే రోగాలొస్తాయి మొర్రో అంటె ఎవరూ వినిపించుకోటంలేదుట. ●




అమ్మా! అన్నయ్య ఎక్కడా కనిపించటం లేదే!!
ఓయ్ మూషికం! మూషికం!!
ఎక్కడ తగలడ్డావోయ్?! ఆ(యే??
పిలిచారా స్వామీ?!



"శక్తికి కంకణం"లో అనిత, కాంతారావు.

దేశమంటే మనుషులోయ్

ఇది ఫిలిమ్‌క్రాఫ్ట్స్ నిర్మిస్తున్న చిత్రం. పేరును బట్టే యిది ఒక సమస్యాత్మక చిత్రమని తెలుస్తుంది దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పడమేగాక సమాజంలో ధనిక వర్గమని, పేదవర్గమని రెండు విభిన్నవర్గాలు వుండరాదని, కష్టపడే వాడే మానవుడు, ఈ దేశం అందరికీ సొంతం అని చాటిచెప్పే అభ్యుదయ చిత్రమే 'దేశమంటే మనుషులోయ్.' ఉన్నవారికి, లేనివారికి మధ్య నిరంతరం పెరుగుతున్న అఘాతానికి చెలియలి కట్ట ఏమిటి? అనేది ప్రశ్నకు సమాధానాన్ని ఈ చిత్రం తెలియచేస్తుంది భారీఎత్తున

సినిమా

నిర్మింపబడుతున్న ఈ ప్రభోదాత్మక చిత్రం వంద్రెండు రీళ్లు తయారైంది. ఈ చిత్రానికి రచనా విభాగాన్ని+నిర్మాణ నిర్వహణను మహారథి నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం ఆంధ్రాలో జోతిపిక్చర్స్, నైజాంలో ఉషా ఫిలింస్, రాయలసీమలో నవభారత ఫిలిమ్స్ ద్వారా అతి త్వరలో విడుదలకాగలదని తెలుస్తూంది శ్రీ కె. ఎస్. కె. నాయుడు అండ్ జి. కె. నాయుడు. ఎం. ఏ. గార్లు నిర్మించే ఈ చిత్రానికి రాజేశ్వరరావు సంగీతాన్ని, జి. కె. రాము ఛాయాగ్రహణాన్ని సూరన్న శిల్పాన్ని నిర్వహిస్తున్నారు. చిత్రంలోని ప్రధానపాత్రలను ఎస్వీ రంగారావు; శోభన్‌బాబు, అంజలీదేవి చంద్రకళ, నాగయ్య, హేమలత, రాజబాబు, విజయలలిత, జ్యోతిలక్ష్మి, బేబీశ్రీదేవి గార్లు ధరిస్తున్నారు ఈ చిత్రంలో సమాజ శ్రేయస్సుకోసం కన్నతండ్రినే యెదిరించి తన పోరాటంలో జయించిన కార్మిక వీరుడిగా శోభన్‌బాబు నటించాడు.

చిత్రసమీక్షలు:

పచ్చని సంసారం

పచ్చని సంసారాల్లో అపార్థాలు ఎంతటి అనర్థాలకు దారితీస్తాయో కనువిప్పుగా చెప్పిన కథ బి. యస్. మూవీస్ వారి పచ్చని సంసారం.

లక్ష్మీదీపక్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో హిట్‌గా చిత్రీకరించిన పచ్చని సంసారం ప్రేక్షకులను బాగా ఆకర్షించడానికి కారణం వాణిశ్రీ ప్రతిభావంతమైన నటన; కృష్ణ ప్రశంసనీయమైన పాత్ర. రామకృష్ణ, సంధ్యారాణి మొదలైనవారు ప్రముఖ పాత్రల్లో వున్నారు.

సకుటుంబంగా చూచి ఆనందించతగ్గ ఈ చిత్రం సంగీత దర్శకుడు ఎస్. పి. కోదండపాణి. యస్. వెంకటరత్నం కెమెరా చిత్రాన్ని శోభాయమానం చేసింది. నిర్మాత బి. హరినారాయణ, లక్ష్మీ ఫిలింస్ విడుదల.

మాయని మమత

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వములో నిర్మించిన 'భారీ' సాంఘిక చిత్రం భవానీ ఫిలిమ్స్ వారి మాయని మమత.

కథానాయకుడుగా ఎన్. టి. రామారావు నటన కథకే జీవం పోసింది. కథానాయకిగా బి. సరోజాదేవి పాత్రోచితంగా నటించింది. నాగభూషణం నటన బాగున్నది. వాసవదత్త నాటిక ఒక ప్రత్యేక ఆకర్షణగా కూర్చిన ఈ చిత్రంలో అశ్వద్ధామ సంగీతం మెచ్చుకోతగ్గ రీతిలో వుంది.

భమిడిపాటి సత్యనారాయణమూర్తి అండ్ సన్స్ (కాకినాడ) వారు సమర్పించిన 'మాయని మమత' నిర్మాత భమిడిపాటి బాపయ్య పంతులు. నిర్వహణ ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి. పూర్ణా విడుదల.

—సికరాజు

నిర్మాతయైన దర్శకుడు

ఫొటోగ్రాఫిక్ దర్శకుడిగా ముద్ర వేసుకున్న శ్రీ వి. మధుసూదనరావు ఇప్పుడు నిర్మాత బాధ్యతను స్వీకరించారు. కన్నడంలో అమోఘంగా ప్రదర్శింపబడ్డ 'గజ్జెపూజ' చిత్రాన్ని తెలుగులో నిర్మించడానికి నిశ్చయించారు. తెలుగు చిత్రానికి 'మనుషులు మారాలి' ఫేం బొల్లిముంత శివరామకృష్ణయ్య మాటలను, 'సువర్ణ సుందరి' ఫేం ఆదినారాయణరావు సంగీతాన్ని సమకూర్చగలరని దర్శక నిర్మాత మధుసూదనరావు చెప్పారు. చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు గుమ్మడి అంజలీదేవి, పండరీబాయి, జగ్గయ్య, కాంచన ధరించగలరని, షూటింగు జెమినీలో జరుగుతుందని కూడా చెప్పారు. ఇది కలర్‌లో నిర్మించబడుతోంది.

విడుదలకు మెరుగులు వేస్తున్న అల్లుడే మేనల్లుడు

ఇది పద్మశ్రీ ప్రొడక్షన్స్‌వారి చిత్రం. నవరసాలు నిండిన చక్కటి ఫ్యామిలీ సెంటిమెంట్స్ నిండిన చిత్రం. ఈ చిత్రానికి 'అర్ధాంగి' 'వెంకటేశ్వర మహాత్మ్యం' దర్శకుడు అయిన పి పుల్లయ్యగారే నిర్దేశకుడు. వి, వెంకటేశ్వర్లు నిర్మించిన యీ చిత్రానికి కథ, మాటలను భమిడిపాటి రాధాకృష్ణ సమకూర్చారు 'అమాయకుడు' చిత్రానికి సంగీత సారథ్యం వహించిన శంకర్ యీ చిత్రానికి సంగీతదర్శకుడు. షూటింగు + ఎడిటింగు + రీ–రికార్డింగు కార్యక్రమాలన్నీ ఎప్పుడో పూర్తయ్యాయి. మంచి గ్యాప్ దొరికినప్పుడు విడుదల చెయ్యాలనుకుంటున్నట్టు శ్రీ పుల్లయ్య చెప్పారు. ఈ చిత్రంలో నాయకుడు కృష్ణ, నాయిక విజయనిర్మల. వీరున్నూ యిద్దరు సత్యనారాయణ, కృష్ణంరాజు లున్నారు. కామెడీకి రాజబాబు రమాప్రభలు వుండనే వున్నారు. ప్రేక్షకుల్ని ఆకట్టుకునే పాత్రలో నాగభూషణం నటించారు. ఇక సూర్యకాంతం సంగతి ... మీకు నేను చెప్పాలా. శాంతకుమారి ఇందులో ప్రముఖ పాత్రని ధరిస్తున్నారు. అన్నిహంగులూ వున్న 'అల్లుడే మేనల్లుడు' అతిత్వరలో శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది....

రహస్యపు పెండ్లి

'వక్త్' 'దిల్ ఏక్ మందిర్' 'కాజల్' చిత్రాల్లో నటించిన ప్రముఖ హిందీ నటుడు రాజ్‌కుమార్ యిటీవల ఒక ఏర్ హోస్టెస్‌ను రహస్యంగా పెండ్లిచేసుకున్నారట. సినిమా నటుడికి పెండ్లి అని తెలిస్తే, అభిమానులు, స్నేహితులు, నిర్మాతలు, దర్శకులు ఒక్కుమ్మడిగావచ్చి ఆడంబరం చేస్తారనే భయంవల్లనే తన వివాహాన్ని యెవ్వరికీ తెలియనెయ్యలేదట.

సినిమా డైరీ

● లక్ష్మీ కళాచిత్రవారి చిత్రం వల్లా స్టుడియోలో ఆగస్టు 15 న ప్రారంభమైంది. ఈచిత్రానికి బి. ఏ. సుబ్బారావు దర్శకుడు.

● శ్రీకృష్ణా పిక్చర్స్‌వారి క్రయిం థ్రిల్లర్ యొక్క షూటింగు ఆగస్టు 16న వీనస్ స్టుడియోలో ప్రారంభమైంది. శ్రీ ఎన్టీఆర్ క్లాప్, త్రివిక్రమరావు స్విచ్ ఆన్ చేశారు. కృష్ణ, రాధాకుమారిలకు సంబంధించిన దృశ్యాన్ని కె. వి. కుటుంబరావు చిత్రీకరించారు.

● మాధవీ కంబైన్స్ వారి చిత్రం యొక్క షూటింగు సారథి స్టుడియోలో ఆగస్టు 16 నుండి 23 వరకు తాతినేని రామారావు దర్శకత్వంలో జరిగింది దీంతో మూడు షెడ్యూల్సు పూర్తవుతుంది


● డి ఎల్. ఎస్. చలనచిత్రకళామందిర్ వారి క్రయిం పిక్చర్ షూటింగు విక్రం స్టుడియోలో ఆగస్టు 12 నుండి 16 వరకు జరిగింది. సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో రంగారావు, శోభన్, వాణిశ్రీ, జ్యోతిలక్ష్మి, రాజబాబు, రాజనాలగార్లు పాల్గొన్నారు

● 'కథానాయకురాలు' షూటింగు వీనస్ స్టుడియోలో ఆగస్టు 9 నుండి 14 వరకు గిడుతూరి సూర్యం దర్శకత్వంలో జరిగింది. నాగభూషణం, వాణిశ్రీ, శోభన్‌బాబులు పాల్గొన్నారు

● 'బాలరాజు కథ' చిత్రం సెప్టెంబరు 4న లక్ష్మీఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.



'మారిన మనిషి'లో విజయనిర్మల, నాగేశ్వరరావు.



శ్రీ సరస్వతీచిత్ర 'కథానాయకురాలు' ప్రారంభోత్సవ సమయంలో తీసిన చిత్రం. త్రివిక్రమరావు, యన్. టి. రామారావు, పూర్ణా కామరాజు, గడుతూరి సూర్యంగార్లతో పాటు బేబీ బ్రహ్మజీ.

మనసు-మాంగల్యం

సినిమా

ఇది ఉత్తమచిత్ర వారి సాంఘిక బడ్డాంది. శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంలో
త్రం. హైదరాబాదు సారథిలో నిర్మింప నాగేశ్వరరావు, జమున ముఖ్య భూమి

కలను ధరించే ఈ సన్నివేశాల సాంకేతి కానికి ఆచార్య ఆత్రేయ సంభాషణలను సమకూర్చారు. శ్రీ కోగంటి కుటుంబ రావు నిర్మిస్తున్న ఈచిత్రంలో అగు పించే ఒక దృశ్యం:

రవి స్నానంచేసి బట్టలు వేసుకో బోతున్నాడు. మంజుల 'ఆగండి' అంటూ అతనివద్దకు వచ్చింది రవి ఏమిటన్నట్టు చూశాడు. మంజుల కొత్తబట్టలు తెచ్చి వాటిని వేసుకోమని కోరింది.

రవి: కొత్తబట్టలా, ఎందుకు?

మంజుల: ఎందుకంటే ఈరోజు మీరు పుట్టినందుకు.

రవి: మంజూ, నాపుట్టినరోజు నీకెలా తెలుసు?

మంజుల రవిని కళ్ళు మూసుకో మంది. రవికళ్ళు తెరిచి చూచేసరికి అతనిచేతిలో 'రవి—కవి' అనేడి పుస్తకం కనిపించింది రవి నిర్ఘాంత పోయాడు.

మంజూ, ఇదా నువ్వు చేసినపని? ఇందుకోనీ నగలన్నీ అమ్మావు? ఈ కవిత్వం [illegible] ఎవరిక్కావాలి? ఎవరు [illegible] కొంటారీ పుస్తకాలు?

మంజు: పుస్తకం బాగుందా?

మీకు తెలుసా?

ప్రముఖ హిందీ నటుడు రాజకుమార్ యొక్క అసలుపేరు 'కుల భూషణ్ నాథ్' అట

నటీనటులకు డబ్బు యివ్వడానికి బదులు జీవితభీమా పాలసీలు యివ్వడానికి హిందీ చిత్ర నిర్మాతలు తీర్మానించారట!


హిందీ నటి నూతన్‌కు ఒక ఏర్ కండిషన్డ్ కారు వుంది. ఆమె షూటింగు బ్రేక్‌టైంలో ఆ కారులో కెళ్ళి పడుకుంటుందట. కారులోనే డ్రెస్సింగ్‌రూము కూడా వుందట

నటి సరోజాదేవికి బెంగుళూరులోని మల్లేశ్వరంలో ఒక తోటవుంది అందులో రోజా మొక్కలను పెంచుతుందట

లతామంగేష్కర్ ఆరు చిత్రాలో నటించింది. కానీ ఆమె నటిగా రాణించలేదు. భగవంతుడు ఆమెను మధుర గాయనిగా పుట్టించాడు.

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥



మహిళాలోకానికి
అపూర్వ కానుక!
ఆడజన్మ
తప్పక చూడండి!
పెళ్ళి అయిన పిల్లను కాపురానికి పంపకపోతే లోకం ఏమంటుంది?
స్త్రీ తిళ్ళు... భవనాలు... ఆడంబరాలు కోరుకుంటుందా?
భర్త సన్నిధిని కోరుకుంటుందా?...
మగవాళ్ళు...ఆరడినా...తిరిగినా తప్పులేదు!
కానీ...ఆడది
మనసులో బాధ చెప్పుకుంటేనే తప్పా?...
స్త్రీ జీవితంపై
మరపురాని మధుర కావ్యం!
ఆడజన్మ
నేటి సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న
సమస్యలకు చిత్రీకరణ!
ఇది విజయలక్ష్మీమూవీస్‌వారి చిత్రం
నిర్మాత : జి. వి. యస్. రాజు
దర్శకత్వం : ఐ. యన్. మూర్తి
మాటలు : భమిడిపాటి
సంగీతం : మాస్టర్ వేణు
నవయుగ విడుదల

సినివహా

రవి: మంజూ, అందానికీ నీకూ ఏదో అవినాభావ సంబంధం వుంది. నువ్వేమి చేసినా అందంగానే వుంటుంది. కానీ...

మంజు: కాని...?

రవి: ఒక్క లోపమే జరిగింది.

మంజు: ఏమిటది?

రవి: ఈ కవిత్వానికీ, నాకూ జీవం పోసింది నువ్వు. ఈ గేయాలకు ఆవేశం, అంకితం కావాలి. తీసుకో మంజూ...అక్షరాలతో కాకపోయినా, అక్షరమైన హృదయంతో అంకితం చేస్తున్నాను. తీసుకో...

'కట్' అన్నారు దర్శకుడు ప్రత్యగాత్మ. ఈ రమ్యమైన ఘట్టం 'మనసు—మాంగల్యం' చిత్రంలో కనిపిస్తుంది. కథలోనూ, కథనంలోనూ కొత్తపుంతలు త్రొక్కుతున్న యీ చిత్రానికి ప్రత్యగాత్మగారి కుమారుడు చిరంజీవి శ్రీనివాసరావు కథకుడు. శ్రీఫిలింస్ ద్వారా విడుదల కానున్న యీ చిత్రానికి పెండ్యాల సంగీతాన్ని, రామకృష్ణారావు ఛాయను నిర్వహిస్తున్నారు.

బాలరాజు కథ

ఇది హీరో నాగేశ్వరరావు నటించిన చిత్రం కాదు. లక్ష్మి ఎంటర్‌ప్రయిజస్ నిర్మించిన పిల్లవాడి చిత్రం. హీరో ఈ చిత్రంలో హీరో ప్రభాకర్ గడుసువాడు, గట్టివాడు. ముళ్ళపూడిగారు చరవి చేశారు. బాపుగారు దర్శకత్వం వహించారు. మహదేవన్ సంగీతంలో ఒక కొత్త మలుపు కనిపిస్తుంది. ఈ చిత్రం 'వినాయక చవితి' పర్వదినాన లక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

* * *


'వినాయకుడు ఆదిదేవుడేగాదు, బీదవాళ్ళ దేవుడుకూడా' అనంటాడు ఈ బాలరాజు. అందరి దేవుళ్ళ కాదు. పూలూ, పళ్ళూ, దక్షిణా యివ్వాల్సిన పనిలేదు. వో దణ్ణం పెట్టి రెండు గుంజీలుతీస్తే చాలు. కావలసిన వరాలిస్తాడు. మహామంచి దేవుడు' అనికూడా అంటాడు బాలరాజు. అందుకే—అతనికీ, మనకీ ఎంతో యిష్టమైన—వినాయక చవితినాడు విశాలాంధ్రులకు దర్శనమిస్తున్నాడు. 'పెద్దలు చెప్పినవీ, రాతి శాసనాలపై చెక్కినవీ—నిత్యం మనం వింటున్నవీ, కంటున్నవీ, మరెన్నో జీవిత సత్యాలు—'బాలరాజు కథ'లో కనిపిస్తాయి. పాటలను ఆరుద్ర, కొసరాజులు వ్రాశారు.

ఉషశ్రీలో సావిత్రి

'పసిడి మనసులు' చిత్రం ప్రజాదరణను పొందింది. ఇప్పుడు ఉషశ్రీ పిక్చర్స్ తమ



"ఇద్దరమ్మాయిలు"లో నాగేశ్వరరావు, వాణిశ్రీ.



ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్

XII రాఫిల్ డ్రా

ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారి పర్యవేక్షణ క్రింద నరూబాగ్, పబ్లిక్ గార్డన్స్, హైదరాబాద్ నందు తేది 15-8-1970 ఉ॥ *11-30* గంటలకు జరుప బడిన ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్ XIIవ డ్రా ఫలితములు.

మొదటి బహుమతి—ఒకటి: రూ. 2,50,000 నెం. T 411880

రెండవ బహుమతులు—రెండు: ఒక్కొక్కటి రూ. 50,000
నెం. V 713260 నెం. V 929660

మూడవ బహుమతులు—నాలుగు: ఒక్కొక్కటి రూ. 25 000
నెం. V 303665 నెం. V 321275
నెం. T 420635 నెం. T 404610

నాలుగవ బహుమతులు—అయిదు: ఒక్కొక్కటి రూ. 10,000
నెం. T 499675 నెం. U 936555
నెం. V 864150 నెం. V 094486
నెం. V 004280

అయిదవ బహుమతులు—100 (ఒక వంద): ఒక్కొక్కటి రూ 1,000
నెం. V 172243 నెం. U 941203 నెం. U 982476
నెం. V 729252 నెం. U 610549 నెం. U 662200
నెం. T 907240 నెం. V 774441 నెం. U 742291

నెం. V 792256 మరియు 69989 57976, 59651 అంకెలతో అంతమయ్యే T, U V సీరీస్ సంఖ్య లన్నియు.

ఆరవ బహుమతులు—200 (రెండు వందలు): ఒక్కొక్కటి రూ. 500

V 880971	V 369320	U 462436	T 629827
U 891981	U 138481	V 133463	T 884604
T 832435	V 657658	V 762631	T 729878
T 541876	U 706876	U 800297	U 679793
V 842691	T 546618	U 068806	V 178842

మరియు: T, U, V సీరీస్‌లందు: 48343, 35358, 95408, 43666, 50767, 58340 అంకెలతో అంతమగు సంఖ్యలన్నియు.

ఏడవ బహుమతులు—3000 (మూడు వేలు): ఒక్కొక్కటి రూ. 100
T, U, V సీరీస్‌లలో 367 అంకెలతో అంతమయ్యే సంఖ్యలన్నియు.

డ్రా తేదీనుండి ఒక నెలలోగా బహుమతులు క్లెయిమ్ చేయవలెను. అట్లు క్లెయిమ్ చేయువారు బహుమతి టిక్కెట్టులతో స్టాంపువేసిన రశీదు కూడా పంపవలెను.

బహుమతి పొందినవారు తమ బహుమతి పొందిన టిక్కెట్టును ఈ క్రింది చిరునామాకు ఏ షెడ్యూలు బ్యాంకు ద్వారానైనా పంపి డబ్బును పొందవచ్చును.

ఆనరరీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్,

హెచ్. నెం. బి. 5—8—51, లక్ష్మి భవన్, ఫతేసుల్తాన్ లేన్,
నాంపల్లి, హైదరాబాద్—1 (ఏ. పి.),

Grams: "WELFARE"
Phone: 56004

ఠాకూర్ వి. హరిప్రసాద్.
ఆనరరీ సెక్రటరీ.



ఆత్మవిమర్శ అవసరం!

బొంబాయి చిత్రసీమలోకి కొత్తగా వచ్చిన రాఖీ—ఏ చిత్రమూ విడుదలవకుండానే సుమారు డజను న్నర చిత్రాల్లో 'కథానాయకి'గా బుక్ అయింది. ఆమె నటించిన తొలి చిత్రం 'జీవన్ మృత్యు' ఇటీవల విడుదలయింది. ఆ చిత్రం ప్రివ్యూ లోంచి చిత్రం పూర్తి కాకుండా మధ్యలోనే బయటకు వచ్చేసింది రాఖీ. అందుకు కారణం చెబుతూ 'నేనీ చిత్రంలో చేసిన తప్పులు గుర్తించి ఇక కూచుండలేక పోయాను. ఇందులో నా లోపాలు ప్రజలకు తెలియక పోవచ్చు. కాని నాకు అర్థమయ్యాయి. 'జీవన్ మృత్యు' చిత్రం నుంచి విన్నో తెలుసుకోగలిగాను' అన్నది.

కేవలం రాఖీ అందాన్ని చూసి—అనేకమంది నిర్మాతలు తమ చిత్రాల్లోకి తీసుకున్నారు. రాఖీకి ఎంతో పేరు వచ్చిందీ చిత్రం ద్వారా. అయినా ఆమెలో పిసమెత్తు అహం కూడా తొంగి చూడకపోవటం గమనార్హం.

'సంభాషణోచ్చారణలోను నటనలోను 'జీవన్ మృత్యు'లో నేను చేసిన తప్పుల్ని ఎలా సవరించుకోవాలో కూడా నాకు తెలుసు. ఇక ముందు అలాంటి లోపాల్ని నా రానున్న చిత్రాల్లో సవరించు కుంటాను.' అన్నది ఎంతో అణకువగా — ఆత్మవిమర్శ చేసుకుంటూ.

మనవాళ్లలో— ముఖ్యంగా కొత్త వాళ్లలో వెనక్కి తిరిగి చూసుకొని లోపాలు సవరించుకునేవాళ్లు ఎంత మంది ఉన్నారు? వస్తున్న చిత్రాలన్నిటినీ ఒప్పేసుకోవటమే గాని, ఆత్మవిమర్శ చేసుకోవటం లేదు. ఆ లోపాలను తెలుసుకోవాలన్న ఆరాటం అంతకన్న లేదు, ఎవరిలోనూ...తాము నటిస్తున్న ప్రతి చిత్రం చూస్తూ, లోటుపాట్లను నటనలో ఎప్పటికప్పుడు సరిచేసుకున్ననాడు పరిశ్రమలో నిలదొక్కుకో గలుగుతారు, కొత్తవారు.

* * *

రాజేంద్రకుమార్ ఉంటున్న యింటిని—తారాపథంలోకి రాకెట్‌లా దూసుకు వచ్చిన నటుడు రాజేష్ ఖన్నా ఆక్రమించుకున్నాడు. ఆక్రమించు కున్నాడంటే దురాక్రమణ చేశాడని కాదు; రాజేంద్రకుమార్ దగ్గర్నుంచి ఆ యింటిని చాలా పెద్ద మొత్తం యిచ్చి కొన్నాడట! డింపుల్ అని ఉండే ఆ యింటి పేరును 'ఆశీర్వాద్'గా మార్చాడు. దాని గురించి రాజేష్‌ఖన్నా చమత్కరిస్తూ, 'ప్రేక్షకుల ఆశీర్వాదాలే నా భవిష్యత్తుకు సోపానాలు' అన్నాడు.

—మోహన్‌కుమార్



రాఖీ

సినిమా

రెండవ చిత్రాన్ని ప్రారంభించే ప్రయత్నాల్లో వున్నారు. కథ ఉషశ్రీదే. మాటలను మద్దిపట్లసూరి+మోదుకూరి జాన్సన్ వ్రాస్తున్నారు. సంగీతాన్ని అశ్వత్థామ, కూర్పును అంకిరెడ్డి, శిల్పాన్ని సూరన్న నిర్వహించే ఈ చిత్రానికి పి. సి. రెడ్డి నిర్దేశకుడు. చంద్రకళ, ప్రభాకరరెడ్డి, విజయలలిత, రాజబాబులు పోషిస్తారు. షూటింగు సెప్టెంబరు మూడవవారంలో ప్రారంభమౌతుంది.

ఇద్దరమ్మాయిలుగా ఒకే అమ్మాయి

ఈ సాంఘిక చిత్రంయొక్క షూటింగు జెమినీ స్టుడియోల్లో రంగుల్లో తయారైంది. ఈ చిత్రాన్ని కన్నడంలో ప్రముఖ దర్శకుడిగా విరాజిల్లే ఎస్. ఆర్. పుట్టన్న డైరెక్టు చేసారు. కన్నడంలో యిదే చిత్రం బాక్సాఫీస్ హిట్ అయింది. తెలుగులో ప్రొడ్యూసర్స్ కంబైన్స్ నిర్మించారు. సంభాషణలను డి. వి. నరసరాజు, సంగీతాన్ని మహదేవన్, ఛాయను మారుతీరావుగార్లు నిర్వహించారు. ఈ చిత్రంలో వాణిశ్రీ రెండు విభిన్న స్వభావాలు గల్గిన 'ఇద్దరమ్మాయిలు' పాత్రలను ఎంత గొప్పగా పోషించిందో...అది మీకే వదిలేస్తున్నాను. హీరో నాగేశ్వరరావు మళ్లీ యిరవైలో పడ్డారా అనిపిస్తుంది. 'తోడికోడళ్లు' తర్వాత ఎస్వీరంగరావు హాస్యవర్షాన్ని యీ చిత్రంలో కురిపించారా అనిపిస్తుంది. గుమ్మడి గంభీరత, సూర్యకాంతం గయ్యాళి నటన, రాజబాబు రమాప్రభల హుషారయిన నటన+శోభన్‌బాబు నటన అన్నీ సమపాళ్లలో రంగరించుకున్న యీ చిత్రం సెప్టెంబరులో నవయుగా ద్వారా విడుదలవుతుంది.

'ఇద్దరమ్మాయిలు' చిత్రం తమిళంలో కూడా ముస్తాబవుతూ వుంది. తమిళ చిత్రానికి పుట్టన్నే దర్శకుడు. హీరోయిన్ వాణిశ్రీయే. హీరోగా ఎ. వి. ఎం. రాజన్ అతగాడి స్నేహితుడిగా ముత్తురామన్ నటిస్తున్నారు. తమిళ చిత్రంకూడా అతిత్వరలో విడుదలవుతుంది.

—శ్రీనివాస్

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

